RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 230, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 28 - నవంబర్ - 2025 , వెల రూ.5/-

### తెలంగాణ 'గ్రూప్ 2'పై సింగిల్ బెంచ్
## తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు




2015 గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట

ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేసిన సింగిల్ బెంచ్

తాజాగా సీజే ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు

### హసీనా అప్పగింతపై భారత్ కీలక ప్రకటన..
## అభ్యర్థన పరిశీలనలో ఉందన్న ప్రభుత్వం

మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని భారత్‌ను కోరిన బంగ్లాదేశ్




అభ్యర్థనను పరిశీలిస్తున్నామని అధికారికంగా తెలిపిన భారత విదేశాంగ శాఖ

మానవతా వ్యతిరేక నేరాల కింద హసీనాకు ఇటీవల మరణశిక్ష

### వాళ్లకి ఆధార్ కార్డు ఉంటే ఇక ఓటు హక్కు ఇచ్చినట్టేనా?..




## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

చొరబాటుదారులకు ఆధార్ కార్డులు జారీ కావడంపై సుప్రీంకోర్టు ఆందోళన

ఆధార్ ఉన్నంత మాత్రాన ఓటు హక్కు ఇవ్వాలా? అని కీలక ప్రశ్న

పౌరసత్వానికి ఆధార్ కార్డు రుజువు కాదని మరోసారి స్పష్టీకరణ

### కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై
## అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు: మంత్రి ఉత్తమ్

- నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలనేది తమ ప్రణాళిక
- . హిల్ట్ పాలసీ ఎన్నో రకాలుగా ప్రయోజనకరం
- " ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది
- కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు.



హైదరాబాద్: నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలనేది తమ ప్రణాళిక అని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హిల్ట్ పాలసీ ఎన్నో మిగతా.. 2లో

## తెలంగాణ విజన్ డాక్యుమెంట్
# -2047లో వినూత్న ప్రణాళిక

- ★ యువత, మహిళలు, రైతుల కోసం తెలంగాణ విజన్ డాక్యుమెంట్ -2047లో వినూత్న ప్రణాళిక
- ★ ఈ మూడు రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మక కార్యాచరణ
- ★ పారిశ్రామిక రంగానికి అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి... భారీగా ఉపాధి కల్పనే లక్ష్యం
- ★ మహిళలకు ఆర్థిక స్వావలంబన, కోటి మందిని కోటీశ్వరులుగా మార్చేందుకు ప్రాధాన్యత




హైదరాబాద్: రాష్ట్రాభివృద్ధిని వేగవంతం చేసేలా భవిష్యత్ ప్రణాళికలతో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న తెలంగాణ విజన్ డాక్యుమెంట్ - 2047ను మూడు సూత్రాలతో సిద్ధం చేస్తోంది. మహిళలు, యువత, రైతులకు ఇందులో అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే రూపొందించిన ముసాయిదా నివేదికలో పలు ఆలోచనలను పొందుపర్చింది. రాష్ట్ర జనాభాలో సగ భాగం ఉన్న మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం.. యువశక్తిని ప్రపంచ పారిశ్రామిక విధానానికి సన్నద్ధం చేసేలా నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి ఉపాధి బాట పట్టించడం.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మిగతా.. 2లో




## కర్ణాటక పంచాయితీపై రాహుల్ గాంధీ ఫోకస్.. అందరినీ పిలిచి మాట్లాడతామన్న ఖర్గే

- కర్ణాటక కాంగ్రెస్‌లో అధికార పోరుపై ఖర్గే స్పందన
- సీనియర్ నేతలతో త్వరలో కీలక సమావేశం
- హాజరుకానున్న రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య, డీకే శివకుమార్
- అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే తుది నిర్ణయమని వెల్లడి

### ప్రపంచానికే ఆదర్శం మన యువత..
## వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు




ఢిల్లీ: భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్- 1'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మిగతా.. 2లో




## కాంగ్రెస్‌తో అస్సలు యుద్ధం అప్పుడే.. పరిశ్రమలకు చెందిన భూములను పప్పు, బెల్లం మాదిరిగా సీఎం రేవంత్ రెడ్డి అమ్ముకున్నారు

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ ఇచ్చింది కేవలం 17శాతం రిజర్వేషన్లేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీసీలకు చెందాల్సిన రిజర్వేషన్లలో 25శాతం కోత విధించారని ఆరోపణలు గుప్పించారాయన. మిగతా.. 2లో

## దేవతల రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతా

- వెంకటపాలెం శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- రెండు దశల్లో రూ.260 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు
- రెండేళ్లలో ఆలయ నిర్మాణం పూర్తి చేయాలని టీటీడీకి సూచన
- రాజధాని కోసం భూములిచ్చిన రైతులను అభినందించిన ముఖ్యమంత్రి



అమరావతి: రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ విస్తరణ పనులకు సీఎం చంద్రబాబు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, పలువురు మిగతా.. 2లో



## కేటీఆర్ చెబుతున్నట్లు.. బీసీల రిజర్వేషన్లు ఎక్కడా తగ్గలేదు: మంత్రి సీతక్క

- అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా కేటీఆర్ మారారు
- సుప్రీం కోర్టు తీర్పు, డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు మేరకు రిజర్వేషన్లు ఇచ్చినట్లు వెల్లడించారు
- "2014 ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం
- బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తుందో.. లేదో ఆ పార్టీ చెప్పాలి"

### స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను...
# ఎవరినీ చేయనివ్వను

### అమరావతిలో శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు శంకుస్థాపన

- రూ.260 కోట్లతో రెండు దశల్లో అభివృద్ధి ప్రణాళిక
- రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని టీటీడీకి సీఎం ఆదేశం
- రాజధానికి భూములిచ్చిన రైతులకు చంద్రబాబు ధన్యవాదాలు
- గత ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధికి ఆటంకాలు కలిగాయని వ్యాఖ్య



అమరావతి: రాజధాని అమరావతిలోని వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రూ.260 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ విస్తరణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ బృహత్తర కార్యాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజధాని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ విస్తరణ పనులను మిగతా.. 2లో




### మతం ఏదైనా మానవత్వం
## మర్చిపోకూడదు

- మంగళగిరిలో నూర్ మసీద్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- మతం కంటే మానవత్వమే గొప్పదని కీలక వ్యాఖ్యలు




- భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపు
- రాష్ట్ర, దేశాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచన

### తెలంగాణ విజన్ డాక్యుమెంట్
## -2047లో వినూత్న ప్రణాళిక

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన రైతాంగానికి సాంకేతికతను విస్తృతం చేసి రైతన్న ఆదాయాన్ని భారీగా పెంచడం కోసం వ్యూహాలు సిద్ధం చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు పెంచుతామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రస్తావిస్తుండగా ఇప్పుడు తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌లో ఆ అంశం ఇతివృత్తంగానే అన్ని రంగాలకూ ప్రాధాన్యత పెంచుతూ ఈ నివేదికను సర్కారు రూపొందిస్తోంది.

మిలియనీర్లుగా మహిళలు.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్ – 2047లో మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పట్టంకడుతోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనలకు అనుగుణంగా విజన్ డాక్యుమెంట్‌లో మహిళల కోసం నాలుగు ప్రత్యేక అంశాలను ప్రస్తావించారు. బాలికల విద్యాభివృద్ధిలో భాగంగా ప్రతి ఆడపిల్లకు తొలి ప్రాధాన్యం చదువే అనే అంశాన్ని అందులో పొందుపర్చారు. ఇందుకు ఉపకా ర వేతనాలు, భద్రతను జోడించారు. ఉపాధి అవకాశాల్లో మహిళల వాటాను భారీగా పెంచడం, సౌకర్యాల కల్పనకు ఒకే వేదిక ఏర్పాటు చేయడం, మహి ళా సాధికారతకు ఆర్థిక చేయూత, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, అంతర్జాతీయ మార్కెట్‌తో అనుసంధా నించడం లాంటి అంశాలకు ఈ డాక్యుమెంట్‌లో ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

మార్కెట్ డిమాండ్‌కు అనువైన పంటల సాగు...

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వ్యవసాయంపైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న నేపథ్యంలో ఆర్థికాభివృద్ధిలో ఈ రంగానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిస్తూ విజన్ డాక్యుమెంట్‌లో రైతాంగానికి పెద్దపీట వేసింది. ప్రస్తుతమున్న 42 లక్షల టన్నుల ఉద్యాన పంటల సాగును మరింత పెంచనుంది.

మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించడం.. పండిన పంట దిగుబడులను నేరుగా రైతులు విక్రయించేలా మార్కెట్ కనెక్టివిటీ పెంచడానికి ప్రాధాన్యత ఇవ్వనుంది. సాగులో అత్యాధునిక సాంకేతిక వ్యవస్థను విస్తృతం చేసేలా 12 అంశాలతో కూడిన సుస్థిర వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేలా వ్యూహాత్మక ప్రణాళికను అమలు చేయనుంది.

నైపుణ్యాల తోట.. ఉపాధికి బాట.. అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక విధానాలకు అనుగుణంగా యువతను సిద్ధం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం ఇప్పటికే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. ఇందులో ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తూ యువతకు ఆధునిక పారిశ్రామిక విధానానికి అనుగుణమైన శిక్షణ ఇవ్వడంతోపాటు వారికి ఉపాధి అవకాశాలు పెంచేలా ప్రత్యేక పాఠ్యాంశాన్ని రూపొందిస్తోంది. స్కిల్ డెవలప్‌మెంట్, ఎంప్లాయిబులిటీ, ఉపాధితో కూడిన ఉన్నత విద్యను జోడించడమే లక్ష్యంగా కార్యక్రమాలను రచిస్తోంది. మరోవైపు యువతను క్రీడల వైపు ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తయారు చేసే లక్ష్యంతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.. నిపుణులను, ప్రఖ్యాత క్రీడాకారులను భాగస్వాములను చేస్తూ సరికొత్తగా శిక్షణ ఇవ్వనుంది.

### ప్రపంచానికే ఆదర్శం మన యువత..
## వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... “మన యువత, మన జెన్–జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది” అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్–టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

### ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే
## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్‌కు ఎవరో ఒకరు తప్పనిసరిగా బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సొంతంగా ఛానల్ ప్రారంభించినంత మాత్రాన ఎవరికీ జవాబుదారీగా ఉండననుకోవడం సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియాకు సంబంధించిన ఓ వివాదంపై గురువారం విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంపై అభ్యంతరకర ప్రశ్నలు అడిగిన ఘటనలో రణ్‌వీర్ వివాదాస్పదుడయ్యారు. ఈ కేసు విచారణకు రాగా, ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. “అసభ్యకరమైన కంటెంట్ అప్‌లోడ్ చేస్తే అది వైరల్ అవుతుంది, లక్షల మంది చూస్తారు. దీన్ని ఎలా నియంత్రిస్తారు? దేశ వ్యతిరేక కంటెంట్ పెట్టినప్పుడు దానికి సదరు క్రియేటర్ బాధ్యత వహిస్తారా?” అని కేంద్రాన్ని ప్రశ్నించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశం కాదని, యూజర్లు సృష్టించే కంటెంట్‌లోని లోపాలను ఇది ఎత్తిచూపుతోందని అన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను వక్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం, ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించేలా వ్యవస్థ ఉన్నప్పటికీ ఇలాంటివి ఎందుకు జరుగుతున్నాయని కేంద్రాన్ని నిలదీసింది. సోషల్ మీడియాలో వినియోగదారులు సృష్టించే కంటెంట్‌ను నియంత్రించేందుకు సరైన నిబంధనలు రూపొందించాలని ఆదేశించింది. ఇందుకు కేంద్రానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది.

### మతం ఏదైనా మానవత్వం
## మర్చిపోకూడదు

అమరావతి: మతం ఏదైనా మానవత్వాన్ని ఎన్నడూ మరచిపోకూడదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యువత భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరిలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన 'నూర్ మసీద్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మసీదును ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "మంగళగిరి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం నాకు దక్కింది. నాకున్న శక్తి మేరకు సేవ చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. సమాజంలో ఇంకా పేదరికం ఉంది, దానిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు. తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, "2019లో దేవుడు నాకు ఒక కఠినమైన పరీక్ష పెట్టాడు. చాలామంది నన్ను ఎగతాళి చేశారు. కానీ, ఆ దేవుడు నాకు శక్తిని, పట్టుదలను ఇచ్చాడు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే విజయం తప్పక వరిస్తుంది. కష్టాలు అందరికీ వస్తాయి, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి" అని యువతకు స్ఫూర్తినిచ్చారు. కాలం మారిందని, యువత చదువుపై దృష్టి సారించి భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. 2047 నాటికి దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా అందరూ పనిచేయాలని లోకేశ్ కోరారు. "మెరుగైన సమాజ నిర్మాణం కోసం నైతిక విలువలు చాలా అవసరం. ముఖ్యంగా మహిళలను గౌరవించాలి. మన మధ్య విభేదాలు సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తుంటారు, అలాంటి వాటికి తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలి. ప్రజలు నా పనిని గుర్తించినప్పుడే నాకు కొండంత బలం. అందరికీ అండగా ఉంటూ, కలిసికట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యులు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, కమిటీ సభ్యులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దేవతల రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతా

మొదటి పేజి తరువాయి

పలువురు ఎమ్మెల్యేలు, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం రూ.260 కోట్ల అంచనా వ్యయంతో రెండు దశల్లో ఈ పనులను చేపట్టనున్నారు. తొలి దశలో రూ.140 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం, ఏడంతస్తుల మహారాజగోపురం, వివిధ మండపాలు, పుష్కరిణి వంటివి నిర్మించనున్నారు. రెండో దశలో రూ.120 కోట్లతో మాడ వీధులు, అన్నదాన సత్రం, యాత్రికుల వసతి సముదాయాలు, పరిపాలన భవనం వంటివి నిర్మిస్తారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... దేవతల రాజధాని స్ఫూర్తితో మన అమరావతిని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. "రాజధాని కోసం 33 వేల ఎకరాలు త్యాగం చేసిన ఈ ప్రాంత రైతులకు నా ధన్యవాదాలు. అమరావతిపై ఎవరికీ ఎలాంటి అనుమానం అవసరం లేదు" అని ఆయన అన్నారు. తిరుమల వేంకటేశ్వరుడు తమ ఇలవేల్పు, అలిపిరి దాడి నుంచి ఆయనే తనకు ప్రాణభిక్ష పెట్టారని గుర్తుచేసుకున్నారు. గత ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టి విధ్వంసం సృష్టించిందని విమర్శించారు. ఈ పవిత్ర ఆలయ నిర్మాణాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని టీటీడీ అధికారులను ఆదేశించారు. ఆలయాల నిర్మాణంలో భక్తులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, సంపద ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

### హసీనా అప్పగింతపై భారత్ కీలక ప్రకటన..
## అభ్యర్థన పరిశీలనలో ఉందన్న ప్రభుత్వం

బంగ్లాదేశ్: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలంటూ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం చేసిన అభ్యర్థన అందిందని, దానిని పరిశీలిస్తున్నామని భారత్ బుధవారం అధికారికంగా వెల్లడించింది. బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలకు, ఆ దేశంలో శాంతి, ప్రజాస్వామ్య స్థాపనకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. గతేడాది విద్యార్థుల నేతృత్వంలో జరిగిన నిరసనలను అణచివేసినందుకు గానూ 'మానవతా వ్యతిరేక నేరాల' కింద ఢాకాలోని ప్రత్యేక ట్రైబ్యునల్ ఇటీవల 78 ఏళ్ల షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఆమెతో పాటు మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌కు కూడా ఇదే అభియోగాలపై మరణశిక్ష పడింది. గతేడాది ఆగస్టు 5న భారీ ఆందోళనల నడుమ బంగ్లాదేశ్ నుంచి పారిపోయి వచ్చిన హసీనా, అప్పటి నుంచి భారత్‌లోనే నివసిస్తున్నారు. ఈ తీర్పు నేపథ్యంలో హసీనాను తమకు అప్పగించాలని కోరుతూ బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత్‌కు లేఖ రాసింది. దీనిపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పందిస్తూ.. “ఈ అభ్యర్థనను ప్రస్తుత న్యాయ, అంతర్గత చట్టపరమైన ప్రక్రియల ప్రకారం పరిశీలిస్తున్నాం” అని తెలిపారు. రెండు దేశాల మధ్య ఉన్న అప్పగింత ఒప్పందం ప్రకారం హసీనాను వెంటనే అప్పగించడం భారత్ విధి అని బంగ్లాదేశ్ పేర్కొంది. అయితే ఈ తీర్పును షేక్ హసీనా తీవ్రంగా ఖండించారు. “ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కీలుబొమ్మ ట్రైబ్యునల్ ఈ తీర్పు ఇచ్చింది” అని ఆమె ఆరోపించారు. మరోవైపు, హసీనాకు మరణశిక్ష విధించిన విచారణ ప్రక్రియలో రాజ్యాంగ విరుద్ధంగా న్యాయమూర్తుల నియామకం సహా అనేక లోపాలు ఉన్నాయని భారత ప్రాథమిక అంచనాలో తేలినట్లు సమాచారం. బంగ్లాదేశ్‌లో పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని భారత్ పేర్కొంది.

### కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై
## అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలనేది తమ ప్రణాళిక అని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హిల్ట్ పాలసీ ఎన్నో రకాలుగా ప్రయోజనకరమని పేర్కొన్నారు. దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని.. దాన్ని సంక్షేమ, అభివృద్ధి పనులకు ఉపయోగిస్తామని వివరించారు. “ ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది. కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. విభజన చట్టం ప్రకారం నిర్మించాల్సిన విద్యుత్ ప్లాంట్ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని కాలం చెల్లిన పద్ధతిలో గత ప్రభుత్వం చేపట్టింది. సబ్ క్రిటికల్ పద్ధతి వల్ల ఆర్థికంగా, పర్యావరణం పరంగా తీవ్రమైన నష్టం. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా భారంగా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి చేసిన విద్యుత్ కొనుగోళ్లలోనూ అవకతవకలు జరిగాయి. ఇంకా మంజూరు చేయని, నిర్మాణం జరగని విద్యుత్ ప్లాంట్‌లో అవినీతి ఎలా జరుగుతుంది” అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. రామగుండం, పాల్వంచ, మక్తల్‌లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం వెనుక.. దాదాపు రూ.50 వేల కోట్ల స్కామ్ దాగి ఉందని భారత రాష్ట్రసమితి నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.

## కేటీఆర్ చెబుతున్నట్లు.. బీసీల రిజర్వేషన్లు ఎక్కడా తగ్గలేదు: మంత్రి సీతక్క

హైదరాబాద్: మాజీ మంత్రి కేటీఆర్ చెబుతున్నట్లు బీసీల రిజర్వేషన్లు ఎక్కడా తగ్గలేదని మంత్రి సీతక్క అన్నారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా కేటీఆర్ మారారని విమర్శించారు. సుప్రీం కోర్టు తీర్పు, డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు మేరకు రిజర్వేషన్లు ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లను గతంలో భారత రాష్ట్ర సమితినే తగ్గించిందని ఆరోపించారు. “2014 ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. కానీ, భారాస దీన్ని 34 నుంచి 22 శాతానికి తగ్గించింది. బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తుందో.. లేదో ఆ పార్టీ చెప్పాలి” అని మంత్రి సీతక్క అన్నారు.

### స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను...
## ఎవరినీ చేయనివ్వను

ఆలయ విస్తరణ పనులను రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. తొలి దశలో రూ.140 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం, ఏడంతస్తుల మహారాజగోపురం, అర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ వంటి నిర్మాణాలు చేపడతారు. ఇక రెండో దశలో రూ.120 కోట్లతో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, భారీ అన్నదాన సముదాయం, యాత్రికుల విశ్రాంతి భవనాలు, అర్చకులు–సిబ్బంది నివాస గృహాలు, రెస్ట్ హౌస్, పరిపాలన భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ సదుపాయాలను అభివృద్ధి చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, కలియుగ దైవం వేంకటేశ్వరుని ఆశీస్సులతోనే రాజధానికి అమరావతి అని పేరు పెట్టామని గుర్తు చేశారు. “దేవతల రాజధాని అమరావతే మన రాజధానిగా ఉండాలని సంకల్పించాం. కృష్ణానది ఒడ్డున 25 ఎకరాల్లో 2019లోనే ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాం. కానీ గత ప్రభుత్వం విధ్వంసం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని త్యాగం చేస్తే, వారికి గత ఐదేళ్లు నరకం చూపించారు. ఆ వెంకన్ననే నమ్ముకున్న రైతులు ‘న్యాయస్థానం టు దేవస్థానం’ పేరుతో పాదయాత్ర చేశారు. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు” అని అన్నారు. తాను శ్రీవారికి పరమ భక్తుడినని, తమ ఇంటి దైవం ఆయనేనని చంద్రబాబు తెలిపారు. “మా ఇంటి నుంచి చూస్తే శేషాచల పర్వతం కనిపిస్తుంది. చిన్నప్పటి నుంచి స్వామిని చూస్తూ పెరిగాను. స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను, ఎవరినీ చేయనివ్వను. తప్పు చేస్తే ఆయనే ఈ జన్మలో శిక్షిస్తాడు. నాడు స్వామివారి సేవకు వెళ్తుంటే నక్సలైట్లు 23 క్లైమోర్ మైన్లు పేల్చినా, ఆ స్వామి దయ వల్లే ప్రాణాలతో బయటపడ్డాను” అని నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. తిరుమలలో ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుడితే, తాను స్విమ్స్‌లో ప్రాణదానం కార్యక్రమాన్ని ప్రారంభించానని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాన్ని చేపడతామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించేందుకు ప్రణాళికలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. ముంబైలో రేమాండ్స్ సంస్థ రూ.100 కోట్లతో స్వామి ఆలయాన్ని నిర్మిస్తోందని ఉదహరించారు. భక్తులు కూడా ఆలయ నిర్మాణాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా, సంపదతో వర్ధిల్లాలని ఆ స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

### తెలంగాణ ‘గ్రూప్ 2’పై సింగిల్ బెంచ్ తీర్పును
## సస్పెండ్ చేసిన హైకోర్టు

హైదరాబాద్: తెలంగాణ గ్రూప్ 2 (2015) వివాదంపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు సస్పెండ్ చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) నేతృత్వంలోని ధర్మాసనం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట లభించింది. 2015–16 లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్–2 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. దీనిపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. వైట్ నర్, దిద్దుబాటు ఉన్న జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారని టీజీపీఎస్సీపై ఆరోపణలు చేశారు. ఈ కేసును విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం.. గ్రూప్ 2 లో ఎంపికైన వారి జాబితాను రద్దు చేసింది. ఈ తీర్పుపై టీజీపీఎస్సీ మరోమారు హైకోర్టును ఆశ్రయించగా.. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారించి తాజాగా సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసింది.

### వాళ్లకి ఆధార్ కార్డు ఉంటే ఇక ఓటు హక్కు
## ఇచ్చినట్టేనా?.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారికి కూడా ఆధార్ కార్డులు అందుతున్నాయని, అలాంటప్పుడు ఆధార్ కార్డు ఉన్నంత మాత్రాన వారికి ఓటు హక్కు కూడా కల్పించాలా? అని సుప్రీంకోర్టు కీలక ప్రశ్న లేవనెత్తింది. ఆధార్ కార్డు కేవలం సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడానికి మాత్రమేనని, దానిని పౌరసత్వానికి లేదా ఓటు హక్కుకు రుజువుగా పరిగణించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. “పొరుగు దేశం నుంచి వచ్చిన ఓ కూలీకి రేషన్ కోసం ఆధార్ కార్డు ఇస్తే, అతడిని ఓటరుగా కూడా చేయాలా?” అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. ఎన్నికల సంఘం కేవలం పోస్టాఫీసు కాదని, ఓటరు దరఖాస్తుతో పాటు సమర్పించిన పత్రాల వాస్తవికతను పరిశీలించే అధికారం దానికి ఉందని స్పష్టం చేసింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. ఈసీ చేపట్టిన ప్రక్రియ నిరక్షరాస్యులైన సాధారణ ఓటర్లపై రాజ్యాంగ విరుద్ధమైన భారం మోపుతోందని అన్నారు. ఫారాలు నింపడం తెలియని వారిని జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్ పౌరసత్వానికి తిరుగులేని రుజువు కాకపోయినా, నివాసానికి సంబంధించి ప్రాథమిక ఆధారంగా పరిగణించాలని వాదించారు. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సంబంధించిన పిటిషన్లపై డిసెంబర్ 1లోగా సమాధానం దాఖలు చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

### బంగాళాఖాతంలో ‘దిట్వా’ తుపాను...
## ‘దిట్వా’ అంటే ఏంటో తెలుసా?

ఢిల్లీ: నైరుతి బంగాళాఖాతంలో, శ్రీలంక తీరానికి సమీపంలో ఏర్పడిన వాతావరణ వ్యవస్థ గురువారం తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఇది గురువారం సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ తుపానుకు ‘దిట్వా’ అని నామకరణం చేశారు. ప్రపంచ వాతావరణ సంస్థ సభ్య దేశాల జాబితా ప్రకారం యెమెన్ దేశం ఈ పేరును సూచించింది. యెమెన్‌కు చెందిన సోకోత్రా ద్వీపంలో ‘దిట్వా లగూన్’ అనే పేరుతో ఒక చాలా ప్రసిద్ధమైన, అందమైన ఉప్పునీటి సరస్సు ఉంది. ఇప్పుడు ఆ ప్రదేశం పేరునే, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుకు పెట్టారు. ప్రస్తుతం సముద్రంలో కేంద్రీకృతమై ఉన్న ఈ వ్యవస్థ మరింత బలపడి తీరం వైపు కదులుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ తుపాను వాయవ్య దిశగా కదులుతూ శ్రీలంక తీరప్రాంతాన్ని దాటి, శనివారం నాటికి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరితో పాటు దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం వైపునకు చేరుకుంటుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తీరప్రాంత ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాను కదలికలను నిరంతరం గమనిస్తూ, ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసేందుకు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ సన్నద్ధమైంది. చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, గురువారం దక్షిణ తమిళనాడు, డెల్టా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తీవ్రత మరింత పెరగనుంది. ముఖ్యంగా డెల్టా, దాని పరిసర జిల్లాల్లో శుక్రవారం నాడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం నాటికి ఈ వాతావరణ వ్యవస్థ తీరం వెంబడి ఉత్తరం వైపు కదులుతున్న కొద్దీ, ఉత్తర తమిళనాడు జిల్లాల్లోనూ భారీ వర్షాలు నమోదవుతాయని అధికారులు వివరించారు. ఇదిలా ఉండగా, ఈశాన్య ఇండోనేషియా, మలక్కా జలసంధిపై కేంద్రీకృతమైన ‘సెన్యార్’ అనే మరో తుపాను తూర్పు వైపుగా కదులుతోంది. అయితే ఈ తుపాను వల్ల తమిళనాడుకు గానీ, భారత తీరానికి గానీ ఎలాంటి ముప్పు లేదని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

## కాంగ్రెస్‌తో అస్సలు యుద్ధం అప్పుడే..

మొదటి పేజి తరువాయి

గురువారం కల్వకుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా కేటీఆర్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ లోని పరిశ్రమలకు చెందిన భూములను పప్పు, బెల్లం మాదిరిగా సీఎం రేవంత్ రెడ్డి అమ్ముకున్నారు. బాలానగర్, జీడిమెట్లలోని పరిశ్రమల భూములను తక్కువ ధరకే బడాబాబులకు అప్పనంగా రాసిస్తున్నారు. తన అనునాయులకు కూకట్ పల్లిలో సీఎం రేవంత్ గజం రూ. 8,000లకే ఇచ్చేస్తూ రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణలో రూ. ఐదు లక్షల కోట్ల భూకుంభకోణం జరిగితే.. అందులో రేవంత్ వాటా 50శాతం. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొట్లాడితేనే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ఒక్కటే. రాష్ట్రం కోసం కొట్లాడేది బీఆర్ఎస్ మాత్రమే. కాంగ్రెస్‌తో అసలు యుద్ధం 2028లో. అందుకోసం జనవరినుంచి పార్టీని సంస్థగతంగా బలోపేతం చేస్తాం. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను సీఎం చేయాలని ఇదివరకే ఫిక్స్ అయిపోయారు” అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## శబరిమలలో మరో అపచారం

పథనంతిట్ట: సరిగ్గా మూడేళ్ల క్రితం శబరిమల అయ్యప్పస్వామికి నైవేద్యం పెట్టేందుకు తయారు చేసే అరవణ పాయసంలో వాడే యాలకుల్లో పురుగు మందు అవశేషాలున్నట్లు తేలడం అప్పట్లో కలకలం రేగింది. సరిగ్గా అలాంటి లోపాలే ఇప్పుడు అయ్యప్పస్వామి అభిషేకానికి, ప్రసాదాల తయారీకి ఉపయోగించే తేనెలో లోపాలున్నట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు(టీడీబీ) విజిలెన్స్ విభాగం గుర్తించింది. అంతేకాదు.. అయ్యప్ప స్వామి ప్రసాదాల తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలను పకడ్బందీగా తనిఖీ చేయడానికి పంపాబేస్‌లో ఏర్పాటు చేసిన ‘ఫుడ్ సేఫ్టీ ల్యాబ్’ ఈ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహించినట్లు తేల్చింది.

ఫోమిక్ యాసిడ్ కంటైనర్లలో తేనె..

చీమలు, తేనెటీగలు మనల్ని కుట్టినప్పుడు విపరీతమైన మంట కలగడానికి కారణం అవి విడుదల చేసే ఫోమిక్ యాసిడ్. అయితే.. కృత్రిమంగా తయారు చేసే ఫోమిక్ యాసిడ్‌ను రబ్బరు ప్రాసెసింగ్, శానిటైజర్ల తయారీ, పురుగుమందుల్లో వినియోగిస్తారు. ఇలాంటి ఫోమిక్ యాసిడ్‌ను నిల్వ చేసేందుకు ఉపయోగించిన కంటైనర్లు, డబ్బాలను ఆహార పదార్థాల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదు. ఫోమిక్ యాసిడ్ అవశేషాలతో ఆహారపదార్థాలు విషపూరితమవుతాయి. ఫోమిక్ యాసిడ్ కంటైనర్లను ఎంతగా శుభ్రపరిచినా.. వాటిల్లో రసాయన అవశేషాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇది ఆహార భద్రత ప్రమాణాలకు పూర్తిగా విరుద్ధమంటున్నారు.

విజిలెన్స్ నివేదిక ఏం చెబుతోంది?

పంపాలోని ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌లో పనిచేసే రిసెర్చ్ అధికారి తన పరిశీలనలో తప్పుడు నివేదిక ఇచ్చినట్లు విజిలెన్స్ నిగ్గుతేల్చింది. అయ్యప్ప ప్రసాదాల తయారీకి ఉపయోగించే ముడిపదార్థాల విషయంలో తనిఖీ డొల్లగా ఉందని పేర్కొంది. ఫోమిక్ యాసిడ్ కంటైనర్ల హిస్టరీని తనిఖీ చేయకపోవడం.. సరఫరా సంస్థ నిర్లక్ష్యాన్ని ఎండగట్టింది. దీంతో కాంట్రాక్టర్‌కి షోకాజ్ నోటీసును జారీ చేసింది. కాంట్రాక్టర్ నుంచి సమాధానం వచ్చిన తర్వాత తగిన చర్యలు ప్రారంభిస్తామని శబరిమల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓజీ బైజు విలేకరులకు తెలిపారు. ప్రస్తుతానికి కొత్త స్టాక్ వినియోగాన్ని నిలిపివేశామని, అయ్యప్ప అభిషేకాలకు, ప్రసాదాల తయారీకి ఇప్పటికే స్టోర్‌లో నిల్వ ఉన్న స్టాక్‌ను వినియోగిస్తున్నామని ఆయన వివరించారు. శబరిమల స్వర్ణ తాపడం వివాదం మరువక ముందే ఇలాంటి మరో ఘటన చోటుచేసుకోవడం అందరినీ కలవరపరుస్తోంది.

## ఐ-బొమ్మ కేసులో కీలక మలుపు..
### నిర్వాహకుడు రవి మళ్లీ కస్టడీకి!

హైదరాబాద్: పైరసీ వెబ్‌సైట్ ‘ఐ–బొమ్మ’ కేసులో ప్రధాన నిందితుడైన ఇమంది రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మరోసారి కస్టడీలోకి తీసుకున్నారు. ఇవాల్టి నుంచి మూడు రోజుల పాటు అతడిని విచారించనున్నారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు, ముఖ్యంగా అతడి బ్యాంకు ఖాతాలు, నెట్‌వర్క్‌కు సంబంధించిన పూర్తి సమాచారం రాబట్టేందుకు పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఐ–బొమ్మ కేసులో రవిని అరెస్టు చేసిన పోలీసులు, కోర్టు అనుమతితో ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఆ సమయంలో కొన్ని కీలక ఆధారాలను సేకరించినప్పటికీ, అతడి ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పూర్తి వివరాలు లభ్యం కాలేదని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మరోసారి కస్టడీకి అనుమతించాలంటూ కోర్టును ఆశ్రయించారు. పోలీసుల అభ్యర్థనను పరిశీలించిన న్యాయస్థానం, మూడు రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చింది. దీంతో చంచల్‌గూడ జైలులో ఉన్న రవిని సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విచారణలో అతడి నెట్‌వర్క్ ఎంతవరకు విస్తరించి ఉంది, ఆర్థిక మూలాలపై పోలీసులు దృష్టి సారించనున్నారు.

### డబ్ల్యూపీఎల్ మెగా వేలం: దీప్తి శర్మను
## రూ. 3.2 కోట్లకు తిరిగి దక్కించుకున్న యూపీ వారియర్జ్!

ఢిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ కోసం నేడు జరుగుతున్న మెగా వేలంలో యూపీ వారియర్జ్ ఫ్రాంచైజీ పక్కా వ్యూహంతో ముందుకు సాగింది. తమ కీలక ఆటగాళ్లను తిరిగి జట్టులోకి తెచ్చుకోవడంపైనే ప్రధానంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మను రికార్డు స్థాయిలో రూ. 3.2 కోట్లు వెచ్చించి రైట్ టు మ్యాచ్ కార్డు ద్వారా నిలబెట్టుకుంది. వేలంలో అత్యధిక పర్స్‌తో (రూ. 14.50 కోట్లు) బరిలోకి దిగిన యూపీ, తమ ప్రధాన అస్త్రాలను వదులుకోవడానికి ఇష్టపడలేదు. వేలం ప్రారంభంలో దీప్తి శర్మ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్రంగా పోటీ పడింది. అయితే, యూపీ వారియర్జ్ %=వీ% ఆప్షన్‌ను ఉపయోగించి ఆమెను తిరిగి దక్కించుకుంది. దీంతో దీప్తి శర్మ ఈ వేలంలో అత్యధిక ధర పలికిన క్రీడాకారిణులలో ఒకరిగా నిలిచింది. దీప్తితో పాటు, ఇంగ్లండ్ స్టార్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్‌ను కూడా యూపీ యాజమాన్యం %=వీ% ద్వారా రూ. 85 లక్షలకు తిరిగి కొనుగోలు చేసింది. ఈ ఇద్దరు కీలక ఆటగాళ్లను నిలబెట్టుకోవడం ద్వారా జట్టు కోర్ బలాన్ని కాపాడుకుంది. ఈ మెగా వేలానికి ముందు, యూపీ వారియర్జ్ కేవలం ఒక్క యువ క్రీడాకారిణి శ్వేతా సెహ్రావత్‌ను మాత్రమే రూ. 50 లక్షలకు రిటైన్ చేసుకుంది. మిగతా ఆటగాళ్లందరినీ వేలంలోకి వదిలేసి, కొత్త జట్టును నిర్మించడంపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం దీప్తి, సోఫీలను కొనుగోలు చేసిన తర్వాత జట్టులో ముగ్గురు సభ్యులు ఉన్నారు. మొత్తం రూ. 4.05 కోట్లు ఖర్చు చేయగా, ఇంకా రూ. 10.45 కోట్ల భారీ పర్స్‌తో వేలంలో కొనసాగుతోంది. జట్టులో ఇంకా 15 స్లాట్లు ఖాళీగా ఉన్నాయి. ఇందులో గరిష్టంగా ఆరుగురు విదేశీ క్రీడాకారిణులను ఎంచుకునే అవకాశం ఉంది. గత సీజన్లలో యూపీ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. తొలి ఎడిషన్‌లో మూడో స్థానంలో నిలిచినప్పటికీ, ఆ తర్వాత రెండు సీజన్లలో ప్లేఆఫ్‌లకు అర్హత సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలో, కొత్త హెడ్ కోచ్ అభిషేక్ నాయర్ మార్గదర్శకత్వంలో పటిష్టమైన జట్టును నిర్మించాలని యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం జట్టులో బ్యాటర్లు, వికెట్ కీపర్ల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. మిగిలిన పర్స్‌తో ఈ స్థానాలను ఎలా భర్తీ చేస్తుందో చూడాలి. మరోవైపు, యూపీ మాజీ కెప్టెన్ అలిస్సా హీలీ రూ. 50 లక్షల బేస్ ప్రైస్‌తో అమ్ముడుపోకపోవడం గమనార్హం.

### కర్ణాటక పంచాయితీపై రాహుల్ గాంధీ ఫోకస్..
## అందరినీ పిలిచి మాట్లాడతామన్న ఖర్గే

కర్ణాటక: కర్ణాటక కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అధికార పోరుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దృష్టి సారించారు. అంతర్గత సమస్యలను పరిష్కరించేందుకు సీనియర్ నేతలతో త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు గురువారం ఆయన ప్రకటించారు. అందరితో చర్చించకుండా, ఏకపక్షంగా ఎలాంటి నిర్ణయం తీసుకోబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ కీలక సమావేశానికి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా హాజరవుతారని ఖర్గే తెలిపారు. తాను అందరినీ చర్చలకు పిలుస్తున్నానని, ఆ సమావేశంలో రాహుల్ గాంధీ కూడా పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కూడా ఉంటారని వివరించారు. అందరితో మాట్లాడిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని మీడియాకు తెలిపారు. పార్టీలో హైకమాండ్ పాత్రపై ఖర్గే మాట్లాడుతూ.. హైకమాండ్ అంటే ఒక వ్యక్తి కాదని, అదొక బృందమని పేర్కొన్నారు. హైకమాండ్ బృందం అంతా కలిసి కూర్చుని తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

## వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్ ప్రాంతం ఇటీవల కాలంలో తాగుబోతులకి అడ్డాగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది



నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ 27(నవంబర్): వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్ ప్రాంతం ఇటీవల కాలంలో తాగుబోతులకి అడ్డాగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఉదయం మరియు సాయంత్రం వేళలో వాకింగ్ చేసే వారికి చాలా ఇబ్బందికరంగా మారింది .అర్ధరాత్రి ఈ ప్రాంతంలో మద్యం సేవిస్తూ అల్లరి చేసే వారి వల్ల స్థానికులకు, అక్కడి నుండి వెళ్లే మహిళలకు, విద్యార్థులకు భయాందోళనలు నెలకొన్నాయి. ప్రతి రోజు రాత్రివేళ గుంపులు గుంపులుగా చేరి గొడవలు, అరుపులు, బాటిళ్ల పగలగొట్టడం వంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసినా పెద్దగా చర్యలు లేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారిందని వారు ఆక్షేపిస్తున్నారు. ప్రజలు బ్లాక్ గ్రౌండ్‌లో మద్యం సేవించడంపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రాత్రి పహారా బలోపేతం చేయాలని పోలీసు శాఖను డిమాండ్ చేస్తున్నారు. స్థానికుల భద్రత కోసం అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజల ఆకాంక్ష.

# అక్కడే ఉండి చావు



**నువ్ నాకు వద్దు**

**ఐదు నెలల నవ వధువు ఆత్మహత్య**

**వంట సరిగ్గా చేయట్లేదని భార్యను పుట్టింట్లో వదిలేసిన భర్త**

**నువ్వు నాకు అక్కర్లేదు అక్కడే చావు అంటూ దూషించడంతో, మనస్తాపానికి గురయ్యి నవ వధువు ఆత్మహత్య**

నేటి శుభోదయ వికారాబాద్ 27(నవంబర్): వికారాబాద్ జిల్లా పరిగి మండలం మల్లెమోనిగూడెం గ్రామానికి చెందిన శివలింగం అనే అతనితో, ధరూర్ మండలం గడ్డమీద గంగారం గ్రామానికి చెందిన శిరీష(21)కు వివాహం జరిపిన పెద్దలు వంట సరిగ్గా చేయడం లేదని, తనకంటే తక్కువగా చదువుకుందని తరచూ భార్యను వేధించడం మొదలు పెట్టిన భర్త భర్త వేధింపులతో విసిగిపోయి తిరగబడగా, భార్యను పుట్టింట్లో వదిలేసి వచ్చిన శివలింగం తర్వాత రోజు ఫోన్ చేయగా, నువ్వు నాకు అక్కర్లేదు అక్కడే చావు అని భార్యను దూషించిన భర్త భర్త వేధింపులు తాళలేక, తీవ్ర మనస్తాపానికి గురై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న శిరీష తమ కూతురి చావుకు అల్లుడే కారణమని, కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన శిరీష తల్లిదండ్రులు

## వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం గేట్‌పై ఎక్కి ఆత్మహత్యాయత్నం చేసిన రైతు



నేటి శుభోదయ వికారాబాద్ 27(నవంబర్): వికారాబాద్ జిల్లా అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహంతో ఒక రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం సంచలనం రేపింది. కొడంగల్ మండలం చిట్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి తాను కలిగి ఉన్న 24 గుంటల పట్టా భూమిని ఫారెస్ట్ భూమిగా చూపిస్తూ అధికారులు రెండు సంవత్సరాలుగా సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించాడు. భూమి పట్టా, పాస్‌బుక్ ఉన్నప్పటికీ ఫారెస్ట్ శాఖ ఆ భూమిని తమ పరిధిలోకి తీసుకోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన శ్రీనివాస్, తప్పని పరిస్థితుల్లో ఈరోజు వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన గేట్ పైకి ఎక్కి, తాడు సహాయంతో ఆత్మహత్యాయత్నం చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని శ్రీనివాస్‌ను నచ్చజెప్పి కిందికి దించారు. అతని వద్ద నుంచి ఒక సూసైడ్ నోట్ కూడా బయటపడినట్లు సమాచారం. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు భూమి వివాదంపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టు ధర్మాసనం నుండి భారీ ఊరట.!



నేటి శుభోదయ 27(నవంబర్): 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు తెలంగాణ హైకోర్టులో కీలక ఉపశమనం లభించింది. ఇటీవల సింగిల్ బెంచ్ ఇచ్చిన వివాదాస్పద తీర్పును హైకోర్టు సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ అయింది. 2015-16లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలో ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. అభ్యర్థుల జవాబుపత్రాల్లో వైట్నర్, దిద్దుబాట్లు ఉండటం, వాటి మూల్యాంకనంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ తీర్పుతో వేలాది మంది ర్యాంకర్లు ఆందోళనకు గురయ్యారు. అయితే, తాజా పరిణామంలో సీజే ధర్మాసనం సింగిల్ బెంచ్ ఉత్తర్వులను నిలిపివేయడం ద్వారా గ్రూప్-2 ర్యాంకర్లకు పెద్ద ఊరట లభించింది. తదుపరి విచారణలో తుది నిర్ణయంపై అభ్యర్థులు, ఉద్యోగార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ.కోటిన్నర పోగొట్టుకున్న అంబర్‌పేట్ ఎస్ఐ భాను ప్రకాష్



నేటి శుభోదయ 27(నవంబర్): 2018 నుండి ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసై సర్వీస్ రివాల్వర్‌ను కుదువ పెట్టిన భాను ప్రకాష్ ఏపీ - రాయచోటికి చెందిన భాను ప్రకాష్.. అంబర్‌పేట్ పీఎస్‌లో క్రైమ్ బ్రాంచ్ ఎస్ఐగా విధులు నిర్వహణ ఏపీలో ఎలక్ట్రిక్ ఏఈ ఉద్యోగం వచ్చిందని రిలీవ్ చేయాలని కోరిన భాను ప్రకాష్.. వెపన్ డిపాజిట్ కోరడంతో బయటపడ్డ ఉదంతం ఓ దొంగతనం కేసులో స్వాధీనం చేసుకున్న 4.3 తులాల బంగారాన్ని ఓ దుకాణంలో కుదువ పెట్టిన భాను ప్రకాష్ లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారమై, యజమాని బంగారం తిరిగి అడగగా, కనిపించడం లేదని చెప్పిన ఎస్ఐ దీంతో విచారించి ఆ దుకాణం నుండి బంగారాన్ని రికవరీ చేసి, భాను ప్రకాష్‌ను అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు 2018 నుండి బెట్టింగ్‌లకు అలవాటై భాను ప్రకాష్ రూ.కోటిన్నర పోగొట్టినట్లు, ఈ క్రమంలోనే సర్వీస్ రివాల్వర్‌ను కుదువ పెట్టినట్లు తెలిపిన పోలీసులు.

## కండక్టర్ మీనా గారిని అందరూ అభినందించాం



నేటి శుభోదయ వికారాబాద్ 27(నవంబర్): ఈరోజు చేవెళ్ల శంకర్పల్లి రూట్ లో ఒక ప్రయాణికురాలు మన బస్సులో ఒక బ్యాగు మర్చిపోవడం జరిగినది అందులో సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఉన్నాయని తెలిపినారు తిరిగి ఇట్టి డబ్బుని మన కండక్టర్ మీనా గారు తిరిగి అట్టి ప్రయాణికురాలికి డబ్బు ఇవ్వడం జరిగినది ఇది మన కండక్టర్ నిజాయితీకి మారుపేరు. కండక్టర్ మీనా గారిని అందరూ అభినందించారు కండక్టర్ మీనా గారిని అందరూ అభినందించారు

# కొత్త జిల్లా ప్రకటనతో ఏజెన్సీ వాసులు హర్షాతిరేకాలు..

**ఇటీవల ఏర్పాటు అయిన కొత్త జిల్లా పోలవరం**

**రంపచోడవరం జిల్లా కేంద్రంగా నూతనంగా పోలవరం జిల్లా ఏర్పాటు పై ఏజెన్సీ వాసులు హర్షం**

**జిల్లా కేంద్రానికి అతిచెరువలో ముంపు మండలాలు**

చింతూరు డివిజన్(నేటి శుభోదయ): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన మూడు కొత్త జిల్లాల జాబితాలో పోలవరం జిల్లా పేరుతో రంప చోడవరం జిల్లా కేంద్రం గా ప్రకటించడం పై విలీన మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర విభజన నుండి ఇప్పటి వరకు ఈ 11 సంవత్సరాల కాలంలో ఈ ముంపు మండలాలను సుమారు మూడు జిల్లాల్లో మార్పు చేశారు.మొదటగా తూర్పు గోదావరి అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా మరల ఇప్పుడు కొత్త జిల్లా పోలవరం గా మార్పు చేశారు..ఇది ఇలా ఉండగా గతంలో ఉన్న తూర్పు గోదావరి జిల్లా కాకినాడ జిల్లా కేంద్రంగా ఉన్న సమయంలో జిల్లా కేంద్రం కాస్త దగ్గరగా ఉండేది ప్రజలు కానీ అధికారులు కానీ ఏ పని నిమిత్తం అతి జిల్లా కేంద్రానికి వెళ్ళాలంటూ సుళువుగా అలాగే దగ్గరగా ఉండేది ఇది ఎలా ఉండగా గత రెండు




జిల్లా కేంద్రం: రంపచోడవరం
జనాభా: 3,49,953
రెవెన్యూ డివిజన్లు: రంపచోడవరం, చింతూరు
మండలాలు: 12 (రంపచోడవరం, దేవీపట్నం, వై.రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, ఎటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం)

సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాన్ని మొత్తం కలుపుతూ అరకు పార్లమెంట్ నియోజకవర్గాన్ని మొత్తం గా అల్లూరి సీతారామరాజు జిల్లా గా ప్రకటిస్తూ విలీన మండలాలు అతి చింతూరు,కూనవరం,వి ఆర్ పురం,యాతపాక మండలాలను కూడా అల్లూరి సీతారామరాజు జిల్లా లో కలిపారు. ఈ నేపధ్యంలో ప్రజలు కానీ అధికారులు కానీ ఈ రెండు సంవత్సరాల కాలం పాటు తీవ్ర ఇబ్బందులు కి గురి అయ్యారు..చింతూరు డివిజన్ నుండి అల్లూరి జిల్లా జిల్లా కేంద్రం పాడేరు కి వెళ్ళాలి అంటే సుమారు 300 కిలోమీటర్లు ఉండేది చాలా దుర్భరం పాటు రహదారి సౌకర్యం కూడా సరిగ్గ లేక తీవ్ర ఇబ్బందులు పడేవారు ఒక పని కోసం జిల్లా కేంద్రం కి వెళ్ళాలి అంటే సుమారు మూడు రోజులు సమయం పట్టేది. ఈ సమస్యల నేపధ్యంలో కొత్త జిల్లా గా పోలవరం జిల్లా ప్రకటన చేసి అలాగే జిల్లా కేంద్రం రంప చోడవరం ఏర్పాటు అయిన నేపధ్యంలో ప్రజలకు,అధికారులకు జిల్లా కేంద్రానికి వెళ్ళాలి అంటే 100 కిలో మీటర్ల దూరం కూడా ఉండదు. ఈ క్రమంలో పాలన పరంగా కూడా అధికారులకు చాలా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలనా వ్యవస్థ చాలా సులువుగా ఉంటున్నందున ప్రజలు అధికారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## వికారాబాద్ జిల్లా ట్రెసా అధ్యక్షుడిగా విజయేందర్ ఎన్నిక

**ప్రధాన కార్యదర్శిగా మునీరొద్దీన్**

**(22)మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా రెవెన్యూ ఉద్యోగులు.**

**ముఖ్య అతిథిగా ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.గౌతమ్ కుమార్.**

**రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమం కోసం ట్రెసా నిరంతరం కృషి.**



నేటి శుభోదయ వికారాబాద్ 27 (నవంబర్): వికారాబాద్ కలెక్టరేట్ :తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) అధ్యక్షుడిగా పరిగి డిప్యూటీ తహసీల్దార్ గడ్డమీది విజయెందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.విజయెందర్ గత (3)పర్యాయాలు జిల్లా కార్యదర్శి గా పని చేస్తూ వికారాబాద్, ధరూర్ నాయబ్ తహసీల్దార్ గా పని చేశారు. నూతన జిల్లా కార్యదర్శిగా తహసీల్దార్ మునీరొద్దీన్ తో సహా (22) మందితో కూడిన కార్యవర్గాన్ని జిల్లా రెవెన్యూ ఉద్యోగులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్ హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు. రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమం కోసం బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర సమన్వయకర్త ఎం. నారాయణ రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా కె. నిరంజన్ రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ట్రెసా కార్యదర్శి మనోహర్ చక్రవర్తి, మాజీ అధ్యక్షులు పి. కృష్ణయ్య, స్థానిక తహసీల్దార్ లక్ష్మి నారాయణ, జిల్లా తహసీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 27(నేటి శుభోదయ): గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ నిజామాబాద్ జిల్లాలో తొలి విడత సర్పంచ్,వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.బోధన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాలైన బోధన్,చందూర్,కోటగిరి,మోస్రా,పోతంగల్,రెంజల్,రుద్రూర్,సాలూర,వర్ని,ఎడపల్లితో పాటు నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ లోని నవీపేట మండలం పరిధిలోని184 సర్పంచ్,1642 వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు.ఈ నేపధ్యంలో నవీపేట మండలం అభంగపట్నం,రెంజల్ మండలం వీరన్నగుట్ట,ఎడపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన



నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించి,అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు.హెల్ప్ డెస్క్,వీడియోగ్రఫీ,పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు.నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ,జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని,నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా,పై అధికారులను సంప్రదించాలని సూచించారు.కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



## వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం




నేటి శుభోదయ వికారాబాద్ 27 (నవంబర్): ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ ఆష్మిన్ బాషా గార్ల తో కలసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్ ను పరిశీలించారు. జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ టివి లో వివిధ ఛానల్స్ తో పాటు లోకల్ ఛానల్స్ సుపర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మనోహర రాజు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,డీపీఆర్ ఓ చెన్నమ్మ,, ఉద్యాన వన శాఖ అధికారి సత్తర్, ఇ డి ఎస్సి కార్పొరేషన్ బాబు మోసెస్ , జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డొంకేశ్వర్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన భూమేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 27(నేటి శుభోదయ): గురువారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు డొంకేశ్వర్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు అయినా వేల్పూర్ సుహాసిని w/o ప్రశాంత్ కి 46,000/-రూ,కనకాపురం రాజశ్రీ w/o అశోక్ కి 18500/-రూ ల చెక్కులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిసెరం భూమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డొంకేశ్వర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఎక మామిడి గ్రామంలో మా శారద హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం




నేటి శుభోదయ వికారాబాద్ 27 (నవంబర్): తమరితో మనవి చేయునది ఏమనగా మా శారద హాస్పిటల్ ఎన్నెపల్లి వికారాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ తేదీ 28-11-2025 ( శుక్రవారం) లి ఎకమామిడి గ్రామ పంచాయతీ కార్యాలయంలి నందు లి ఉదయం 8.30 మధ్యాహ్నం 12.30 గంటల వరకులి మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్యాంపులో వైద్య పరీక్షలు, మందులు ఉచితం. ఈ క్యాంపులో బీపీ, షుగర్, మోకాళ్ళ నొప్పులు, గైనకాలజీ ఓఫీ, కడుపునొప్పి, తలనొప్పి, గొంతు నొప్పి, జలుబు, దగ్గు మరియు ఇతర సమస్యలకు ఉచితంగా డాక్టర్లు పరీక్షలు చేసి మందులు, సలహాలు ఇస్తారు. ఈ అవకాశాన్ని ఎకమామిడి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని మనవ

## మానేరు పై నాణ్యత లేకుండా నిర్మించిన చెక్ డ్యాములు, బ్రిడ్జిలు కూలిపోవడం పై మాజీ మంత్రి హరీష్ రావే బాధ్యత వహించాలి

**మంథనిలో మీడియా సమావేశంలో**

**టిపిసిసి ఎన్నికల కమీషన్ కో ఆర్డినేషన్ కమీటి సభ్యుడు శశిభూషణ్ కాచే**



మంథని, నవంబర్ -27, నేటిశుభోదయ : పెద్దపల్లి జిల్లాలో ఉన్న మానేరు లపై నాణ్యత లేకుండా నిర్మించిన చెక్ డ్యాములు కూలిపోవడం పై మాజీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావే బాధ్యత వహించాలని గురువారం మంథనిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి ఎన్నికల కమీషన్ కో ఆర్డినేషన్ కమీటి సభ్యుడు శశిభూషణ్ కాచే అన్నారు. మానేరు లపై దాదాపు రూ. 300 వందలు కోట్లతో నిర్మించిన చెక్ డ్యాములు, ఓడేడు మానేరు పై నిర్మించిన బ్రిడ్జి గాలివానకే కొట్టుకుపోయింది నిజం కాదా అని బీఆర్ఎస్ నాయకులను కాచే ప్రశ్నించారు. మీ ప్రభుత్వంలో మీరే నీటి పారుదల శాఖ మంత్రి గా ఉండి నిర్మించిన కాళేశ్వరం బ్యారేజీ, చెక్ డ్యాములు, బ్రిడ్జిలు నాసిరకం తో నిర్మించి, పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని హరీష్ రావు ను విమర్శించారు. అవినీతి కి పాల్పడి నాసి రకంతో నిర్మించిన చెక్ డ్యాములపై విజిలెన్స్ అధికారులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు భూడిద శంకర్, పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ మెంబెర్ మంథని సురేష్, పర్శవేని మోహన్ యాదవ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## సూపర్ వైజరి సప్లైమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం నిర్వహణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 27(నేటి శుభోదయ): గురువారం హొటల్ వంశీ ఇంటర్నేషనల్ ప్రగతి నగర్ నిజామాబాదు నందు సూపర్ వైజరి సప్లైమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం పైన నిజామాబాద్ జిల్లాలో గల అన్ని పీ హెచ్ సి లకు చెందిన మెడికల్ ఆఫీసర్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా ఆరోగ్య శాఖా అధికారి రాజ శ్రీ,మహిళా శిశు సంక్షేమ శాఖా అధికారిణి యస్ కె రసూల్ బీ లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇంకా ఈ కార్యక్రమం లో సీ డి పి వో లు,సూపర్ వైజర్ లు పోషణ్ అభియాన్ యస్ యస్ యఫ్ పీ సమన్వయ కర్తలు యన్ రాంబాబు,గోపాల కృష్ణ,ప్రకాష్ పాల్గొన్నారు.యూనిసెఫ్ రాష్ట్ర స్థాయి ప్రతినిధులు డాక్టర్ క్యాతి తివారి,నర్సింహా రావు పాల్గొని యస్ యస్ యఫ్ పీ కార్యక్రమం అమలు పైన అతితీవ్ర లోప పోషణ(ఎస్ ఏ ఎం)పిల్లల స్క్రీనింగ్ పద్ధతుల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది.



# కాకతీయ నగర్ కాలనీ సమస్యలపై
## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన కాలనీ సంఘం ప్రతినిధులు



నేరెడ్ మెట్, నవంబర్ 27:**(నేటి శుభోదయ):** మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని 137 డివిజన్ పరిధిలో ఉన్న కాకతీయ నగర్ (దక్షిణ, తూర్పు) కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ సంఘ ప్రతినిధులు గురువారం బోయిన్‌పల్లి శిబిర కార్యాలయంలో శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి, రహదారుల మరమ్మత్తులు, నీటి సరఫరా, పారిశుధ్య సమస్యలు, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, త్వరితగతిన పరిష్కారానికి అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చినట్లు కాలనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి బద్దం పరుశురాం రెడ్డి, కాలనీ సంఘం అధ్యక్ష%-%కార్యదర్శులు దశరథ్, శ్రీహరి, గుత్తి రామచందర్, దయానంద్, మోహన్ కుమార్, సత్యనారాయణ, ప్రసాద్, రాజు,బీఆర్ఎస్ నాయకులు సురేష్, బాలకృష్ణ, శ్రీనివాస్ యాదవ్, సాయి ముదిరాజ్, రమేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్గోముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన
## జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్



నేటి శుభోదయ వికారాబాద్ 27 (నవంబర్): జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు ఈరోజు వికారాబాద్ జిల్లా, చెన్గోముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా, ఎస్పీ గారు ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను, సిబ్బంది విధుల నిర్వహణను, రికార్డుల నిర్వహణను, అలాగే పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్ గదుల వంటి వివిధ విభాగాలను పరిశీలించారు. స్టేషన్ చరిత్ర, పరిధికి సంబంధించిన వివరాలను, గతంలో మరియు ఇప్పటి వరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్యను, ప్రస్తుతం విచారణలో ఉన్న మరియు పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి గురించి స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో సానుభూతితో వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కేసుల విచారణలో నాణ్యత పాటించి, నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో , ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, మహిళలు మరియు బాలికలకు సంబంధించిన కేసులు, ఇతర గ్రేవ్ కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఆస్తి సంబంధిత నేరాలైన దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని శ్రీమతి స్నేహ మెహ్రా గారు స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించి పెట్టుకోవాలని తెలిపారు. సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్గోముల్ ఎస్.ఐ. భరత్ కుమార్ రెడ్డి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ పై
# తీవ్ర అసహనం వ్యక్తం చేసిన తెలంగాణ హైకోర్టు



నేటి శుభోదయ 27(నవంబర్): రంగనాథ్ ప్రత్యక్షంగా కోర్టులో హాజరు కాకపోతే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తాం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన తెలంగాణ హైకోర్టు బతుకమ్మ కుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు ప్రత్యక్షంగా వచ్చి కోర్టులో హాజరు అవ్వకపోతే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని హెచ్చరించిన హైకోర్టు న్యాయమూర్తి

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 3 లో ఉన్న డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎన్నికల సజావు నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలో పాత్రికేయులు తమ వంతు పాత్ర పోషించాలని, ఎతికల్ ఓటింగ్, ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించాలని, ఎన్నికలకు సంబంధించి సరైన సమాచారం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మీడియా సెంటర్ ద్వారా పాత్రికేయులకు అవసరమైన సరైన సమాచారం సకాలంలో అందించడం జరుగుతుందని,



ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఊహాగానాలకు చెందిన వార్తలను వెరిఫై చేసుకోకుండా రాయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా మీడియా సెంటర్ లోని ఎంసిఎంసీ కమిటీని సంప్రదించి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, డిపిఓ ఆశాలత, అదనపు పిఆర్వో ఎండి. అయూబ్ ఖాన్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ ప్రవళిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది చింతల శ్రీనివాస్ రావు, చావా నారాయణ, తాజుద్దీన్, మంగ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోసిన్ సామాజీక సేవలు ప్రశంసనీయం..!




మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 27(నేటి శుభోదయ): సామాజీక సేవలో టీడీపీ సైతం అన్నట్లు తెలుగు యువత మాజీ అధ్యక్షులు షేక్ మోసిన్ చేస్తున్న సేవలను ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డిలు ప్రశంసించారు. గురువారం స్థానిక పట్టణ బైపాస్ రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యేల చేతులు మీదిగా వీధి వ్యాపారం చేసుకుని కుటుంబాలను పోషించుకునే ఇరు కుటుంబాలకు ఉచితంగా తోపుడు బండ్లను అందజేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ఉపాధికి ఊతాన్ని ఇచ్చే తోపుడు బండ్లను పేదలకు ఉచితంగా మోసిన్ అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాచకొండలో మహిళల భద్రతకు పటిష్టమైన చర్యలు
# 15 రోజుల్లో 110 మంది వేధింపులకారుల పట్టివేత



నేరెడ్ మెట్,రాచకొండ కమిషనరేట్, నవంబర్ 27:**(నేటి శుభోదయ):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్నామని రాచకొండ కమిషనర్ జి. సుధీర్‌బాబు తెలిపారు. మహిళలను వేధించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని, మహిళలు భయపడకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు. బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మెట్రో నిలయాలు, పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్లు వంటి జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో మఫ్టీలో తిరుగుతూ ప్రత్యేక గమనికలు, నకిలీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. మహిళలను వెంబడిస్తూ, చెడుగుణాలకు పాల్పడుతున్న వారిని ధృవీకరణతో గుర్తించి కోర్టుకు హాజరుపరుస్తున్నామని తెలిపారు. రాచకొండ మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో రాచకొండ శిబిర కార్యాలయంలో వేధింపులకు పాల్పడిన వారిపై బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎల్‌బి నగర్ మహిళా భద్రత కార్యాలయంలో మొత్తం 110 మంది (పెద్దవారు 74, చిన్నవారు 36) కి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు డీసీపీ ఉషారాణి తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మొత్తం 135 ఫిర్యాదులు అందినట్లు పేర్కొన్నారు. వాటిలో ఫోన్ ద్వారా 34, సామాజిక మాధ్యమాల ద్వారా 48, నేరుగా వేధింపులకు 53 ఫిర్యాదులు నమోదు అయినట్లు తెలిపారు.

### విశేష కేసులు

ప్రయాణికులపై దాడి చేసిన అద్దె వాహన డ్రైవర్‌పై కేసు సామాజిక మాధ్యమాలలో మహిళను వేధించిన వ్యక్తి అరెస్టు వేర్వేరు నంబర్ల నుంచి కాల్‌లు చేసి యువతిని ఇబ్బంది పెట్టిన వ్యక్తి అరెస్టు తుక్కుగూడ ఉద్యానవనంలో అల్లరి చేసిన యువకుడిని మహేశ్వరం మహిళా భద్రత బృందం అదుపులోకి తీసుకోవడం

### అవగాహన కార్యక్రమాలు

ఈ నెల మొదటి పక్షంలో మొత్తం 49 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 7,481 మందికి మహిళా హక్కులు, చట్టాలు, భద్రత చర్యలు, అప్రమత్తతపై అవగాహన కల్పించినట్లు అధికారులు తెలిపారు.

### మెట్రో రైలులో తనిఖీలు

మహిళలకు మాత్రమే కేటాయించిన బోగీల్లో ప్రయాణించిన ఎనిమిది మంది పురుషులను పట్టుకుని మెట్రో సిబ్బందితో జరిమానాలు విధింపజేసినట్లు వివరించారు.

### తక్షణ ఫిర్యాదు చేయాలి

వేదింపులు ఎదురైన వెంటనే రాచకొండ మహిళా భద్రత బృందానికి 8712662111 నంబర్ ద్వారా లేదా ప్రాంతాల వారీగా క్రింది నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

భువనగిరి - 8712662598
చౌటుప్పల్ - 8712662599
ఇబ్రహీంపట్నం - 8712662600
కూషాయిగూడ - 8712662601
ఎల్‌బి నగర్ - 8712662602
మహేశ్వరం - 8712665299
మల్కాజగిరి - 8712662603
వనస్థలీపురం - 8712662604
యాదాద్రీ - 8712665300

కార్యక్రమంలో డీసీపీ ఉషారాణి, ఏసీపీ పల్లె వెంకటేశ్వర్లు, అధికారులైన ముని, అంజయ్య, రాజు, భద్రత సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దాం

**– సిడబ్ల్యూసీ చైర్పర్సన్ భారతరాణి**

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత**



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దామని జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ గుంటుపల్లి భారత రాణి పిలుపునిచ్చారు. నవంబర్ 27 జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ నందు బాలికల జూనియర్ కళాశాల లో వందరోజుల బాల్య వివాహ నిరోధక కార్యాచరణ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని కావున ప్రజలు యువత కౌమార బాలబాలికలు అధికారులు ఇలా అందరి సమన్వయంతోటి సమిష్టి కృషితోటి ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్యవివాహాలను మనం ఖమ్మం జిల్లాలో సమూలంగా నిర్మూలించవచ్చని పునరుద్ఘాటించారు బాలికలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాతనే వివాహం గురించి ఆలోచించాలని బాలలకు



సూచించారు జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు బాల్య వివాహాలు ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ మాట్లాడుతూ ఆడపిల్లలు కౌమార దశలో వచ్చి మార్పుల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి ఆశా కార్యకర్తలు మరియు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ చక్కని ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు సామాజిక మాధ్యమాలు చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలిపారు యువత భవిష్యత్తు పట్ల సరైన



అవగాహనతోటి చదువుకోవాలని చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు ఎయిడ్ సంస్థ డైరెక్టర్ వాణి హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లుగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి బాల కార్మిక వ్యవస్థ బాలల అక్రమ రవాణాలపై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత ఖమ్మం జిల్లాగా ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు అందుకు సహకరిస్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున డాక్టర్ డాక్టర్ బిందు శ్రీ హాజరై మాట్లాడుతూ చిన్న వయసులో బాల్యవివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలు మానసిక శారీరక ఇబ్బందులు మాతా శిశు మరణాలు రక్తహీనత సుఖ వ్యాధులు సంక్రమణం తదితర అంశాలపై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు, ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రధానం మెమొంటోలు సర్టిఫికెట్లు అలాగే శిశు సంక్షేమ శాఖ ఉమెన్ హబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లుల పోటీలలో విజేతలకు మెమొంటోలు సర్టిఫికెట్లను అతిథులు అందరి చేతులమీదుగా అందించడం జరిగింది అనంతరం బాల్యవివాహాలను జరుపబోము ప్రోత్సహించబోము అని అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది . ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, డైరెక్టర్ పోపూరి వాణి, హరి ప్రసాద్ రావు, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ సెల్ బాధ్యులు ప్రసాద్ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, ఆరోగ్యశాఖ బాధ్యులు డాక్టర్ బిందు శ్రీ శారద దుర్గ సుబ్రమణ్యం, వుమన్ హబ్ బాధ్యులు సమిరీన్ , నరేష్, భాస్కర్ రాందాస్ రవీందర్ రవిచంద్ర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికి సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి అలవాటుగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**చిన్నప్పటి నుండి తపాలా స్టాంపులను అసక్తిగా సేకరించాను**

**వివిధ రకాల స్టాంపులతో దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి ప్రతిబింబిస్తాయి**

**డి.పి.ఆర్.సి. భవనంలో నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లాస్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: తమకు సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి ప్రతి ఒక్కరికి అలవాటుగా ఉండాలని, దాని వలన వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస పెరగడానికి దోహదపడుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డి.పీ.ఆర్.స భవనంలో గురువారం జిల్లా తపాలా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే ఖమ్మం జిల్లా స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ 2025 ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన వివిధ రకాల తపాలా స్టాంపుల ప్రదర్శనను విద్యార్థులతో కలిసి అసక్తిగా కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా





జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ చిన్నతనంలో తాను పోస్టల్ స్టాంపులను చాలా ఆసక్తితో సేకరించేవాడినని, స్నేహితులతో తపాలా స్టాంప్ లను మార్చుకొని చాలా పెద్ద కలెక్షన్ పెట్టుకునే వాడినని గుర్తు చేసుకున్నారు. ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చిన్నతనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన చాలా మంది ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే వారని, స్నేహితుల పేరెంట్స్ గల్ఫ్ దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి స్టాంపులు తీసుకుని రావాలని కోరినట్లు కలెక్టర్ తెలిపారు. స్టాంపుల సేకరణ చాలా సంతోషాన్ని కలిగించిందని, అది ఒక దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి, విజ్ఞానం చూపిస్తుందని అన్నారు. ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ పిల్లలకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తికి ఆనందాన్ని కల్గించే ఒక హాబీ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. హాబీ మన వ్యక్తిత్వం, పరిశోధనతత్వం, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస, క్రమశిక్షణ పెరగడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రస్తుత జనరేషన్ ఎక్కువ డిజిటల్ వైపు అడుగులు వేస్తుందని, ఔట్ డోర్ యాక్టివిటిస్, స్నేహితులతో బయట ఆడుకోవడం చాలా తగ్గిపోయిందని, దీని వలన లాభాల కంటే నష్టం ఎక్కువగా జరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. పిల్లలు డిజిటల్ ప్లాట్ ఫారం మొబైల్, ఇన్స్టగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్, యూట్యూబ్ లలో తక్కువ సమయం గడపాలని





కలెక్టర్ సూచించారు. ఫిలాటెలిక్ అలవాటు పోస్టల్ స్టాంపు సేకరణ చాలా ఆనందం కలిగిస్తుందని, మనం కొంచెం శ్రమ పెట్టి సేకరించిన స్టాంపులు లేదా ఇతర హాబీల వలన మనకు అధిక సంతృప్తి వస్తుందని అన్నారు. పోస్టల్ స్టాంపు సేకరణ అలవాటు భవిష్యత్తు తరాలకు అందించాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా పోస్టల్ భీమాపాలసీ పరిహారం చెక్కులను లబ్ధిదారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందజేశారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ పర్యవేక్షకులు వీరభద్ర స్వామి, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# గుడివాడ ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**అధ్యక్ష కార్యదర్శులుగా కేపీ రావు, జి. రాజేంద్రప్రసాద్..**

**నూతన కమిటీ కు అభినందనలు తెలిపిన ఉద్యోగ సంఘాల నేతలు.**

**వరుసగా నాలుగో ఒకసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రాజేంద్రప్రసాద్.**



గుడివాడ, నవంబర్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయం) : ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ తాలూకా యూనిట్ ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. అసోసియేషన్ జిల్లా నాయకులు షేక్ ఫరీద్ భాష ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉల్లి కృష్ణ ఎన్నికలను పర్యవేక్షించారు. గుడివాడ ఎన్జీవో హెూం లో జరిగిన ఎన్నికల నిర్ణీత సమయానికి అన్ని పోస్టులకు కెపి రావు, రాజేంద్రప్రసాద్ ప్యానల్ మాత్రమే నామినేషన్లు వేశారు. ఇతర నామినేషన్ లేకపోవడంతో వారి ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఫరీద్ భాషా, ఉల్లి కృష్ణ ప్రకటించారు. ఇప్పటివరకు 18 సార్లు గుడివాడ తాలూకా యూనిట్కు ఎన్నికలు జరగగా... వరసగా నాలుగోసారి రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం విశేషం. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అధ్యక్షుడు కెపి రావు, ప్రధాన కార్యదర్శి జి రాజేంద్రప్రసాద్ , ఇతర కమిటీ సభ్యులను అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆకూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ వెంకటేశ్వరరావు, ఎన్జీవో నేతలు నేతలు మరియు పలు ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు పూలమాలలతో అభినందనలు తెలిపారు. ఉద్యోగులకు ప్రభుత్వానికి వారధిగా అసోసియేషన్ వారిదిగా పనిచేస్తుందని కెపి రావు, రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని, ఉద్యోగుల ప్రయోజనాలకు అనుగుణంగా అసోసియేషన్ ముందుకు సాగుతుందని వారిరువురు పేర్కొన్నారు.ఎన్జీవో అసోసియేషన్ గుడివాడ తాలూకా యూని ఉపాధ్యక్షులుగా తాడి పాపయ్య, విక్టర్ బాబు, జాయింట్ సెక్రెటరీలుగ నిర్మల, విద్యావతి, కే మనోజ్, టి వెంకటాద్రి, ఎన్ రమేష్, ఇతర కమిటీ సభ్యులు బాధ్యతలు చేపట్టిన వారిలో ఉన్నారు.



# వైరా మండలంలో నామినేషన్ల పర్వం ప్రారంభం

**మండలంలో నామినేషన్ల స్వీకరణ కు 7 కేంద్రాల ఏర్పాటు**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలకునామినేషన్ పర్వం ప్రారంభమైంది ఈ నెల 27 నుంచి 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని 30 వ తారీకు నామినేషన్ల పరిశీలన డిసెంబరు మూడో తారీకు నామినేషన్ ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటిస్తామని డిసెంబర్ 11వ తారీఖున ఎన్నికల జరుగుతాయని అధికారులు తెలిపారు వైరామండలంలోని మొత్తం 22 గ్రామపంచాయతీల కు సంబంధించి నామినేషన్లు స్వీకరణ కు ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశారు ముసలమడుగు,సిరిపురం,గరికపాడు,గన్నవరం, పాలడుగు గొల్లపూడి ,రెబ్బవరం పంచాయితీ కార్యాలయాల లో నామినేషన్ కేంద్రాలు ఏర్పాట్లు చేశారు. పోటీ చేయు అభ్యర్థుల నుండి ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను ఆయా కేంద్రాల్లో పోలింగ్ అధికారులు స్వీకరిస్తారు. ముసలిమడుగుగ్రామపం చాయతీ కార్యాలయంలో ముసలిమడుగు, లక్ష్మీపురం, నారపునేనిపల్లి, గ్రామాలకు చెందిన నామినేషన్ స్వీకరిస్తారు. సిరిపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలోసిరిపురం, పుణ్యపురం ,స్టేజి పినపాక కగ్రామాలకు చెందిన నామినేషన్ స్వీకరిస్తారు గరికపాడు గ్రామపంచాయతీ కార్యాలయం లో గరికపాడు ,లింగన్నపాలెం ,దాచపురం,విప్పలమడగ్రామాల చెందిన నామినేషన్స్వీకరిస్తారు. గన్నవరం గ్రామపంచాయతీ కార్యాలయంలోగన్నవరం, గోవిందాపురం ఖానాపురం, కొండకుడిమ గ్రామాలకు చెందిన నామినేషన్లస్వీకరిస్తారు.పాలడుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలడుగు, వల్లపురం, గ్రామాలకు చెందిన నామినేషన్ల స్వీకరిస్తారు గొల్లపూడిగ్రామపంచాయతీకార్యాలయంలోగొల్లపూడి అష్టగుర్తి గొల్లెనపాడుగ్రామాలకు చెందిన నామినేషన్లు స్వీకరిస్తారురెబ్బవరంగ్రామపంచాయతీ కార్యాలయంలో రెబ్బవరం, తాటిపూడి, కొష్టాల గ్రామాలకు చెందిన నామినేషన్ల స్వీకరిస్తారు.

## చింతకాని మండలంలో జమ్ముల ఆధ్వర్యంలో

# సిపిఐ కి పూర్వ వైభవం

### సిపిఐ లోకి భారీ చేరికలు



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: చింతకాని మండలం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ కి పూర్వ వైభవం రానుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఆ పార్టీ లోకి భారీ ఎత్తున చేరికలు జరుగుతున్నాయి. బస్వాపురం గ్రామంలో పలు పార్టీల నుండి గురువారం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రె డ్డి సమక్షంలో సిపిఐ పార్టీలో భారీగా చేరారు. జితేందర్రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బస్వాపురంలో జరిగిన సభలో జితేందర్రెడ్డి మాట్లాడుతూ నేటి కాలంలో కమ్యునిస్టుల అవసరం ప్రజలకు ఎంతైనా ఉందన్నారు. సామాన్య ప్రజలందరూ కమ్యునిస్టుల పాలన కోసం ఎదురు చూస్తున్నారన్నారు . రాబోయే రోజుల్లో కమ్యునిస్టులదే పై చేయి అవుతుందన్నారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బస్వాపురంలో సిపిఐ జెండా తిరిగి రెపరపలాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, పావులూరి మల్లిఖార్జునరావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహనరావు, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, నాయకులు కన్నెబోయిన విజయమ్మ, బొడ్డు కొండలరావు, ఆవుల నర్సింహారావు, బద్దల సైదులు, శాఖ కార్యదర్శి బద్దల నర్సింహారావు పుల్ల వెంకయ్య, కుక్కల సైదులు,దొంతగాని రాంబాబు,తిరుమలరావు,శ్రీకాంత్,గోపి, వంగూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.







## కన్నాయిగూడెం పంచాయతీలో రైతన్న మీకోసం కార్యక్రమం...



కూనవరం: నవంబర్ 27:( నేటి శుభోదయం) : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం యటపాక మండలం కన్నాయి గూడెం గ్రామ పంచాయతీ పరిధి గ్రామాలలో మన ముఖ్యమంత్రి వర్యుల్ నారా చంద్రబాబు నాయుడి మరియు ఉప ముఖ్యమంత్రి వర్యుల్ పవన్ కళ్యాణ్ మరియు మన ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి సూచనల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నదాత సుఖీభవ రెండవ విడత రైతు ఖాతాలో లబ్ధి పొందిన రైతులు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు జనసేన పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకటేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 17 నెలల వ్యవధిలో సూపర్ సిక్స్ హామీలలో అన్నదాత సుఖీభవ ఒక హామీ పథకం దాన్ని రెండు విడతలుగా రైతుల ఖాతాలలో ఇప్పటి వరకూ 14000/- వేల రూపాయలు జమ చేసి వారికి ఆర్థిక సహాయంగా అందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యం నెరవేరింది అని రానున్న కాలంలో రైతే రాజు అని నినాదం తో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేస్తుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దేగల వీర రాఘవులు, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారు భద్రరావు,ఉపాధ్యక్షుడు గుమ్మడి నరసింహారావు ,తోట రమేష్ తంబళ నరేష్ ,లకమల్ల వెంకటేష్ ,దేగల వీరయ్య మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# వరికపూడిశెల పూర్తయ్యే వరకు విశ్రమించను..! అరాచకం రాజ్యమేలితే అభివృద్ధి శూన్యం..! తెలంగాణ లిక్కర్ దందాపై ఉక్కుపాదం మోపుతాం..! బైపాస్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి

# ఆకాశమంత అభివృద్ధే లక్ష్యం..!



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 27(నేటి శుభోదయ): ఆకాశమంతా అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఉద్ఘాటించారు. గురువారం పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ ప్రధాన ద్వారం





ముందు భాగంలో మాచర్ల, రెంటచింతల, గురజాల పట్టణాలకు సంబంధించిన ఇన్నర్ బైపాస్ రోడ్డు నిర్మాణాలకు ఎంపీ లావు, స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు భూమిపూజ చేశారు. రూ.54.09 కోట్ల నిధులతో నిర్మించనున్న ఈ రోడ్లకు శంకుస్థాపన చేసి.., శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా వేదికపై మాట్లాడతారు. ఈ సందర్భంగా ఏడాదినర కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పల్నాడు జిల్లాలో అమలు చేస్తున్న అనేక అభివృద్ధి పనులు, ఇచ్చిన హామీ మేరకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎంపీ లావు వివరించారు. పార్లమెంట్ పరిధిలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు ఉన్నతంగా పుంజుకుంటేనే ప్రాంతాల అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పార్లమెంటు పరిధిలో ఇప్పటికే వేల కోట్లతో దాదాపు 231 కిలోమీటర్ల మేరకు నూతన హైవే రోడ్లను నిర్మించుకున్నామని వివరించారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తి చేసే వరకు విశ్రమించేది లేదన్నారు. త్వరలో అన్నీ అనుమతులతో శంకుస్థాపన కార్యక్రమాన్ని ముగించుకుని పనులను పరుగులు పెట్టిస్తామని ఎంపీ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో రూ. 1200 కోట్లతో జల్ జీవన్ మిషన్, రూ. 124 కోట్లతో అమృత్ పథకాల పనులకు త్వరలో శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు.

### అరాచకం రాజ్యమేలితే.. అభివృద్ధి శూన్యం - ఎమ్మెల్యే జూలకంటి

ప్రాంతీయంగా అరాచకం రాజ్యమేలితే అభివృద్ధి శూన్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నమ్మిన సిద్ధాంతానికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఒక ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని.., ఆ ప్రశాంతతను పాడు చేసేందుకే వైసీపీ అలజడులు సృష్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన 15 ఏళ్లుగా మాచర్ల అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. మున్సిపాలిటి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన రూ.50 కోట్ల నిధుల హామీ కార్యరూపం దాల్చిందన్నారు. పట్టణ చరిత్రలో రూ. 54.09 కోట్లతో రోడ్ల విస్తరణ జరగటం గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణ లిక్కర్ ను మాచర్ల కు తీసుకొచ్చి అమ్మకాలు జరిపి.., ఆదాయానికి గండికొడుతున్న ఏ ఒక్క వైసీపీ అక్రమార్కులను వందిలిపెట్టమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ఆర్ అండ్ బీ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటి విడత గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలి**

**ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**

**రఘునాథపాలెం గ్రామ పంచాయతి కార్యాలయంలో మొదటి విడత పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం నుండి మొదటి విడత గ్రామ





పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ మొదలైంది. రఘునాథపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చింతగుర్తి, గణేశ్వరం, రఘునాథపాలెం గ్రామాల నామినేషన్లు స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. దాఖలు చేసే నామినేషన్ ప్రతాలను పరిశీలించారు. ఎన్నికల విధులు, బాధ్యతల పట్ల సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ఏలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి భాద్యతతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని 7 మండలాలలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 192 సర్పంచ్, 1740 వార్డు సభ్యుల స్థానాలకు గురువారం నుండి ఈనెల 29 శనివారం వరకు ఉదయం గం.10-30 నిమిషాల నుండి సాయంత్రం 5.00 గంటలకు వరకు కేటాయించిన కేంద్రాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారని అన్నారు. మొదటి విడుతలో 3వేల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎన్నికల సిబ్బందికి అందించాలని, ప్రతి గ్రామంలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని



అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు, సిబ్బంది, పోలీసు సుమారు 8వేల మంది నియామకం పూర్తి చేశామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందిస్తామని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ, ప్రచారాలు అనుమతి లేవని, ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట రఘునాథపాలెం మండల తహసీల్దారు శ్వేత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఏలూరు అభివృద్ధి

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ఏలూరు పడమరవీధి, తంగెళ్ళమూడిలలో?**

**గంగానమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న ఏలూరు ఎంపీ**



ఏలూరు, నేటి శుభోదయ ::: ఏలూరు పడమరవీధి, తంగెళ్ళమూడిలలో జరుగుతున్న గంగానమ్మ జాతర ఉత్సవాల్లో గురువారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. అమ్మవారికి ముడుపులు కట్టే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడిన ఎంపీ ఏలూరు ప్రజలను చల్లగా చూడాలని, సమృద్ధిగా పంటలు పండి రైతులు, విద్యా, ఉద్యోగ, వ్యాపారాలతో అన్ని వర్గాల ప్రజలూ సుఖ సంతోషాలతో జీవించేట్లు ఆశీర్వదించాల్సిందిగా అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఏలూరు ప్రజలు ఏడేళ్లకోసారి భక్తితో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకునే ఈ గంగానమ్మ జాతరలో ఈసారి తానుకూడా పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఈ వేడుకలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య కూడా పాల్గొన్నారు.







## స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని విస్తృత తనిఖీలు

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అర్ధరాత్రి సమయాల్లో తీరుగుతున్న అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రలను తనిఖీ చేస్తున్నారని అన్నారు. విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీస్ గస్తీ పెంచి, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. హెూటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు. అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా కట్టడి చేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.



## మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు : ఆర్ ఎం సరిరాం

ఖమ్మం, నేటి శుభోదయ ::: టీజీఎస్ఆర్టిసి ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్ ఆదేశాల మేరకు మన తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్దదైన సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్ళు భక్తులను కొరకు ఖమ్మం నూతన బస్ స్టేషన్ నుండి ప్రతి ఆదివారం మేడారంనకు ప్రత్యేక బస్సు ని నడపాలని ఖమ్మం డిపో మేనేజర్ శివ ప్రసాద్ సూచించడం జరిగింది. 28. 01.2026 నుండి 31.01.2026 వరకు మేడారం జాతర జరగబోతున్నందున, ముందస్తుగా టి.జి .ఎస్.ఆర్.టి.సి ఖమ్మం డిపో వారు ప్రతి ఆదివారం అనగా 30.11.2025 నుండి 31.01.2026 వరకు ప్రతి ఆదివారం ఎక్స్ప్రెస్ బస్సు ఖమ్మం డిపో నుండి ఉ. 6.00 గ "లకు నడపబడును. మళ్ళీ తిరిగి మేడారం నుండి సా " 5.30 గ "లకు బయలుదేరును.



చార్జీల వివరాలు :

ఖమ్మం టు మేడారం :
పెద్దలకు 230/-
పిల్లలకు 120/-

ఇల్లందు మేడారం :
పెద్దలకు 170/- పిల్లలకు 90/- కావున భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు.

## జే యు హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మౌలానా మొహమ్మద్ సయీద్ అహమద్ ఖాస్మి కు సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల హైదరాబాద్ లో జరిగిన జమియత్ ఉలేమా ఏ హింద్ (జే యు హెచ్ ) ఎన్నికలలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మౌలానా మొహమ్మద్ సయీద్ అహమద్ ఖాస్మి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికవ్వడంపై గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. స్థానిక కాల్వ ఒడ్డు ప్రాంతం లోని మదర్సా ఇస్లామీయ దారుల్ ఉలూమ్ లో స్తానిక మోమినాన్ మసీదు మాజీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ హకీమ్, మోమినాన్ మసీదు ఇమామ్ మౌలానా జ బీ ఉ ల్లా , బాధ్యులు షేక్. అహ్మద్ లు సన్మానించి, మాట్లాడారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. మరింత విస్తృతం గా ధార్మిక, సామాజిక సేవలను తల పెట్టాలని అన్నారు.



## ఆర్థిక సహాయం లేకపోవడం వల్లనే వృద్ధాశ్రమాలు

### వృద్ధాశ్రమాలు పెరగడం దురదృష్టకరం

### జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు.



వైరా నేటి శుభోదయ: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం లయన్ మాదినేని దుర్గాప్రసాదరావు మాతృమూర్తి కీర్తిశేషులు నాగేశ్వరి తిది రోజున ఆమె జ్ఞాపకార్థం వైరా మండలం గొల్లపూడి గ్రామంలో వృద్ధుల విశ్వాస వసతి గృహం నందు అన్నదాన కార్యక్రమాన్ని వారి కుమారులు నిర్వహించారు ఈ సందర్భంగా జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయని" ఇది చాలా బాధాకరమని మారుతున్న పరిస్థితులు మారుతున్న సాంకేతిక అవసరాల దృష్ట్యా ఇటువంటి వృద్ధాశ్రమాలు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు.వృద్ధాశ్రమాలు సంఖ్య పెరగడానికి మొదటి మరియు ప్రధాన కారణం మారుతున్న ప్రజల జీవనశైలి పూర్వం కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని" అక్కడ పెద్దలను గౌరవించే వారిని మరియు వారి పిల్లలు మరియు వారి మనములు చూసుకునేవారిని అయినప్పటికీ వారి కుటుంబాల ప్రారంభంతో వృద్ధులు తరచుగా తమరు తాము రక్షించుకోవడానికి ఒంటరిగా మిగిలిపోతారని అన్నారు. ఆర్థిక సహాయం లేకపోవడం చాలామంది వృద్ధులకు తమను తాము పోషించుకోవడానికి తగినంత ఆర్థిక సహాయం లేకపోవడం "వారి పిల్లలు వారికి సహాయం చేయలేకపోవడం వలన కూడా ఏర్పడుతున్నాయని అన్నారు. సాంస్కృతిక మార్పు తో గతంలో వయోజన పిల్లలు తమ వృద్ధాప్య తల్లిదండ్రులను చూసుకోవడం సర్వసాధారణంగా ఉండేదని అన్నారు. వృద్ధాశ్రమాలు నివాసితులకు తోటి వారితో సంభాషించడానికి అవకాశాలు అందిస్తాయని ఒంటరితనం మరియు ఒంటరితనం యొక్క భావాలను తగ్గిస్తాయని వారన్నారు. వృద్ధాశ్రమాలు పెట్టడం దురదృష్టకరమని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వైబుచ్చి రామారావుఅబ్బూరి రమేష్ మాదినేని నాగరాణి మాదినేని లక్ష్మణరావు పుప్పాల అనంతరామయ్య ఆశ్రమ నిర్వాహకులు కవిత తదితరులు పాల్గొన్నారు







## డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు

## డిసెంబర్ 1 వరకు పొడిగింపు

### ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు డిసెంబర్ 1 వరకు పొడిగించడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నందు డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ 2 సంవత్సరాల వ్యవధి గల కోర్సులలో 30 చొప్పున సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అర్హులైన విద్యార్థులలో మొదటి ప్రాధాన్యత బైపిసి విద్యార్థులకు ఉంటుందని, తర్వాత ఎంపిసి, ఇతర విద్యార్థులకు తదుపరి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. అభ్యర్థులు ముందుగా %ఫ్ట్రిజూం:ŋ/ంజూఎవ్.వశ్రీఖఅష్ఘుఖు.స్త్రశీజ.ఱఅ%/ నందు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారం ప్రింట్ తీసుకొని అవసరమైన ధృవపత్రాలతో కలిపి డిసెంబర్ 1న సాయంత్రం ఐదు గంటల లోపు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దు

### టిడిపి నాయకులు గోర్తి రుద్రమ నాయుడు



యాడికి నవంబర్ 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటి స్థలాల పంపిణీ మరియు స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్న సమయంలో మండల కేంద్రంలో కొంతమంది దళారులు డబ్బులు ఇస్తే ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని ఆశ పెడుతూ తమ చుట్టూ తిప్పుకుంటున్నారు. అలాంటి వారిని ఆఫీసు వద్దకు రానీయవద్దని అర్హతలు ఉన్న నిజమైన లబ్ధిదారులను గృహాలకు, ఇంటి స్థలాలకు ఎంపిక చేయాలని హౌసింగ్ ఇంజనీర్ లోకేష్ కు టిడిపి సీనియర్ నాయకులు గోర్తి రుద్రమ నాయుడు సూచించారు. అలాగే కొంతమంది ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆఫీసులలోనే తిష్ట వేసి అధికారుల పనికి ఆటం కలిగిస్తున్నారని పద్ధతి మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోర్తి రుద్రమనాయుడు, దామినేని నరసింహ చౌదరి, తాంత్ర విక్రమ్, మాయకుంట్ల నారాయణస్వామి, రహంతుల్లా తదితర మండల తెలుగుదేశం నాయకులు పాల్గొనడం జరిగింది

# మండల కేంద్రంలో రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రారంభం

### పాల్గొన్న టి.డి.పి.మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ

యాడికి నవంబర్ 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని సంత మార్కెట్ వీధిలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో



వ్యవసాయ సిబ్బందితో కలిసి రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రారంభించి, అనంతరం రైతుల ఇంటి వద్దకెళ్లి రైతులతో మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజుగా చేసే ఐదు విధివిధానాలతో



కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు.

నీటి భద్రత: రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని తెలిపారు.

డిమాండు ఆధారిత పంటలు: సమాజంలో నేడు మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలని పంటల మార్పిడి పాటించాలని రైతులకు తెలిపారు.

ఫుడ్ ప్రాసెసింగ్: రైతు పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలి దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం 13 వేల కోట్ల పెట్టుబడులతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సి.ఐ.ఐ. సదస్సులో ఎం.ఓ.యూ.లు కుదుర్చుకుందామని తెలిపారు.

ప్రభుత్వం నుంచి మద్దతు: రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కో రైతుకు 14 వేలవంతున 46 లక్షల 86 వేల838 మంది రైతు కుటుంబాలకు 6310 కోట్లు ఇచ్చామని తెలిపారు. పాడి రైతులకు



అండగా పశుసంవర్ధక రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపడానికి పాలు, మాంస ఉత్పత్తికి తగిన చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది నాగలక్ష్మి, రాంబాబు, రామా నాయక్, మరియు తెలుగుదేశం నాయకులు రాజశేఖర్ నాయుడు, మనోహర్ చౌదరి, దామినేని నరసింహ చౌదరి, తాంత్ర విక్రమ్, మహమ్మద్ రఫీ, చిట్టవు చంద్రశేఖర్ రెడ్డి, సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు, శ్రీనివాసులు నాయుడు, జె.సి. శంకర్, కోడూరు సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, వెంకట నాయుడు, రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఇన్చార్జిగా గద్దె మురళి

### కార్మికుల ఎదుగుదల కోసం కృషి చేస్తా

### కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా -గద్దె మురళి...





SINGARENI COAL MINES LABOUR UNION
Regd. No. 2064
Affiliated to INTUC & INMF
Branches : Kothagudem, Corporate, Yellandu, Bhoopalpalli, RG-I, RG-II, RG-III, Srirampur, Mandamarri, Bellampalli, Manugur.

Dr. G. SANJEEVA REDDY
President
All India INTUC

B. JANAK PRASAD
Secretary General
janakprasad@rediffmail.com
Cell : 9849032888

APPOINTMENT ORDER

Date: 22-11-2025

We hereby appoint Mr. Gadde Muralikrishna, S/o Lakshmaiah, Welder, as the In-charge for Sathupalli Area for Contract Workmen, Singareni Coal Mines Contract & Outsourcing Labour Union – INTUC.This appointment is effective immediately.

He is entrusted with the responsibility of actively participating in trade union activities, strengthening the union, and maintaining cordial relationships with both the workers and the management.

Yours faithfully,

(B.JanakPrasad).

204, Tirumala Sadan, Ravindra Nagar, Habsiguda, Hyderabad - 500 017.
No. 64, Surya Nagar, Post Office Lane, Godavari Khani, Peddapalli Dist.

సత్తుపల్లి :: రాథోడ్, నేటి శుభోదయ: ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ గురువారం రోజున ఐ ఎన్ టి యు సి ( సత్తుపల్లి ఏరియా) కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఇన్చార్జిగా గద్దె మురళీకృష్ణ ను నియమించిన నియామక పత్రమును కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ సత్తుపల్లి లో అందజేశారు , ఈ కార్యక్రమంలో లో గద్దె మురళీకృష్ణ ఐ ఎన్ టి యు సి ( సత్తుపల్లి ఏరియా) కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఇన్చార్జిగా నియమించినందుకు ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కి మరియు యూనియన్ పెద్దలందరికీ హృదయపూర్వక ధన్యవాదములు. మీరు నా మీద నమ్మకము ఉంచి అప్పగించిన బాధ్యతను నిస్వార్ధం తో ,నిష్పక్షపాతముతో నిర్వహిస్తూ ఐఎన్టీయూసీ యూనియన్ బలోపేతం నకు కృషి చేస్తాను. ఎల్లప్పుడూ కార్యకర్తలకి అందుబాటులో ఉంటానని తెలియచేశారు ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరావు , బ్రాంచ్ సెక్రెటరీ క్రాంతికుమార్ ,నాగప్రకాశ్ , అసిస్టెంట్ పిట్ సెక్రటరీ లు కోటేశ్ ,సందీప్ , ఆఫ్రోజ్ , ముఖ్య కార్యకర్తలు,మరియు కాంట్రాక్ట్ కార్మికులు, బాజీ, పి శుభానీ,వీరబాబు, రాజేష్,ప్రసాద్, సత్యం, ఎస్.కె శుభానీ, ఎల్.శ్రీను లోకేష్, పవన్, కే .వెంకటేశ్వరావు, రమేష్,తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంకోసం త్యాగం చేసాం!...

### మా త్యాగాలు గుర్తించండి!...

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!...



వి.ఆర్.పురంనవంబర్ 27(నేటి శుభోదయ ప్రతినిధి): రాష్ట్రం కోసం సర్వం త్యాగం చేసాం,రాష్ట్ర ప్రజల కోసం త్యాగం చేసాం,పోలవరం ప్రాజెక్టు నిర్మాణంకోసం,త్యాగంచేసాం,మాత్యాగాలు అధికారులు గుర్తించండని! తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,సూచించారు.గురువారం, పోలవరం నిర్వాసితులకు ఇచ్చేందుకు, భూములు సేకరించారు. చింతూరు ఐ.టి.డి.ఏ!ప్రాజెక్టుఅధికారి ఆదేశాలతో!తూర్పుగోదావరి జిల్లా!దేవరపల్లి మండలం,"యాదవోలు" గ్రామంలో సందర్శించడం జరిగిందని, తెలిపారు. నిర్వాసితులకు ఈభూములు అనుకూలంగా లేవని ఆరోపించారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ! ప్రభుత్వం నిర్వాసితుల పక్షాన ఉందని, అధికారులు దానికి అనుగుణంగా మంచి భూములు ఇవ్వాలని సూచించారు.త్రాగేందుకు త్రాగునీరు అనుకూలంగా లేదని!150 అడుగులలోతుల్లో ఉట్టి మురుగునీరు, సుద్దునీరు ఉందని త్రాగేందుకు ఈనీళ్లుపనికిరావని ఈ నీళ్లుత్రాగితే రోగాలువస్తాయని, అధికారులుగుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇవిఅంతగా లేవని 700అడుగుల్లో వేడినీళ్లువస్తాయని,వీటిని త్రాగితే అంతే సంగతులు చిత్తగించాలని,అందుకే రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు కోసం,ఇంత త్యాగంచేసిన మాకు మంచి ఇంటిస్థలాలు ఇవ్వాలని కోరుతున్నారు.ఇంటి టక్చర్ వ్యాల్యూ పడుతున్నతరుణంలో ఇలాంటి భూములు సేకరించడం మీకు న్యాయంగా ఉందాని ఆయన ప్రశ్నించారు.ఈనీళ్లను మేము చింతూరు,ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారికి చూపిస్తామని నిర్వాసితులకు అధికారులు సహకరించిమంచిభూములు ఇవ్వాలనిసూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో నిర్వాసితులు, మీడియా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## ఐ.టి.డి.ఏ.కార్యాలయంలో...

### ప్రత్యేక నిధులు కేటాయించి ఆర్థికంగా బలోపేతం చేయాలి...

### డివిజన్ అధ్యక్షులు ముర్ల కనకాల రెడ్డి...



వి.ఆర్.పురం,నవంబర్27(నేటి శుభోదయ ప్రతినిధి): ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు కార్యాలయంలో పి.వి.టి.జి కొండారెడ్డి,తెగకు ప్రత్యేక నిధులు, కేటాయించి ఆర్థికంగా బలోపేతం చేయడానికి90%సబ్సీడీయూనిట్స్ మంజూరి చేయాలని, కొండరెడ్ల సంఘం చింతూరు డివిజన్ అధ్యక్షులు ముర్ల కనకారెడ్డి,కోరారు.గురువారం జీడిగుప్ప గ్రామంలో కనుగల చిన్న శ్రీనివాస రెడ్డి,అధ్యక్షతనఆదివాసీ కొండరెడ్లసంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ!రంపచోడవరం జిల్లాగా ఏర్పాటుచేయడంలో సంఘం అభినందనలు తెలిపారు. అలానే చింతూరు డివిజన్లో ఉన్న తాత్కాలిక!ఐ.టి.డి.ఎ!ఆఫీస్ ని,అన్నీఅధికారాలతో శాశ్వత ఐ.టి.డి.ఎ,గాఏర్పాటు చేయాలని కోరారు.ప్రతీ ఐ.టి.డి.ఎ!ఆఫీసుల్లో పి.వి.టి.జి,కొండారెడ్డి, తెగకు ప్రత్యేక నిధులు కేటాయించి ఆర్థికంగా బలోపేతం చేయడానికి 90% సబ్సిడీ యూనిట్స్ మంజూరు చేయాలన్నారు.విద్యా,వైద్యం, ఉద్యోగ,ఉపాధిలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వాన్ని కోరారు.ఈసమావేశంలో ముర్ల జగపతిరెడ్డి,కెచ్చుల సూరపరెడ్డి, కనుగుల రవీంద్రారెడ్డి,వల్ల గణపతిరెడ్డి,కనుగుల శ్యామల వెంకట్ రెడ్డి,అందెల శ్రీరామ్ మూర్తి రెడ్డి, ముర్ల చిరంజీవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఖో ఖో పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ




ఏన్కూరు, నవంబర్ 27, (నేటి శుభోదయం). :: జిల్లాస్థాయి కల్లూరులో జరిగిన ఎస్ జి యఫ్ క్రీడా పోటీల్లో ఏన్కూరు గురుకుల విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటారు.ఖో ఖో విభాగంలో వి సాత్విక్, ఎం హెమచరణ్, షణ్ముఖ నాయక్, లేసాక్షి నందన్ 4గురు విద్యార్థులు వికారాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను గురువారం ప్రిన్సిపాల్ వేముల రాజు, ఏటిపి శ్రీనివాస్, డిప్యూటీ వార్డెన్ జమున రాణి,అంజద్ పాషా, పిఈటి వీర, పిడి సునీల్, ఉపాధ్యాయులు లక్ష్మి, సునీల్, విశ్వేశ్వరరావు, రజిని, విజయ కుమారి, కుటుంబరావు, శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్, శివకుమార్, సతీష్, నరసింహారావు లు అభినందించారు.

## బహుజన దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట అంబేత్కర్ సెంటర్ లో నిలువెత్తు విగ్రహం వద్ద మన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉదయం10గం.లకు బహుజన దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజ్యాగ నిర్మాత డాక్టర్ బి అర్ అంబేద్కర్ గారికి పూలమాలతో ఘన నివాళులు అర్పించడమైనది ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కొండా రాజకుమార్,నాయకులు గొర్రె లాజర్, పల్లెపంలక్ష్మయ్య,పిల్లి రాజేష్,డా.విజయ్,సూరిరాజు, వెంకటస్వామి,ముంగ జయరాజు, వి.నాగరాజు,అడిమల్లి మల్లయ్యస్వామి,ధనరాజు,వీర్ల కిషోర్ కుమార్,కోపల్లి జయాకర్,ప్రిన్సిపాల్ లాజర్,విస్సంపల్లి నాగరాజు,జే టి రాజేంద్రప్రసాద్,శ్రీ పులిపాక బాబు,లకుం.పవన్ కుమార్ శ్రీనివాసరావు, శ్రీరాము,గుడివర్తి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ విద్యాలయంలో మాక్ పోలింగ్



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ) : కేశంపేట మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో మాక్ పోలింగ్ గురువారం నిర్వహించారు.ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.హెచ్ఎం బి వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో మాక్పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు చదువుతో పాటు ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 12 గంటల వరకు పోలింగ్ కొనసాగించారు.మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు.ఎమ్మెల్యే పదవికి 6 మంది విద్యార్థులు నామినేషన్ వేయగా,ఒక్కరి నామినేషన్ ను తిరస్కరించారు.పోటీలో నిలిచిన 5 మంది విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు.పాఠశాల విద్యార్థులంతా ఓటు వేశారు. మధ్యాహ్నం ఒంటిగంట నుండి కౌంటింగ్ ప్రారంభించారు. అందులో భాగంగా వర్షిని పదవ తరగతి విద్యార్థి స్కూల్ లీడర్ మొదటి స్థానంలో నిలవగా, అక్షిత రెండోవ స్థానంలో గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాయలచెరువు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య శిబిరం



యాడికి నవంబర్ 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) మండలంలోని రాయలచెరువు గ్రామంలో గల లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో గురువారం రాయలచెరువు లయన్స్ క్లబ్ ఆఫీసు నందు ఉచిత



కంటి వైద్య మెగా శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ శిబిరానికి దాదాపుగా 40 మంది దాకా రావడం జరిగినది వారిలో ఆపరేషన్ కి 16 ఎంపిక కావడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ శెట్టి మాట్లాడుతూ, మా క్లబ్ తరపున ప్రతినెల ఈ ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అని, చాలామంది ఈ అవకాశాన్ని ముఖ్యంగా పేదవారు సద్వినియోగం చేసుకోవాలని, , అదే విధంగా గత నెల ఆపరేషన్లు జరిగిన వారికి చెకప్ చేసి కంటి అద్దాలు ఇవ్వడం కూడా జరిగినది అని వివరించారు. వచ్చిన వారికి భోజన వసతి అల్లా బకాష్ కల్పించడం జరిగినది. ఆపరేషన్ కు ఎంపికైన వారిని ఉచితంగా బస్సులో తీసుకుని వెళ్లి తిరిగి మరలా తమ గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికి ఉచిత భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ అల్లా బకాష్, మురళీకృష్ణ, జయరామిరెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, శేషానంద రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగినది.

# నిబద్ధత కలిగిన నాయకులు!..

## వల్ల కృష్ణారెడ్డి.. - సి.పి.ఎం,పార్టీ మండల కమీటీ..



వి.ఆర్.పురం,నవంబర్27(నేటి శుభోదయ ప్రతినిధి): మంచి నిబద్ధత కలిగిన కామ్రేడ్ వల్ల కృష్ణారెడ్డి, కొటారిగొమ్ము వాస్తవ్యులు,నేడు వృధ్యాప్యంతో,మృతి చెందారు. మంచి కంటెంట్ కలిగిననాయకులు,పోలవరం, నిర్వాసిత,కాలనీలో రామగోపాలపురం, గ్రామంనందుస్వర్గస్తులయ్యారని, తెలియజేయుటకు చింతిస్తున్నామని, సి.పి.ఎం,పార్టీ తెలిపింది. తొలితరం కామ్రేడ్,తొలితరం భూపోరాటనేత, పట్టిన జెండా వదలనినేత, కూలిపోరాటం, తునికాకుపోరాటం,పోలవరం వ్యతిరేక ఉద్యమం,అనేక ఉద్యమాల్లో క్రియాశీలపాత్ర పోషించిన కామ్రేడ్ వల్ల కృష్ణారెడ్డి, మండల ప్రజలకు అందరికీ సుపరిశితులు,శుక్రవారం అనగా 28వ తేదీన వారి స్వగ్రామమైన,వరరామచంద్రాపురం, మండలం కొటారిగోమ్ము గ్రామంలో 10 గంటలకు అంత్యక్రియలు ఏర్పాటు చేశారు.

# మండల స్థాయిలో భగవద్గీత కంఠస్థ పోటీలు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో గీతా జయంతి సందర్భంగా విద్యార్థులకు మండల స్థాయిలో భగవద్గీత కంఠస్థ పోటీలను ( పురుషోత్తమ ప్రాప్తియోగం 15వ అధ్యాయం )శ్రీ కిషన్ ప్రభు ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో ప్రాథమిక/ ఉన్నత తరగతుల వారికి వేర్వేరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆదర్శ విద్యాలయం, గ్లోబల్ స్కూల్, ప్రాథమిక పాఠశాల కాకునూరు, పాఠశాలల విద్యార్థులు 64 మంది గత రెండు నెలలుగా శిక్షణ పొంది ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఉమ్మెంతల మహేశ్వర్ , వ్యవస్థాపకులు, శ్రీ కిషన్ ప్రభు ధర్మ ప్రచార సమితి నుండి వీరితోపాటు లట్టుపల్లి హరికిషన్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, బోద రంగయ్య, చంద్రశేఖర్ గుప్తా, శంకర్ జి, పరిశీలకులుగా పాల్గొని విద్యార్థుల ప్రతిభను గణన చేసినారు. ఆదర్శ



విద్యాలయం నుంచి ప్రథమ, తృతీయ, ప్రాథమిక స్థాయి నుంచి తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతి గెలుపొందినారు. గ్లోబల్ స్కూల్ నుండి ఉన్నత స్థాయి నుండి ద్వితీయ బహుమతి , ప్రాథమిక స్థాయి నుండి ప్రథమ తృతీయ బహుమతులను గెలుపొందినారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు అన్నప్రసాద వితరణ బి వెంకట్ రెడ్డికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ సంయోజకులుగా వింజమూరు వెంకటేష్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో బండ్యాల మల్లారెడ్డి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, మహిళా మండల అధ్యక్షురాలు అనసుయమ్మ , ఉపాధ్యాయులు వెంకటేష్ ,శివ, సుమతి, మౌనిక తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మినీ అంగన్వాడి సెంటర్స్ ను మెయిన్ అంగన్వాడి సెంటర్స్ గా మార్పు చేస్తూ మినీ అంగన్వాడి కార్యకర్తలైనటువంటి నలుగురికి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా మార్పు చేసిన ఉత్తర్వులను బాపట్ల ఎమ్మెల్యే గారి చేతుల మీదగా అందజేశారు




బాపట్ల ప్రతినిధి నవంబర్ 27 (నేటి శుభోదయ): బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మినీ అంగన్వాడి సెంటర్స్ ను మెయిన్ అంగన్వాడి సెంటర్స్ గా మార్పు చేస్తూ మినీ అంగన్వాడి కార్యకర్తలైనటువంటి నలుగురికి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా మార్పు చేసిన ఉత్తర్వులను బాపట్ల ఎమ్మెల్యే గారి చేతుల మీదగా అందజేశారు. మరియు అంగన్వాడి సెంటర్లకు సరఫరా అయినటువంటి ఫ్రీ స్కూల్ కిట్స్ ను ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారి చేతుల మీదుగా ఇప్పించటం జరిగింది. మచ్చ వారి పాలెం,సత్యవతి పేట, రజక పేట ,హాస్పిటల్ ఏరియా వారికి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.

# ప్రభుత్వ భూములను కాపాడాలని శేరిలింగంపల్లి తహసీల్దార్ కి లిఖిత పూర్వక పిర్యాదు



నవంబర్ 27 శేరిలింగంపల్లి: నేటి శుభోదయ ప్రతినిధి : ఖానామేట్ సర్వేనెంబర్ 41/ 12 41/13. ప్లాట్ నెంబర్ 7. 8.9 సుమారు 600 గజాల ప్రభుత్వ అసైన్డ్ ల్యాండ్. లో అక్రమంగా మూడు ఫ్లోర్లు స్లాబ్లు వేసి నిర్మిస్తున్నారు.ప్రభుత్వ భూమిలో. యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్స్ కబ్జాలు చేసి బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే అటువైపు కన్నెత్తి కూడా చూడని అధికారులు. ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్నటువంటి నిర్మాణాలను ఆపి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని.. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని శేరిలింగంపల్లి తహసిల్దార్ కి గురువారం రోజు స్థానికులు సయ్యద్ కరీం బృందం తదితరులు లిఖిత పూర్వక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే పనులను ఆపకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమం చేపడతాం అని స్థానికులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## పలు వార్డులను సందర్శించి అభివృద్ధి పనులను సమీక్షించిన మునిసిపల్ కమిషనర్ శ్రీ .జి.రఘునాథ రెడ్డి



బాపట్ల పురపాలక సంఘం బాపట్ల ప్రతినిధి నవంబర్ 27 (నేటి శుభోదయ): బాపట్ల మునిసిపల్ కమిషనర్ శ్రీ .జి.రఘునాథ రెడ్డి గారు ఈరోజు పట్టణంలోని పలు వార్డులను సందర్శించి అభివృద్ధి పనులను సమీక్షించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు పురపాలక సంఘం చేపడుతున్న చర్యలను మరింత వేగవంతం చేయాలని ఈ సందర్శనలో కమిషనర్ గారు స్పష్టం చేశారు. 18వ వార్డు - చంద్రకళా పార్కును పరిశీలించారు.పార్కు నందు పిల్లల అటు వస్తువులు దెబ్బతిన్నట్లు గుర్తించిన ఆయన వెంటనే ఇంజినీరింగ్ సిబ్బందిన పిలిపించి అత్యవసర ప్రాతిపదికన మరమ్మతులు చేసి, పిల్లలు సురక్షితంగా ఉపయోగించుకునేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరువాత కమిషనర్ గారు 11వ వార్డు - విశ్వబ్రాహ్మణ కాలనీ మునిసిపల్ పార్కును సందర్శించారు. అక్కడ పార్క్‌లో ఉన్న సమస్యలు, అభివృద్ధి అవసరాలపై పార్కుకు వచ్చిన మహిళలతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కోరిన సౌకర్యాలను దశలవారీగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే దిశగా పురపాలక సంఘం పనిచేస్తుందని కమిషనర్ గారు తెలిపారు. ఈ పర్యటనలో కమిషనర్ గారు సంబంధిత అధికారులకు పట్టణ పారిశుద్యం ,లైటింగ్,పార్కుల పర్యవేక్షణ మరియు రోజువారీ నిర్వహణపై కఠిన సూచనలు జారీ చేస్తూ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో రాజీ లేకూడదని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను నేరుగా వినడం, వెంటనే చర్యలు తీసుకోవడం పురపాలక సంఘం ప్రత్యేకతగా కొనసాగుతుందని, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు మరింత వేగంగా సాగనున్నాయని కమిషనర్ గారు పేర్కొన్నారు. ఈ పర్యటనలో వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్ , చేవూరి కరుణా మరియు పురపాలక సంఘ సిబ్బంది వున్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న

## కార్పొరేటర్ హమీద్ పటేల్ ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: గురువారం రోజున కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీలో సీనియర్ నాయకులు టీ. రజనీకాంత్ ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ వేడుకకు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీ. రజనీకాంత్ దంపతుల కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ పూజా కార్యక్రమంలో పాల్గొని కొబ్బరి కాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశీస్సులు అందించిన హమీద్ పటేల్ కు ధన్యవాదములు తెలిపిన రజనీ కాంత్ రావు దంపతులు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, నాయకులుపాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఎంపీ ఆకస్మిక తనిఖీ

**వట్లూరు బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**తరగతి గదుల పరిశీలన, విద్యాబోధన తీరుపై అధ్యాపకులతో చర్చ**

**హాస్టల్ నిర్వహణ, ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించిన ఎంపీ**

**విద్యార్థినులతో కలిసి పాఠశాల క్యాంటీన్లోనే భోజనం చేసిన ఎంపీ**

**ఆధ్యాపకులకు, వార్డెన్, సిబ్బందికి సూచనలు**



ఏలూరు, నేటి శుభోదయ ::: వట్లూరు బాలికల గురుకుల పాఠశాలను గురువారం మధ్యాహ్నం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. గురుకుల పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. భోజనశాలను తనిఖీ చేసిన ఎంపీ వసతి సౌకర్యాలు, ఆహార పదార్థాల





మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఎంపీ, కాసేపు విద్యార్థినులతో ముచ్చటించారు. గురుకుల పాఠశాలను పరిశుభ్రంగా, అన్ని సౌకర్యాలతో, ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్న





వార్డెన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందించారు. విద్యార్దులను ఉన్నత విద్యావంతులుగా, సత్ప్రవర్తనతో తీర్చి దిద్దాల్సిందిగా అధ్యాపకులకు సూచించిన ఎంపీ ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని వార్డెన్ కు ఇతర సిబ్బందికి హామీ ఇచ్చారు.

# రెండు పూటల ఫేస్ యాప్ రద్దు చేయాలి...




కూనవరం :- నవంబర్ 27: (నేటి శుభోదయం ) ఉపాధి హామి పథకంలో ఉపయోగిస్తున్న 2 పూటల ఫేస్ యాప్ ని రద్దు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు డిమాండ్ చేసారు.అలాగే పెండింగ్ లో ఉన్న ఉపాధి హామి బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరారు. అదే విధంగా గత ఏడాది మంజూరు చేసిన పశువుల తొట్లును ప్రభుత్వమే నిర్మించాలని అన్నారు.రైతు నిర్మాణం చేపట్టి వారే పూర్తి చేసుకోవాలని చెప్పడం దారుణమని లక్ష రూపాయలు వెచ్చించి తొట్లను నిర్మించే శక్తి రైతులకు లేదని అన్నారు. అందుకే ప్రభుత్వం వెంటనే మంజూరు అయిన వాటిని నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య,మండల కార్యదర్శి బాబు బొర్రయ్య సర్పంచ్ నాగమణి, తెల్లం తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## కంకిపాడులో దుర్గామల్లేశ్వర మహిళా కళాశాల

# ఎన్. ఎస్. ఎస్. విద్యార్థినుల సర్వే



కంకిపాడు, నవంబర్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పేదప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే దానిపై విజయవాడ దుర్గామల్లేశ్వరా మహిళా కళాశాల ఎన్. ఎస్. ఎస్.విద్యార్థినులు సర్వే చేస్తున్నారు. కంకిపాడు



పంచాయతీ పరిధిలో వారం రోజులపాటు నిర్వహించే సర్వే నాలుగోరోజు గురువారం పునాదిపాడుగ్రామంలో కూడా ఇంటింటి సర్వే చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు



నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలోని సమస్యలతో పాటు మంచినీరు, ఆరోగ్య సమస్యలు, మరుగుదొడ్లు, డ్రైనేజీ సమస్యలను తెలుసుకుంటున్నారు. అలాగే చదువుకునే వారు ఇంటిలో ఎంతమంది ఉంటున్నారు, ప్రభుతం ప్రవేశపెట్టిన స్కీం లు వస్తున్నాయో క్షుణ్ణం గా తెలుసుకుంటున్నారు. ప్రతి రోజు డ్రగ్స్, చదువు, ఎయిడ్స్, మత్తు పదార్థాలు తదితరాలపై ర్యాలీ లు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు నిర్వహించి



సర్వేలను దుర్గమల్లేశ్వర మహిళా కళాశాల కామర్స్, తెలుగు అధ్యాకులు నాగమణి, సరళలకు అందించగా వారు గ్రామ పంచాయితీకి అందిస్తున్నారు.ఈ సర్వేలో డిగ్రీ ఆర్ట్స్, సైన్సులోని ఎన్. ఎస్. ఎస్. విద్యార్థినులు 90 మంది పాల్గొంటున్నారు. శనివారం కంకిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు గ్రామస్థులకు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్యశిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ప్రతేకంగా పరీక్షలు కూడా నిర్వహిస్తారని గర్భిణీ మహిళలు పరీక్షలు చేయించుకుని ఉచితం గా ఇచ్చే మందులను కూడా అందచేస్తారని తెలిపారు. ఇంటింటి సర్వే చేస్తున్న దుర్గామల్లేశ్వర నహిళా కళాశాల విద్యార్థులను గ్రామస్థులు అభినందిస్తున్నారు.

# కోరుకొండ శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సంలో స్వామి వారిని దర్శించి, ప్రత్యేక పూజలు జరిపిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..



కోరుకొండ నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవం సందర్భంగా రాజానగరం శాసన సభ్యులు బత్తుల



బలరామకృష్ణ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుకొండ శ్రీ సుబ్బారాయుడు 72వ షష్టి మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 26వ తేదీ నుంచి డిసెంబరు ఒకటో తేదీ వరకు వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కాగా ఈ ఏడాది సోమవారం నూతన ఆలయంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుల సారధ్యంలో వివిధ ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు స్థానిక ఎమ్మెల్యే బలరామకృష్ణ విచ్చేశారు. ఆలయ మర్యాదలతో ఆయనకు స్థానికులు, కమిటీ నిర్వాహకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఆయనతోపాటు పాటు జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లో గుడివాడ ఆర్ఓబి నిర్మాణం పూర్తి

**మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి**

**రైల్వే గేట్లపై ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించిన... ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము**

**రూ.20 కోట్లతో గుడివాడలో మెయిన్ రోడ్డు నిర్మాణం: ఎంపీ బాలసౌరి**

**ఎంపీ బాలసౌరి సహకారంతో .... గుడివాడకు మరిన్ని కేంద్ర ప్రాజెక్టులు: ఎమ్మెల్యే రాము**



గుడివాడ నవంబర్ 27 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడివాడ ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే గేట్లపై ఫ్లే ఓవర్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని మచిలీపట్నం పార్లమెంట్



సభ్యుడు వల్లభనేని బాలసౌరి తెలిపారు. ఆరు నెలల్లో ఫ్లై ఓవర్ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఆయన ప్రకటించారు. గుడివాడ పట్టణంలో నిర్మితమవుతున్న ఆర్ఓబి నిర్మాణ పనులను పేద కాలవ సెంటర్లో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ అధికారులు ఫ్లే ఓవర్ నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. అనంతరం పలు అంశాలపై అధికారులతో ఎంపీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి మీడియాతో మాట్లాడుతూ... గుడివాడ ప్రజల చిరకాల కోరిక అయిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులు 70శాతం పూర్తయినట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు నిర్మాణ పనుల నాణ్యతను ఎమ్మెల్యే రాము పరిశీలిస్తున్నారని ఆయన అన్నారు.అధికారులు తెలిపిన చిన్న పాటి సాంకేతిక సమస్యలు 15 రోజుల్లో పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్నారు.పార్లమెంట్ సభ్యుడిగా గుడివాడ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నానని ఎంపీ బాలసౌరి పేర్కొన్నారు.గుడివాడ పట్టణంలోని మెయిన్ రోడ్డు నిర్మాణానికి 20 కోట్లతో ప్రతిపాదనలు పంపామని అవి త్వరలో ఆమోదం పొందనున్నట్లు ఎంపీ చెప్పారు. గుడివాడ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఎంపీ బాలసౌరికి ప్రజల తరుపున ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. ఆయన శ్రమ ఫలితంగానే గుడివాడలో అనేక కేంద్ర ప్రాజెక్టులు మంజూర అయినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. త్వరలో



మరిన్ని ప్రాజెక్టులు కార్యరూపం దాలుస్తాయని ఎమ్మెల్యే రాము తెలియజేశారు.ముందుగా ఎంపీ బాల సౌరికి, ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకత్వం ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ పట్టణ మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, నిమ్మగడ్డ సత్యసాయి, యార్లగడ్డ సుధారాణి, జనసేన నాయకులు సాయన రాజేష్, వేమూరి త్రినాథ్, సందు పవన్, పంచకర్ల అమర్, అర్జా మోనాలిసా,ఎన్ హెచ్ డి.ఈ సత్యనారాయణ, ఎ. ఇ.శరత్ చంద్ర, వల్లభనేని కన్స్ట్రక్షన్ ఎండి వల్లభనేని వెంకటేశ్వరరావు, మావ్య సంస్థ ప్రతినిధులు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న ప్రముఖులు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. గురువారం రోజున మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు శ్రీనివాస్ ముదిరాజ్ నూతన గృహ ప్రవేశ వేడుకల కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , బండారు మహేందర్ ముదిరాజ్, తాండ్ర రాంచందర్ గౌడ్ , దోర్నాల రవికుమార్ గౌడ్ లతో కలిసి బండారు శ్రీనివాస్ ముదిరాజ్ మియాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. బండారు శ్రీనివాస్ ముదిరాజ్ దంపతుల కి ఈ సందర్భంగా వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అభివృద్ధి, శాంతి,సమృద్ధిని సూచించే చెట్టు మొక్కను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వంశీ, రత్నాచారి, సతీష్, కామినేని శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకులు బిల్డర్ శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ అమోద దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి :: గోపినగర్ జన చైతన్య ఎస్ సి , ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ అమోద దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. కార్యక్రమంలో పాల్గొన హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ప్రెసిడెంట్ బజారుఘాట్ రమేష్. రాజ్యాంగ అమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని గోపినగర్ జన చైతన్య ఎస్ సి, ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సభ్యులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది సభ్యులు పాల్గొని తమ సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు. రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ నిర్వహించిన ఈ వేడుకలో పాల్గొన్న సభ్యులు, రాజ్యాంగం ప్రతిపాదించే సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి ముఖ్య మూల సూత్రాల విలువలను వివరించారు. సమాజంలో రాజ్యాంగ భావాలను విస్తృతంగా వ్యాప్తి చేయడం అత్యవసరమని వారు అభిప్రాయపడ్డారు. నిర్వాహకులు మాట్లాడుతూ, రాజ్యాంగ విలువల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, అలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడంలో శ్రమించిన సంఘ సభ్యులను నిర్వాహకులు అభినందించారు. ఈ వేడుక నిర్వహణలో కీలక పాత్ర పోషించిన రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గోపినగర్ జన చైతన్య ఎస్ సి, ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ భవిష్యత్తులో మరిన్ని సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టే విధంగా కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## పొట్లవాయిగూడెం గ్రామాన్ని సర్వే చేసి పోలవరం నష్ట పరిహారం ఇవ్వాలి



కూనవరం: నవంబర్27: (నేటి శుభోదయం) : కూనవరం మండలంలోని పొట్లవాయి గూడెం గ్రామాన్ని పోలవరం ముంపు సర్వే నిర్వహించి నష్ట పరిహారం ఇప్పించాలని గ్రామస్థులు చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేశారు. గత 1986, 2006, 2022 లో వచ్చిన గోదావరి వరద తమ గ్రామాన్ని ముంపునకు గురిచేసాయని, ప్రతీ సారి వచ్చే వరదలు కారణంగా గ్రామం చుట్టూ వరద ముంచి వ్యవసాయానికి, కూలీ పనులకు ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులు, భూములు, ఇండ్లు వరద ముంచిన ముంపు జాబితాలో చేర్చకుండా ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తోందని వారు ఆరోపించారు. ఇకనైనా అధికారులు వెంటనే సర్వే చేసి నష్ట పరిహారాన్ని అందించాలని కోరారు. ప్రాజెక్టు అధికారి స్పందిస్తూ రెండవ ఫేజ్ లో పెట్టి సర్వే నిర్వహిస్తామని తెలిపారు

## నిబంధనల ప్రకారం నామినేషన్ల స్వీకరణ

### నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

### కమాన్ పూర్, రామగిరి మండలాల్లో పర్యటన

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని /కమాన్ పూర్/ రామగిరి, నవంబర్ -27, నేటిశుభోదయ: నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్ పూర్,రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. కమాన్ పూర్ మండలం ఎంపిడిఓ కార్యాలయం, జడ్పిహెచ్ఎస్, ఐ.ఈ.ఆర్.సి సెంటర్ , గుండారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం,రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, పన్నూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎం.పీ.పీ.ఎస్. పన్నూరు పాఠశాల ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. కల్వచర్ల ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ధాన్యం కొనుగోలు10 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత






పాఠశాల, ఐ.ఈ.ఆర్.సి సెంటర్ లో అవసరమైన ఫర్నిచర్ ప్రతిపాదన సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ సమయంలో ఏదైనా డాక్యుమెంట్ సబ్మిట్ చేయని పక్షంలో ఆ వివరాలతో కూడిన రసీదు అందించాలని , ఎప్పటి వరకు డాక్యుమెంట్ సబ్మిట్ చేయాలో గడువు రసీదు లో పొందుపర్చాలని కలెక్టర్ తెలిపారు.పన్నూరు గ్రామంలోని నామినేషన్ సెంటర్ పరిశీలించిన కలెక్టర్ ప్రతి నామినేషన్ టి-పోల్ లో నమోదు చేయాలని అన్నారు. నామినేషన్



స్వీకరణ సమయంలో గ్రామం లోని ఓటర్ జాబితాలో పేరు ఉందో లేదో క్రాస్ చెక్ చేసుకోవాలని, అనంతరం ఎం.పీ.పీ.ఎస్ పన్నూరు స్కూల్ ను ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థుల యొక్క హాజరు వివరాలు మరియు స్టాఫ్ వివరాలు తదితర విషయాలపై ఆరా తీశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి ఎంపీడీవో శైలజ రాణి, తహసిల్దార్ సుమన్,కమాన్ పూర్ ఎంపిఓ సౌమ్య, ఏపిఎం పద్మ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట్ మండలంలో సర్పంచ్ నామినేషన్లు వేగం 29 గ్రామాల్లో 24 సర్పంచ్ అభ్యర్థులు పేర్లు నమోదు

కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట్ మండలం పరిధిలోని 29 గ్రామపంచాయతీలకు జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో, నేడు మొత్తం 24 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

సర్పంచ్ పదవికి నేడు దాఖలైన నామినేషన్లు:

1. సుందరాపూరం- 1
2. సంగెం - 3
3. బోదునంపల్లి - 2
4. చింతకుంటపల్లి - 1
5. ఏ-క్లాస్ ఖాన్ పేట్ - 1
6. కేశంపేట్ - 3
7. కోనాయిపల్లి - 1
8. కొండరెడ్డిపల్లి - 2
9. కొత్తపేట్ - 5
10. లేమామిడి - 1
11. మంగళగూడ - 2
12. తూర్పుగడ్డ తండా - 1
13. వేములనర్వ - 1

వార్డు సభ్యుల నామినేషన్లు కూడా కొనసాగుతున్నాయి

విభిన్న గ్రామాల్లో వార్డు సభ్యుల పదవులకు నేడు దాఖలైన నామినేషన్లు ఇలా ఉన్నాయి:

1. భోదునంపల్లి - 2
2. చౌలపల్లి - 1
3. కోనాయిపల్లి - 1
4. కొత్తపేట్ - 2
5. పాపిరెడ్డిగూడ - 1

27వ తేదీ నాటికి నామినేషన్ దాఖలు ప్రక్రియ ఊపందుకుంది. నామినేషన్ల ప్రక్రియ చురుకుగా సాగుతుండగా, గ్రామాల్లో ఎన్నికల వాతావరణం మరింత రంకెలేసింది. అభ్యర్థులు, కార్యకర్తలు మరియు ప్రజలతో గ్రామాలన్నీ సందడిగా మారాయి.

## సంకల్ప్ సమన్వయ కమిటీ సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 27(నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ విభాగాలు,మెడికల్ ఎడ్యుకేషన్,వైద్య విధాన పరిషత్ తో సంకల్ప సమన్వయ కమిటీ సమావేశము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ అధ్యక్షతన డిఎంఅండ్ హెచ్ఓ కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే జాగ్రత్తలు తీసుకోవడంపై మోటివేషన్ చేయడం,సామాజిక ఆరోగ్య కేంద్రము,జిల్లా



ఆసుపత్రి,ఎస్ ఎన్ సి యు,లాంటి కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన చేయాలన్నారు.పీడియాట్రిక్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నియోనేటల్ డెత్ రేటును తగ్గించి జీరో శాతానికి తీసుకురావడం,శ్వాస కోశ వ్యాధులు చిన్నపిల్లల్లో ముందుగా గుర్తించి చికిత్స అందించడం తద్వారా నియోనేటల్ మరణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం లాంటివి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసినప్పుడే సంకల్పం నెరవేరుతుందన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్ ప్రసాద్,నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ లు శివ శంకర్,నిరూపరెడ్డి,కావ్య,సామ్రాట్, శిఖరా,వెంకటేష్, ఎంహెచ్ఎన్పిఓ డాక్టర్ శ్వేత,పిల్లల వైద్య నిపుణులు,వివిధ పీహెచ్సీల వైద్యాధికారులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వరునికి వెండి శూలం బహుకరణ



గుడివాడ, నవంబర్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడివాడ రూరల్ మండలం పర్నాస గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి రాష్ట్ర బీసీ నాయకులు కటారి రామ్ కుమార్ దంపతులు వెండి శూలం బహుకరించారు. సుబ్రహ్మణ్యేశ్వర షష్టిని పురస్కరించుకొని ఆలయంలో రామ్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ముప్పావు కేజీ వెండి తో శూలం తయారు చేయించి భక్తుల సమక్షంలో అర్చకులు చేతుల మీదుగా స్వామి వారికి బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు రామ్ కుమార్ దంపతులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, వడ్లమూడి నరసింహారావు, ఆలయ కమిటీ సభ్యులు గోళ్ళ సుబ్బారావు, గొర్ల శ్రీను, గరికపూడి కుమారస్వామి, గొర్ల నాంచారయ్య, గొర్ల ప్రసాద్, కట్ట సుబ్రహ్మణ్యం, కుంభం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## చట్టబద్ధత దత్తత శ్రేయస్కరం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 27(నేటి శుభోదయ): గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో స్థానిక వంశీ ఇంటర్నేషనల్ హోటల్లో పిల్లల దత్తత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి జిల్లా సంక్షేమ అధికారి ఎస్.కె రసూల్ బి మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని కోరారు.దివ్యాంగుల పిల్లలను దత్తత తీసుకోవడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.జనరల్ పిల్లలతో పాటు స్పెషల్ నీడ్ పిల్లలు కూడా అమ్మానాన్నల ఆవశ్యకత ఉంటుందని,ప్రేమ ఆప్యాయత అవసరమని,వారిని వైకల్యం పేరుతో దూరం పెట్టకూడదని దత్తత తీసుకొని వారి జీవితాలను వెలుగులు నింపాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్యకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో దత్తత ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ సంవత్సరం స్పెషల్ నీడ్ చిల్డ్రన్ అడాప్షన్ అనే థీమ్ ఎంచుకోవడం జరిగిందని తెలిపారు.అనంతరం దత్తత తీసుకున్న తల్లిదండ్రుల యొక్క అనుభవాలు పంచుకోవడం జరిగింది.పిల్లలు లేని ప్రోస్పెక్టివ్ అడాప్ట్ పేరెంట్స్ దత్తత పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిడిపివోలు సౌందర్య,జ్యోతి శిశు గృహ మేనేజర్ అనిత అనిల్ డిసిపియు సిబ్బంది,దత్తత కోరుకునే తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## "సంకల్ప్" కార్యక్రమం నిర్వహణపై సమీక్షా సమావేశం

### శిశు మరణాలు తగ్గించేందుకు అవసరమైన చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ



మంథని/పెద్దపల్లి, నవంబర్-27 నేటి శుభోదయ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వాణిశ్రీ , జిల్లాహాస్పిటల్ సర్వీసెస్ సమన్వయ అధికారి డా. శ్రీధర్ తో కలిసి మాతా-శిశు కేంద్రంలోని పీడియాట్రిక్ వైద్యులతో "సంకల్ప్" కార్యక్రమం నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల వార్డులోని ఇంక్యుబేటర్లు, ఫోటోథెరపీ యూనిట్లు పరిశీలించి, శిశు మరణాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.తదనంతరం బంధంపల్లి, రంగంపల్లి బస్తీ దవాఖానలను సందర్శించారు. దవాఖానల లోని ఓపి రిజిస్ట్రర్లు, అటెండెన్స్ రిజిస్ట్రర్లు తనిఖీ చేసి ఓపి సంఖ్యను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులు పూర్తి కాలపు డోసులతో అందించాలని, సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీడియాట్రిషన్లతో పాటు ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి శ్రీరాములు, వైద్యాధికారి లక్ష్మీ భవాని, క్వాలిటీ మేనేజర్ అనీల్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## మునిసిపల్ కమిషనర్ శ్రీ జి.రఘునాధ రెడ్డి గార్య ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశ మందిరమునంద క్యాప్సి సిటీ బిల్డింగ్ స్కిల్ డెవలప్మెంట్ పై సిబ్బందికి అవగాహన కార్యక్రమం



బాపట్ల పురపాలక సంఘం, బాపట్ల ప్రతినిధి నవంబర్ 27( నేటి శుభోదయ): మునిసిపల్ కమిషనర్ శ్రీ జి.రఘునాధ రెడ్డి గార్య ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశ మందిరమునందు ఈ రోజు క్యాప్సి సిటీ బిల్డింగ్ - స్కిల్ డెవలప్మెంట్ పై సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.సిబ్బందిలో నైపుణ్యాలు, సేవా ప్రమాణాలు, బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ప్రధానంగా ప్రపంచాన్ని కాలుష్య కోరల్లోకి నెట్టివేస్తున్న ప్లాస్టిక్ వాడకం , మానవాళి నిత్య జీవితం లో ప్లాస్టిక్ వాడకం విచ్చలవిడి అవ్వడం వల్ల కాలుష్యం తారాస్థాయికి చేరింది.దీనిని రూప మాపడానికి సింగల్ ప్లాస్టిక్ వాడకాన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా అమలు చేస్తున్నాయి. నిత్య జీవితంలో ప్రతి రోజు ఎక్కువగా ప్రజలు వాటర్ బాటిల్ ద్వారా నీరు సేవించడం జరుగుతుంది.అలా వాటర్ బాటిల్స్ ,శీతల పానీయాల బాటిల్స్ వినియోగం ఎక్కువగ ఉంటుంది. ఆలా ఎక్కువగా ఉపయోగించే ప్లాస్టిక్ బాటిల్స్ వినియోగం తగ్గిస్తూ స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని కమీషనర్ గారు అన్నారు. ఇప్పటికే పట్టణంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ కఠినంగా అమలుచేస్తున్నామని అన్నారు.చాలా వరకు ఈ విషయములో బాపట్ల పురపాలక సంఘం చాలా మేరా విజయం సాధించామని అన్నారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ కార్యాలయం నందు అందరూ స్టీల్ వాటర్ బాటిల్స్ ను మాత్రమే ఉపయోగించాలని ఆదేశించారు. సిబ్బంది అందిరికి కూడాను కమీషనర్ గారు మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందజేశారు . ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు ప్రత్యేకంగా పాల్గొని సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. శుభ్రత నిర్వహణ, వ్యర్థాలు సక్రమంగా సేకరణ, ప్రజా ఆరోగ్య చర్యలు, వార్డుల నందు ఎదుర్కొనే సమస్యలు మరియు వాటి సమర్థవంతమైన పరిష్కారాలపై విస్తృతంగా చర్చించారు . ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ పురపాలక సంఘం తరఫున ప్రజలకు అందించే సేవల నాణ్యతను పెంపొందించడంలో సిబ్బందికి నైపుణ్య శిక్షణ అత్యంత కీలకం. ఇలాంటి శిక్షణల ద్వారా పనితీరు మాత్రమే కాదు, సేవా భావన కూడా మరింత బలపడాలి" అని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న సిబ్బంది తమ బాధ్యతలను మరింత కర్తవ్య పరాయణంగా నిర్వర్తించాలని, పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమవంతు పాత్ర పోషించాలని కమిషనర్ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్ .ఎస్ .అర్.కృష్ణా రెడ్డి,రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్,సానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణా , పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సూర్యలంక రహదారి లోని బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు

### ఆతివేగం వద్దు - నిదానమే హద్దు



బాపట్ల ప్రతినిధి నవంబర్ 27 (నేటి శుభోదయ): బాపట్ల : రోడ్డు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఎంతగానో ఉపయోగపడతాయని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు కోళ్లపూడి కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని సూర్యలంక రోడ్డు పై ఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ హెచ్చరిక బోర్డును ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ వాహన దారులు నిదానంగా ప్రయాణించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బాపట్ల పట్టణం మీదుగా జాతీయ రహదారులు వెళ్లడం ద్వారా సుధీర్ఘ ప్రాంతాల నుంచి అతివేగంగా వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వాటిని నివారించడానికి వాహనదారులలో అవగాహన కల్పించడం కోసం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సభ్యుల సహాయ సహకారాలతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అతివేగం కారణంగా రహదారులపై ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అతివేగ నియంత్రణ కోసం సి సి కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రయాణించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని యువత అతివేగంగా వాహనాలు నడపకుండా అధికారులు తెలిపే సూచనల మేరకు వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు కోడి రెక్క రవి, భీమా కోటేశ్వరరావు, నరాలశెట్టి నాగరాజు,పెద్దమళ్ళు శ్రీకాంత్, తన్నీరు గోపి,కొత్త మల్లికార్జునరావు,చామర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## వీరన్న స్వామి దేవస్థానం కు ఎకరం పొలం..

### ఐదు ఏళ్లు ఇంటి పన్ను చెల్లింపు..

### ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన సర్పంచ్ అభ్యర్థి రావెళ్ల



**నేలకొండపల్లి, నేటి శుభోదయ (నేటి శుభోదయ): గ్రామంలోకి శ్రీ ఎకరం పొలం... ఐదు సంవత్సరాలు ప్రతి ఇంటికి ఇంటి పన్ను .. సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మ్నొదలైంది. నోటిఫికేషన్ రావడంతో సర్పంచ్ ఆశావాహులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మూటాపురం గ్రామంలో ఓ యువ నాయకుడు ఎన్నికల మేనిఫెస్టో సైతం విడుదల చేశారు. తనను గెలిపిస్తే.. 14 హామీలు నెరవేరుస్తానని మేనిఫెస్టో రిలీజ్ చేశారు. తెలంగాణ పల్లెల్లో సర్పంచ్ ఎన్నికల ఫీవర్ మొదలైంది. నోటిఫికేషన్ రావడంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు గ్రామాల్లోనే మకాం వేసి ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు. ఇంకొందరు ఒకడుగు ముందుకేసి మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తచన్నారు.**

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతాం

### పిఆర్టీయు టీఎస్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 30 గంటల నిరాహార దీక్షలో పిఆర్టీయు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉపాధ్యాయ , ఉద్యోగ పెండింగ్ బిల్లులు పెన్షనర్స్ బకాయిలు పెండింగ్ డీఏ లు , పిఆర్సి లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిఆర్టీయు టీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో




ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వద్ద అమరవీరుల స్థూపం వద్ద తలపెట్టిన 30 గంటల నిరాహార దీక్షను రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి , సుంకర బిక్షం గౌడ్ ప్రారంభించారు . ముందుగా తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి దీక్షను మొదలు పెట్టామని ఈ దీక్షకు జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో హాజరై తమ మద్దతును తెలియజేస్తున్నారని ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్టా శేఖర్ రావు , ఆర్ రంగారావు లు పేర్కొన్నారు . దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరములు కావస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి మార్పు రాలేదని , ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర పెద్దలతో పిఆర్టీయు రాష్ట్ర సంఘం , ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి , జేఏసీ నాయకత్వం ఉపాధ్యాయ , ఉద్యోగ పెండింగ్ సమస్యలపై అనేకసార్లు ప్రాతినిధ్యం చేయటం జరిగిందని అన్నారు . నెలకు 700 కోట్లు బకాయిలు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు . రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ






చెంది సంవత్సరం దాటినా కూడా పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించకపోవడం శోచనీయమని ఉపాధ్యాయులు దాచుకున్న జిపిఎఫ్ , టీఎస్ జిఎల్ఐ డబ్బులు , మెడికల్ బిల్లులు కూడా చెల్లించకపోవడం దురదృష్టకరమని , పెండింగ్ డిఏలు , పి ఆర్ సి ఊసే లేకుండా పోయిందని వారు పేర్కొన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో చొరవచూపకపోతే ఖమ్మం జిల్లా శాఖ చేపట్టిన నిరాహార నిరాహార దీక్ష రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి నాంది పలుకుతుందని తెలిపారు . నెలకు 700 కోట్లు చొప్పున కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ బిల్లులు అన్నింటిని రెండు మూడు దఫాల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు . దీక్షా కార్యక్రమానికి పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోత్కూరి మధు , కే వెంకట నరసయ్య , మాజీ జిల్లా అధ్యక్షులు కెవిఎస్ చలపతిరావు , ఏఐఎఫ్టీవో ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్ , మాస పత్రిక ఉప సంపాదకులు కేవీ రమణ , ఎడిటోరియల్ సభ్యులు జీవీ రమణ లు తమ సంఘీభావాన్ని తెలపగా 30 గంటల దీక్షలో జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కట్టా శేఖర్ రావు, ఆర్ రంగారావు , మాజీ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు (వై వి) , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి విజయ్ అమృత్ కుమార్ , ఆర్ బ్రహ్మారెడ్డి , జిల్లా బాధ్యులు టీ రత్నకుమార్ , సిహెచ్ వి రవికుమార్ , జి కిరణ్ కుమార్ , డి వినోద్ కుమార్ , రాష్ట్ర బాధ్యులు డి వెంకటేశ్వరరావు , ఎస్.కె మదార్ , రెబ్బా శ్రీనివాస రావు , టీ హుస్సేన్ , మహిళా బాధ్యురాలు ఎస్.కె చాంద్ బేగం లు పాల్గొన్నారు .

## వీరన్న స్వామి దేవస్థానం కు ఎకరం పొలం..

### ఐదు ఏళ్లు ఇంటి పన్ను చెల్లింపు..

### ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన సర్పంచ్ అభ్యర్థి రావెళ్ల



నేలకొండపల్లి, నేటి శుభోదయ : గ్రామంలోకి శ్రీ ఎకరం పొలం... ఐదు సంవత్సరాలు ప్రతి ఇంటికి ఇంటి పన్ను .. సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మ్మొదలైంది. నోటిఫికేషన్ రావడంతో సర్పంచ్ ఆశావాహులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మూటాపురం గ్రామంలో ఓ యువ నాయకుడు ఎన్నికల మేనిఫెస్టో సైతం విడుదల చేశారు. తనను గెలిపిస్తే.. 14 హామీలు నెరవేరుస్తానని మేనిఫెస్టో రిలీజ్ చేశారు. తెలంగాణ పల్లెల్లో సర్పంచ్ ఎన్నికల ఫీవర్ మొదలైంది. నోటిఫికేషన్ రావడంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు గ్రామాల్లోనే మకాం వేసి ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు. ఇంకొందరు ఒకడుగు ముందుకేసి మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తచన్నారు.

## డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఎంపీలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి

### హాజరైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి

### కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న పలు సమస్యలపై చర్చ

### డోర్నకల్- మిర్యాలగూడ ప్రత్యామ్నాయ రైల్వే లైన్ సహా..

### ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అంశాలను ప్రస్తావించిన రామసహాయం






హైదరాబాద్, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న పలు అంశాలకు సంబంధించి గురువారం సాయంత్రం ప్రజా భవన్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు తెలంగాణ ఎంపీలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి 9వ షెడ్యూల్లో సవరణ కోసం పార్లమెంట్ లో చర్చ తీసుకు రావలసిందిగా, ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రధానిని కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని, పార్లమెంట్ సమావేశాల సందర్భంగా తెలంగాణ ఎంపీలకు అవసరమైన సమాచారాన్ని నిమిషాల్లో అందించేందుకు ఢిల్లీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని, కేంద్రానికి సంబంధించి 12 శాఖలపై.. 47 అంశాలను గుర్తించినట్లు డిప్యూటీ సీఎం వివరించారు.



### ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అంశాలు ప్రస్తావించిన ఎంపీ రామసహాయం

పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్లనున్న డోర్నకల్- మిర్యాలగూడ రైల్వే అలైన్మెంట్ మార్చాలని, ప్రత్యామ్నాయంగా పాపటపల్లి, కురవి, మరిపెడ మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సమీక్ష సమావేశంలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గురుకులాల మంజూరు ప్రక్రియ జాప్యాన్ని పరిష్కరించాలని, ఇంకా.. ఉభయ జిల్లాల్లో జాతీయ రహదారుల సమస్య తీర్చాలని కేంద్ర మంత్రుల దృష్టికి గతంలో తీసుకెళ్లినట్లు వివరించారు.

## తాసీల్దార్ కార్యక్రమంలో సమీక్ష సమావేశం

### తాసీల్దార్ తూము రవీందర్ పటేల్



మంథని/అంతర్గాం, నవంబర్-24 నేటి శుభోదయ : అంతర్గాం తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సందర్భంగా తీసుకోవాల్సిన తగు చర్యలు, జాగ్రత్తల గురించి అంతర్గాం మండల తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ గురువారం పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలకు ఎంపీసీ నియమావళి అమల్లో ఉన్నందున చేపట్టాల్సిన కార్యక్రమాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఉద్యోగుల ప్రవర్తన, క్రమశిక్షణకు సంబంధించిన అంశాలు అలాగే మీటింగ్ ర్యాలీలు నిర్వహించుటకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ ఆస్తులు కార్యాలయాలు కమ్యూనిటీ సంస్థలు అనగా గుడులు , చర్చిలు, మసీదులు వంటివి వ్యక్తిగత ప్రయోజనాలకు వాడకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తాసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తూము రవీందర్, సిడిపిఓ అలేఖ్య పటేల్, నాయబ్ తహసిల్దార్ మల్యాల తిరుపతి , ఎంపీఓ వేణుమాధవ్, గిరధావర్లు శ్రీమాన్, రమేష్, హెచ్ సీ శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత రాహుల్ ది ఐరన్ లెగ్

### ప్రధాని నరేంద్ర మోడీ ది గోల్డెన్ లెగ్

### ప్రధాని మోడీ శ్రీశైల దర్శనం అనంతరం

### బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా ఎన్ డి ఏ స్వీప్ చేసింది

### లాలు ప్రసాద్ యాదవ్, తేజేస్వీ యాదవ్ ల పరిస్థితే వై ఎస్ జగన్ కు పడుతుంది

### శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి



నంద్యాల, నేటి శుభోదయ ::: శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి ఎంత పవర్ ఫుల్లో బీహార్ ఎన్నికలే నిదర్శనం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం దర్శనం అనంతరం బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, ఎన్ డి ఏ స్వీప్ చేసి గతం కంటే ఎక్కువ అసెంబ్లీ స్థానాలు గెలుసుకుందని, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ది ఐరన్ లెగ్ అని, ప్రధాని మోడీ ది గోల్డెన్ లెగ్ అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచన సన్మానం, స్వామి వార్ల తీర్థ ప్రసాదం అందించారు. శ్రీశైల మల్లన్న దర్శనం అనంతరం బైరెడ్డి రాజశేఖరరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం ఎంత పవర్ ఫుల్లో ప్రధాని మోడీ పర్యటన, బీహార్ ఎన్నికల విజయం తెలియజేస్తుందన్నారు. ఇదేమి సంప్రదాయమో గాని పాకిస్తాన్ ఆర్మీ ని రాహుల్ పొగడతారు, ఆపరేషన్ సింధూర్ ను రాహుల్ ప్రశ్నిస్తారు, ఇంతకన్నా దేశ ద్రోహం ఏమైనా ఉందా అని బైరెడ్డి ప్రశ్నించారు.



బీహార్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో గడ్డి కుంభ కోణంకు పాల్పడి జైలుకు వెళ్ళి వచ్చిన లాలు ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజేస్వీ యాదవ్ కు పట్టిన గతే మన రాష్ట్రంలో వైసీపీ అధినేత వై ఎస్ జగన్ కు పడుతుందని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఓట్ల చోరీ అనేది అసమర్థత రాహుల్ తప్పుడు ప్రచారమని బైరెడ్డి అన్నారు. ఎన్నో అక్రమాలకు పాల్పడి అవినీతి, అక్రమ సంపాదన కేసులో జైలుకు వెళ్లి వచ్చిన వైసీపీ నేత జగన్ కు కూడా లాలు ప్రసాద్ యాదవ్ గతి పడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు పరిపాలనలో ఎంతో అనుభవం ఉందని, జగన్ చెడగొట్టిన రాష్ట్రాన్ని బాగుచేస్తున్న సీఎం చంద్రబాబుకు శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దీవెనలు ఉన్నాయని బైరెడ్డి అన్నారు.

## పోటీ చేసి గెలవగల నాయకులకి పార్టీ పదవులు ఇవ్వాలి




మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 27(నేటి శుభోదయ): పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి లో మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి మరియు అల్ డ్రైవర్ వెల్ఫేర్ యూనియన్ అధ్యక్షుడు మాచర్ల నియోజకవర్గంమైలా శ్రీనివాస్ మీడియా తో మాట్లాడుతూ బలంగా ఉన్న చోట్ల కనీసం పోటీ చేసి గెలవగల సత్తా ఉన్న నాయకులకి పార్టీ పదవులు ఇవ్వాలి గానీ కనీసం పోటీకి ముందుకు రానివారికి ఏకంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు, జిల్లా ఇంచార్జ్ మరియు మండల అధ్యక్షులు,నామినేట్ పదవులు ఇస్తే ఎలా కనీసం పార్టీ కష్ట కాలంలో నిలిచి క్యాడర్ నిర్మాణం జరుగుతుందో లేదో అన్న అనుమానం నిజం చేయడానికి అన్నట్లు ఉన్నది.2024 లో ఎంతమంది జిల్లా అధ్యక్షులు ప్రజల్లో తిరిగినారు, లేదు కదా కనీసం 2029 లో అన్న ఎంత మంది పోటీకి గ్రౌండ్ లెవెల్ వర్క్ చేసుకుంటున్నారో కూడా ఎక్కడ తెలియదు. ఇప్పుడు ఉన్న జిల్లా ఇంచార్జ్, జిల్లా అధ్యక్షులు మరియు మండల అధ్యక్షులు గ్రౌండ్ లెవెల్ వర్క్ చేసి పార్టీ క్యాడర్ టచ్లో ఉన్న వారు ఒక్కరు కూడా లేరు అనుకుంట అసలు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంటే పార్టీకి గుండెకాయ లాంటి వాడు కనీసం కొన్ని జిల్లాలో పార్టీ బలంగా ఉన్న టీడీపీ నాయకులు దగ్గర చిల్లర ఆడుకోవడానికి మాత్రమే రాజకీయం చేస్తున్నారని పార్టీ క్యాడర్ తలలు పట్టుకున్న పార్టీ పెద్దలకి ఎందుకు అర్థం కావడం లేదు, నేను ఏది చెప్పిన పార్టీ మంచి గురించి ఆలోచించి రేపటి పార్టీ భవిష్యత్ ఆలోచించి మాత్రమే నేను మాట్లాడుతున్నాను అని అన్నారు

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 34 మందికి రూ:3,35,000/- జరిమాన




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 27(నేటి శుభోదయ): నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.యస్., ఆదేశాను సారంగా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాదారులు మద్యం త్రాగి వాహనాలు నడుపడం వలన 34 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్లు,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి,వారిని తేది 27-11-2025 నాడు జిల్లా మార్నింగ్ కోర్టులో హాజరు పర్చగా వారికి నూర్జహాన్ బేగం స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు,ఆర్మూర్,బోధన్ మేజిస్ట్రేట్లు శిక్షలు విధించడం జరిగింది.

**34 మందికి 3,35,000/- జరిమానా విధించడం జరిగింది.**

గమనిక:ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు,వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను సక్రమముగా ఉంచుకోవలెను అని సిపి పి.సాయి చైతన్య తెలిపారు.

## పవిత్ర స్థలం పక్కనే వైన్ షాప్ పర్మిషన్ ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పరాకాష్ట

### వైన్ షాప్ ఏర్పాటు ను విరమించుకోవాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: హిందువులు దసరా ఉత్సవాలను జరుపుకునే జమ్మిబండ ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు చేయడం హేయమైన చర్యని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం నగరం నడిబొడ్డున ఉన్న జమ్మిబండకు ఆ ప్రాంతానికి వేల సంవత్సరాల నుండి చారిత్రాత్మకమైన చరిత్ర ఉందని ప్రతి సంవత్సరం దసరా నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే జమ్మి బండ ప్రక్కనున్న స్థలంలో వైన్ షాపుకు పర్మిషన్ ఇవ్వడం ఎక్సైజ్ పనితీరుకు అద్దం పడుతుందన్నారు. ఈ వైన్ షాప్ ఏర్పాటుకు అధికార పార్టీ అండగా ఉందని, తాము అధికారంలో ఉంటే ఏమైనా చేయొచ్చని ధీమాతో కాంగ్రెస్ నేతలు వ్యవహరించటం కాంగ్రెస్ ప్రభుత్వానికి పరాకాష్టగా పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల వారు విజయదశమి రోజున జమ్మి బండకు చేరుకొని అక్కడ కొలువైన స్వామిని పూజించి జమ్మి చెట్టుకు పూజలు చేయడం పాల పిట్టను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందనీ, అక్కడ కొలువైన స్వామిని వేలాది మంది భక్తులు దర్శనం చేసుకుంటారని అటువంటి పుణ్యస్థలంగా పేర్కొంటున్న స్థలం పక్కనే వైన్ షాప్ ఏర్పాటు చేయటం హిందువులను వారి మనోభావాలను కించపరచడమేనని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు చిన్నవారి నుండి పెద్దవారి వరకు భక్తి భావనతో నింపుతున్న హిందువుల పవిత్ర స్థలమైన లక్ష్మీనరసింహా స్వామివారి జమ్మిబండనే అనుకొని వైన్ షాప్ ఏర్పాటుచేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం పాఠశాలలు, కళాశాలలు, ప్రార్థనాస్థలాలకి దగ్గరలో మద్యం షాపులు ఏర్పాటు చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ అధికార పార్టీ అండదండలతో ఖమ్మం నగరానికే ఎంతో ప్రాశస్త్యం గల హిందువుల పవిత్రస్థలమైన జమ్మి బండను ఆనుకొని వైన్ షాప్ కు పర్మిషన్ ఇవ్వడం పట్ల స్థానిక ప్రజలనుండి, భక్తులనుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతున్న వైన్ షాప్ ఏర్పాటుకు ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారని ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. ఇది ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు అధికం

### బిఆర్ఎస్,బీజేపీ గ్రామ శాఖ నాయకులకు కండువాకప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 27(నేటి శుభోదయ): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్,బీజేపీ గ్రామ శాఖ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు.గురువారం నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో సిరికొండ మండలం చిన్న వాల్గోట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణేష్ సహా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారి వెంట మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్,సంతోష్,చిన్న గణేష్,దాసు,వీడీసీ చైర్మన్ గంగారెడ్డి,భాస్కర్ రెడ్డి,రాజారెడ్డి,రమణ గౌడ్,బొర్రయ్య,గంగారెడ్డి,ఒగ్గెరి స్వామి,హరిదాస్ తదితరులు కాంగ్రెస్ కండువా ధరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ“కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.పార్టీలో చేరిన నాయకులు గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతం చేయాలి” అన్నారు.స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.అలాగే గడ్కోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగారెడ్డి,మండల ఎసి సెల్ అధ్యక్షుడు సంద్ర శంకర్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారి వెంట జ్ఞానేందర్,భరత్,రఘు,అజయ్,రంజిత్ లు చేరికయ్యారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి,సిరికొండమండల అధ్యక్షుడు రవి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రన్న,గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 27 : షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నేటికీ పదవ (10) వ రోజు నిర్విరామంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం దాత చటాన్ పల్లి వాస్తవ్యులు మేఘన-రాఘవేందర్ గౌడ్ దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాల అనంతరం ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి అన్నదాత కుటుంబసభ్యులు ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్ దంపతులు,శ్రీ రాములు గౌడ్,అశ్విని గౌడ్, జంగమ్మ, అలివేలు,మణిదీప్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,మరియు శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిర కమిటీ సభ్యులు అలాగే శివమారుతీ అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములతో శ్రీను స్వామి (సిటీ కేబుల్), జయవర్ధన్ రెడ్డి స్వామి,అంబటి చంద్ర శేఖర్ స్వామి,పిల్లి శేఖర్ స్వామి, మండవ మురళీధర్ స్వామి,సత్యనారాయణ, గడ్డమిది జంగయ్య, పాండు తదితర అయ్యప్ప భక్తులు,స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## స్కూల్ లైఫ్ సినిమా ఆదరించండి : హీరో పులివెందుల మహేష్



యాడికి నవంబర్ 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బందారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): చలనచిత్ర రంగం మీద అభిమానంతో , సినీ కళామతల్లిని నమ్ముకుని వెండితెరకు పరిచయం అవుతూ నిర్మించిన స్కూల్ లైఫ్ సినిమాను ఆదరించాలని ప్రజలను సినీ హీరో మహేష్ కోరారు. 28వ తేదీ స్కూల్ లైఫ్ సినిమా విడుదల సందర్భంగా యాడికి లోని శ్రీ లక్ష్మీ ప్రియ థియేటర్లో విడుదల చేస్తున్న సందర్భంగా సినీ హీరో మహేష్ యాడికి పట్టణానికి విచ్చేసి సినిమా ప్రమోషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఈ సినిమా వల్ల 175 మంది కొత్త నటీనటులను సినిమా ఇండస్ట్రీకి పరిచయం చేయడం జరుగుతుందని వారంతా ఈ సినిమా వల్ల గుర్తింపు పొంది మునుముందు ఎంతో ఎత్తుకు ఎదుగుతారని ఆకాంక్షించారు. ఒక రాయలసీమ బిడ్డగా నేను తీసిన ఈ సినిమాను మన రాయలసీమ వాసులంతా ఆదరించి సినిమాను పెద్ద సక్సెస్ చేయాలని కోరారు. ఈ సినిమాను తాను ముందే చూడడం జరిగిందని చాలా బాగా వచ్చింది కాబట్టి పెద్ద సక్సెస్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. తప్పకుండా సినిమా అభిమానులు ప్రజలు మా చిత్రాన్ని చూసి ఆనందించి పెద్ద సక్సెస్ అయ్యేలాగా చూడాలని తెలిపారు. ఈ సినిమా విజయోత్సవ సంబరంలో మళ్లీ యాడికి కి వచ్చి ఇదే థియేటర్లో మీ అందరిని మళ్లీ పలకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాడికి థియేటర్ యాజమాన్యం వారు పాల్గొన్నారు..

# పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: నవంబర్ 27(నేటి శుభోదయ): రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 లో భాగంగా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ లను నేడు నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బినోల గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రంను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్., పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నామినేషన్ స్వీకరణ కేంద్రంను పరిశీలించి,నామినేషన్ ప్రక్రియ గురించి తెలుసుకొని,పోలీస్ సిబ్బందికి నామినేషన్ సెంటర్ దగ్గరలో100మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో నవీపేట్ ఎస్సైలు తిరుపతి,యాదగిరి గౌడ్,ప్రొసీడింగ్ ఆఫీసర్ కె.అనిత,సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యుత్ తీగాలు తగలడం తో లారీ దగ్ధం

## ఎగసిపడిన మంటలు - తృటిలో తప్పిన పెను ప్రమాదం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 27 : రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం కొడిచర్ల గ్రామ శివారులో గడ్డి లోడుతో వెళ్తున్న లారీకి విద్యుత్ తీగలు తగలడంతో మంటలు అంటుకున్నాయి గ్రామం నుంచి మహేశ్వరం మండలం నాగారం గ్రామానికి పశుగ్రాసం కోసం గడ్డివామును లారీలో తరలిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది విద్యుత్ తీగలు వాహనానికి తగిలేలా కిందికి ఉండడానికి గమనించకుండా ముందుకెళ్లిన లారీ డ్రైవర్ మంటలు అంటుకోగానే లారీని పక్కన ఉన్న పంట పొలాల్లోకి తీసుకువెళ్లాడు పరిస్థితి చేయి దాటి పోతుండడంతో లారీని మళ్లీ రోడ్డు ఎక్కించి ఓఫామహౌస్ వద్దకు తీసుకెళ్లి నీళ్లతో మంటలు ఆర్పి ప్రయత్నం చేశాడు ఈ సంఘటనలో లారీ వెనుక భాగం కాలిపోయింది కాలిపోతున్న గడ్డి రహదారి వెంట పడిపోవడంతో ప్రయాణికులు రాకపోకలు ఇబ్బందిగా మారింది కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్న కొత్తూరు పోలీసులు

# కొత్తూరు మండలంలో తొలిరోజు నామినేషన్ సందడి







కొత్తూరు మండలంలోని పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజు నామమాత్రంగా సాగింది ఉదయం 10:30 ప్రారంభమైన ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు మండల పరిషత్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం తొలిరోజు మొత్తం 11 సర్పంచ్ల స్థానాలకు 22 వార్డ్ నెంబర్లకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. మల్లపురం సర్పంచ్ అభ్యర్థి చిట్టెడి నరసింహారెడ్డి, గూడూరు సర్పంచ్ అభ్యర్థులు పెండ్లి మడుగు రాజు గౌడ్ ఉప్పల దయానంద్ గుప్తా మక్తగూడెం అభ్యర్థులు బోకుల శ్రీరాములు వడ్డే శేఖర్ మాలాపూర్ తండా అభ్యర్థిగా ఆంగోతు మీనాక్షి దశరథ్ నాయక్ పట్లవత్ రాధా లక్ష్మణ్ నాయక్, పెంజర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎర్రోళ్ల జగన్ శేరి గూడ భద్రయ్యపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సుమిత్ర మల్లారెడ్డి, మరియు ఎమ్మెస్ యాదమ్మ కొత్తూరు మండలంలో వివిధ గ్రామాలలో పలువురు సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేశారు దాంతోపాటు వార్డ్ నెంబర్ కూడా నామినేషన్ వేయడం జరిగింది అని మండల పరిషత్ అధికారులు వెల్లడించారు




# సేవ రంగంలో డాక్టరేట్ పొందిన కొల్లా దీప్తి




నేటి శుభోదయ గంపలగూడెం,ఎన్టీఆర్ జిల్లా:: ఎన్టీఆర్ జిల్లా తి గంపలగూడెం మండలం గంపలగూడెం గ్రామానికి చెందిన కొల్ల దీప్తి కుటుంబ సభ్యుల సహకారంతో నాగేశ్వరరావు సేవ ఫౌండేషన్ స్థాపించి ఫౌండర్ గా ఆమె చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను గుర్తించి మొట్ట మొదటి సారిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ వారు ఆధ్యాత్మిక సేవా పురస్కార్ అవార్డు మరియు మదర్ సర్వీస్ సొసైటీ వారు డాక్టర్ ఎన్టీఆర్ సేవా పురస్కార్ అవార్డు ,మహాత్మా గాంధీ అవార్డు ,మరియు ఆసియన్ బుక్ రికార్డు అవార్డులు అందజేశారు . నవ సమాజ నిర్మాణం కోసం ఆమె చేస్తున్న స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న దీప్తి సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు ఎన్టీఆర్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించారు. నియామక పత్రం అందుకొన్న నాటి నుంచి వినూత్న కార్యక్రమంల తో, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు గురుపూజోత్సవాలు రాష్ట్ర నాయకుల సూచనల మేరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్న దీప్తి సేవా కార్యక్రమాలను గుర్తించి హైదరాబాద్ త్యాగరాజ గానసభ వేదిక నందు న్యూ ఇంటర్నేషనల్ హోప్ టెక్నాలజికల్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి చేతుల మీదుగా దీప్తి కి డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టరేట్ అందుకున్న దీప్తి ని అభినందిస్తూ కోన శ్రీనివాసరావు, గో%శీ%ట్ల రామ్మోహన్ రావు మ, వెంట్రప్రగడ వీరాంజనేయులు,బొడ్డు మురళి, ఐవిఎఫ్ రాష్ట్ర ప్రతినిధులు,కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు అందరూ అభినందనలు తెలిపారు

# సూర్య దినపత్రిక జర్నలిస్ట్ సతీమణి వనిత రమణయ్య గౌడ్ సర్పంచ్ కు నామినేషన్




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 27: కేశంపేట మండల కేంద్రంలో కేశంపేట సర్పంచ్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేసిన గంద్రతి వనిత రమణయ్య గౌడ్.. సుదీర్ఘకాలంగా జర్నలిస్టుగా పనిచేస్తూ సూర్య దినపత్రికలో కేశంపేట మండలంలో విధులు నిర్వహిస్తున్న రమణ గౌడ్ కు గ్రామంలోని సమస్యల పట్ల, ప్రజా అవసరాలు, సౌకర్యాలపై మంచి అవగాహన ఉంది. కేశంపేట గ్రామ ప్రజలకు తమ వంతుగా సేవ సేవ చేయాలనే భావంతో , మంచి ఆలోచనతో కేశంపేట గ్రామ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తన సతీమణి వనితరమణయ్య గౌడ్ ను బరిలో దింపారు. జర్నలిస్టుల తరపున వారికి ఆల్ ది బెస్ట్ చెబుతూ విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాం.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి తుమ్మల లేఖ

### ఖమ్మం- అశ్వారావుపేట రోడ్డును వన్ టైం ఇంప్రూవ్మెంట్ (రెన్యువల్) చేయండి

### కొణిజర్ల, కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట జంక్షన్ లను మరియు గ్రామాల పరిధులను ఆధునికరించండి

### 4 లైన్లు రహదారి, డివైడర్, సెంట్రల్ లైటింగ్, డ్రైన్లు మెరుగుపరచాలి

### రిజనల్ ఆఫీసర్ ఎం కృష్ణ ప్రసాద్ కు సైతం లేఖ రాసిన మంత్రి

### సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి గడ్కరీ, రిజనల్ ఆఫీసర్

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర రహదారి రవాణా అండ్ హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. అనంతరం కేంద్రమంత్రి తో ఫోన్లో మాట్లాడిన ఆయన ఖమ్మం%-%అశ్వారావుపేట జాతీయ రహదారిపై అత్యవసరంగా వన్ టైం ఇంప్రూవ్మెంట్ (రెన్యువల్) పనులు తక్షణమే చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. ఇప్పటికే ఈ రహదారి నాలుగు లైన్లుగా విస్తరించేందుకు డిపిఆర్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ పనులు ప్రారంభం కావాలంటే సంవత్సరం సమయం పడుతుందని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉందని ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి లేఖలో ప్రస్తావించారు. అంతరాష్ట్ర ప్రాధాన్యం కలిగిన ఖమ్మం%-%అశ్వారావుపేట రహదారి జాతీయ రహదారి 365 బిబి లో భాగమై, రాబోయే ఎన్ హెచ్ -365 బిజి గ్రీన్‌ఫీల్డ్ హైవే మార్గంలోనూ ఉండటంతో ఈ మార్గానికి వ్యూహాత్మక ప్రాధాన్యం పెరిగిందని మంత్రి తుమ్మల చెప్పారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ, వైజాగ్ పోర్టులకు వెళ్లే వాహనాలు, హైదరాబాద్ నుండి ఆంధ్రకు వెళ్లే వాహనాలు కూడా అధికంగా ఈ రహదారినే వినియోగిస్తున్నట్టు తెలిపారు. అయితే ప్రస్తుత రహదారి తీవ్రంగా దెబ్బతినడం, గుంతల వల్ల ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ రోడ్డుకు పునరుద్ధరణ పనులు చేయడం అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు.



### ప్రస్తుత పరిస్థితి అత్యవసర దశలో

రహదారిని ఫోర్ లైన్ గా విస్తరించేందుకు డిపిఆర్ సిద్ధం చేసే పనులు ప్రారంభమైనప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా డి పిఆర్ సిద్ధం చేయడానికి మరింత సమయం పడుతుందని మంత్రి తుమ్మల లేఖలో స్పష్టం చేశారు. భారీ ట్రాఫిక్, నిరంతర ప్యాచ్‌వర్క్, నాసిరకం ఉపరితలం కారణంగా ఎన్ హెచ్ ఏఐ చేసిన మరమ్మత్తులు కూడా ఎక్కువకాలం నిలవడం లేదని మంత్రి తెలిపారు. దీనివల్ల ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

### 4 లేన్ల రోడ్డు పూర్తి కావడానికి సమయం

4 లేన్ల రోడ్డు ప్రాజెక్టులు పూర్తికావడానికి సమయం పట్టే అవకాశం ఉన్నందున, ప్రస్తుత ఎన్ హెచ్ %-%365 బి బి పై వన్ టైం ఇంప్రూవ్మెంట్ చేపట్టడం తప్పనిసరి అని మంత్రి తుమ్మల లేఖలో స్పష్టం చేశారు. ఈ రహదారిపై ఎన్ హెచ్ ఏఐ పనులు చేపట్టే సమయంలో ప్రస్తుత ఉపరితలం బలోపేతం చేసి, సౌకర్యవంతంగా మార్చాలని కోరారు.

### జగ్గయ్యపేట- కొత్తగూడెం వయా వైరా జాతీయ రహదారి మంజూరు కొరకు

జగ్గయ్యపేట-కొత్తగూడెం వయా వైరా జాతీయ రహదారిని మంజూరు చేయాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారి 65 మీద ఉన్న జగ్గయ్యపేట నుండి జాతీయ రహదారి 30 మీద ఉన్న కొత్తగూడెం వరకు కొత్త జాతీయ రహదారి ఆమోదం లభిస్తే రెండు ప్రధాన జాతీయ రహదారులు అనుసంధానం కావడంతో పాటు తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు. జగ్గయ్యపేట నుండి బోనకల్, వైరా, తల్లాడ మీదుగా కొత్తగూడెం వరకు ఈ రహదారిని మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఈ మార్గం రాష్ట్ర రహదారిగా ఉన్నదని, దీనిని జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేసినట్లయితే భద్రాచలం దర్శనార్థం వచ్చే భక్తులకు కూడా మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించవచ్చని మంత్రి తెలిపారు. అంతేకాకుండా, ఈ రహదారి అభివృద్ధి ద్వారా ప్రధాన పరిశ్రమల క్లస్టర్ల మధ్య కనెక్టివిటీ మెరుగుపడటంతో జగ్గయ్యపేట సిమెంట్ పరిశ్రమలు, అలాగే కొత్తగూడెం, పాల్వంచ, అశ్వపురం, మణుగూరు ప్రాంతాల్లోని పరిశ్రమలకు రవాణా సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### కొణిజర్ల ,కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట జంక్షన్ల, మున్సిపాలిటీ, గ్రామాల పరిధి అభివృద్ధి

కొణిజర్ల ,కల్లూరు మున్సిపాలిటీ,పెనుబల్లి, దమ్మపేట (మండలపల్లి) జంక్షన్లలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున వాటిని ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని మంత్రి గడ్కరిని కోరారు. అలాగే ఈ ప్రాంతాల్లో కొత్తగా నాలుగు వరుసల రహదారి,సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి ఏర్పాట్లు అత్యవసరమని, కాబట్టి వీటిని వెంటనే మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ఇదే అంశంపై మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ హైవే ల రిజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్‌కూ వేరుగా లేఖ రాసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

### ప్రజల భద్రత-జిల్లా కనెక్టివిటీ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి

ప్రమాదాల నియంత్రణ, రాకపోకల సౌలభ్యం, ఖమ్మం జిల్లాకు నిరంతర రహదారి అనుసంధానానికి ఈ పనులు అత్యంత కీలకమన్న మంత్రి తుమ్మల, అవసరమైన అనుమతులు, నిధులు వెంటనే మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. దీనికి స్పందించిన కేంద్రమంత్రి తక్షణమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎన్నికలు నిష్పాక్షపాతంగా నిర్వహణ ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ బాధ్యత

### గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన : పోలీస్ కమీషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 27(నేటి శుభోదయ): గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత



వాతావరణంలో,నిర్వహణా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేందుకు పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్., జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లా పోలీస్ అధికారులు,ఎస్ హెచ్ ఓ లతో సెట్ కాన్ఫరెన్స్ లో పాల్గొని,ఎన్నికల భద్రత,శాంతి భద్రతా చర్యలు,పర్యవేక్షణకు సంబంధించిన సూచనలు,సలహాలు పోలీస్ కమీషనర్ అధికారులకు తెలియజేశారు.




### ఈ సందర్బంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ:

1) రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. 2) జిల్లాలో ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని,ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా డబ్బు,మద్యం లేదా ఇతర పదార్థాలు రాకుండా చెక్‌పోస్టుల వద్ద ఇతర శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. 3) విజిబుల్ పోలిసింగ్,నాకబందీలు, ఆకస్మిక తనిఖీలు నిరంతరం జరగాలని తెలిపారు.ఎస్.హెచ్.ఓలు,వీ.పీ.వోలు ప్రతి గ్రామాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించడంతో పాటు గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

4) సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని అన్నారు. 5) సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, ఇతరుల భావోద్వేగాలను దెబ్బతీసే విధమైన చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. 6) ప్రతీ సిబ్బంది ముందస్తు సమాచారం సేకరించాలని,అట్టి సమాచారం ఎప్పటి కప్పుడు తమ పై అధికారులకు తెలియజేయలని అన్నారు. 7) లాడ్జీలు,గెస్ట్ హౌసులు,కమ్యూనిటీ హాళ్లు,ఫంక్షన్ హాళ్లలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ,అనుమానితుల కదలికలను పర్యవేక్షించాలన్నారు. 8) ఎన్నికలకు సంబంధించిన అంశాల్లో,రాజకీయ కార్యకలాపాల్లో పోలీస్ సిబ్బంది ఎలాంటి ప్రమేయం ఉండకూడదని హెచ్చరించారు.విధుల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన చోటుచేసుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. 9) గత ఎన్నికల్లో వివాదాస్పద కేసుల్లో,అలాగే ఇతర కేసుల్లో నమోదైన రౌడీషీటర్లను బైండోవర్ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు.నేటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ ప్రక్రియ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 10) నామినేషన్ సమయంలో అనవసర గుమికూడేలా అనుమతించకూడదని,వాహనాలు,అనుచరుల సంఖ్య నియమాల పరిధిలో ఉండేలా చూసుకోవాలని,కేంద్రంలోపల బయట సీసీటీవీ పర్యవేక్షణ తప్పనిసరి చేయాలని స్పష్టం చేశారు.అభ్యర్థుల మధ్య ఘర్షణలు,వాగ్వాదాలు రాకుండా పోలీసులు ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సెట్ కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమీషనర్ తో పాటు అదనపు డి.సి.పి బస్వా రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ రమేష్,ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ వీరయ్య,ఐటీ కోర్ సిబ్బంది,సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కొత్తూర్ మున్సిపాలిటీలో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

### గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 27 : ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని,గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని 2వ వార్డ్ మంగలి సునీత,10వ వార్డ్ కోట భవాని,12వ వార్డు పాశం పార్వతమ్మ నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇండ్లగృహప్రవేశానికి గురువారం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శంకరన్న సహకారంతో గృహ నిర్మాణం



చేసుకున్న కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ..గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఆరు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేశామని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ళ సురేందర్, ఇందురి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ జగన్,గోవింద్ నాయక్,తుప్పర రమేష్,చిలకమారి నరసింహ, ఎమ్మె సత్తయ్య,మణియ్య,మేకల రవీందర్ యాదవ్,రాజా శేఖర్ రెడ్డి,తుప్పర బాలరాజు,జనిగ శివ,పెంటయ్య యాదవ్, కసిగని అనిల్,కూన శివ కుమార్ గౌడ్, రాములు గౌడ్,కోస్గి దశరథ్,పాశం కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ శంకర్ గౌడ్,నరసింహ గౌడ్,ఆంజనేయులు గౌడ్,చింత సాయి తేజేశ్వర్,ప్రకాశ్,గాలిగని ప్రవీణ్,రాజేందర్,మహిపాల్, కోస్గి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కోడ్,బెల్ట్ షాపులు బంద్ చెయ్యాలి

### ప్రోహిబిషన్, ఎక్సైజ్, ఇన్స్పెక్టర్ భోత్యానాథ్ చౌహాన్




**(నేటి శుభోదయ):** ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్,అమన్గల్ పరిధిలో ఉన్న అమంగల్ ,కడ్తల్, తలకొండపల్లి, మాడుగుల మండలాలలో తేదీ : 25 /11/2025 నుండి గ్రామపంచాయతీ ఎలక్షన్ కోడ్ అమల్లో వచ్చింది.అందువలన గ్రామాలలో బెల్ట్ షాపులు బంద్ చేయాలని ప్రోహిబిషన్, ఎక్సైజ్, ఇన్స్పెక్టర్ భోత్యానాథ్ చౌహాన్ తెలిపారు.వారు మాట్లాడుతూ ఎలాంటి పర్మిషన్ లేకుండా ఫామ్ హౌస్లలో, ఫంక్షన్ హాల్లో లిక్కర్ పార్టీలు ఏది జరపరాదు.ఒకవేళ అలాంటివి ఏమన్నా ఉంటే అని డిపార్ట్మెంట్ నుంచి పర్మిషన్ తీసుకున్న తర్వాత మాత్రమే అనుమతించాలి.సారాయి బెల్లం మరియు పట్టిక చేసే సప్లై చేసే అందరిని బైండోవర్ చేయడం జరుగుతుంది.వివిధ పాత కేసుల్లో ఉన్న వాళ్లందరినీ కూడా బైండోవర్ చేయడం జరుగుతుంది.సారాయి బెల్లం మరియు (పటిక ) నిల్వ ఉంచుకున్నా సేల్ చేసిన సప్లై చేసిన అందరి పైనా చట్టారీత్యా చర్య తీసుకుంటామని తెలిపారు.

# నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలి

### కేశంపేట మండలంలో పర్యటించిన ఏసిపి.లక్ష్మీనారాయణ



**కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): నామినేషన్ల స్వీకరణకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చూసుకోవాలని స్తానిక పోలీస్ అధికారులను సూచించారు షాద్ నగర్ఏసిపి.లక్ష్మీనారాయణ..సాధారణ ఎన్నికలలో భాగంగా గురువారం నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ ను గురువారం ఎంపీడీఓ.రవించంద్ర కుమార్ రెడ్డితో కలసి ఏసిపి ఎస్.లక్ష్మీనారాయణ పరిశీలించారు.నామినేషన్ల స్వీకరణకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ ఏసీపీ వెంట కేశంపేట సిఐ నరహరి,ఎంపీఓ.,కిష్టయ్య ఉన్నారు...**

## ఫరూక్ నగర్ మండలంలో మొదటి రోజు నామినేషన్ల వివరాలు ఇవే

### నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన షాద్ నగర్ ఆర్డిఓ ఎన్ఆర్ సరిత, ఎంపీడీవో బన్సీలాల్



షాద్నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 27: షాద్ నగర్ నియోజకవర్గ ఫరుక్ నగర్ మండలంలో గురువారం మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ పర్వంలో సర్పంచ్ పదవి కోసం ఆ గ్రామాలకు సంబంధించిన అభ్యర్థులు 34 మంది నామినేషన్లు వేశారు. అదేవిధంగా 19 మంది వార్డు సభ్యుల పదవి కోసం నామినేషన్లు వేశారు. ఆయా నామినేషన్ల క్లస్టర్ల పరిధిలో జరిగిన నామినేషన్ల కార్యక్రమాలను షాద్ నగర్ ఆర్డీవో ఎన్ ఆర్ సరిత, ఫరూక్ నగర్ ఎంపీడీవో బన్సీలాల్, షాద్ నగర్ ఎస్సై తదితర సిబ్బంది ప్రక్రియను పర్యవేక్షించారు. మొగలిగిద్ద క్లస్టర్ ను అధికారులు పరిశీలించారు. అయా గ్రామ పంచాయతీల వారిగా నామినేషన్లు స్వీకరించిన వాటిలో అన్నారం క్లస్టర్ 2, భీమారం క్లస్టర్ 5, బూర్గుల క్లస్టర్ 2, చెవులపల్లి క్లస్టర్ 3, ఎలుకట క్లస్టర్ 4, కిషన్ నగర్ క్లస్టర్ 2, గంట్లవెల్లి క్లస్టర్ 5, మొగిలిగిద్ద క్లస్టర్ 4, కమ్మదనం క్లస్టర్ 3, వెలిజర్ల క్లస్టర్ 2, చించోడు క్లస్టర్ 2 చొప్పున మొత్తం 34 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు. ఇక వార్డు సభ్యుల విషయానికి వస్తే అన్నారంలో ఒక వార్డుకు, ఉపరిగడ్డ గ్రామ పంచాయతీలో ఆరు వార్డులకు, కంది వనంలో మూడు వార్డులకు, రాసు మల్ల గూడలో ఒక వార్డు, కిషన్ నగర్ గ్రామంలో రెండు వార్డులు, మొగిలిగిద్ద లో మూడు వార్డులు, కమ్మదనం లో ఒక వార్డు, వెంకన్నగూడలో తండాలో ఒక వార్డు మండలంలో మొత్తం 19 వార్డులకు నామినేషన్లు వేయడం జరిగిందని అధికారి బన్సీలాల్ తెలిపారు.



## ఎస్ జి ఎఫ్ అండర్ 17 పోటీలకు ఎన్నికైన జ్యోతి విద్యాలయ హై స్కూల్ విద్యార్థి కి అభినందనలు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: ఈ నెల 25 నుండి 27 వరకు కరీంనగర్‌లో జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ అండర్-17 బాలుర రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చినందుకు 9 వ తరగతి ఎఫ్ సెక్షన్ కు చెందిన చరణ్‌కు హృదయపూర్వక అభినందనలు.తెలుపుతున్నట్లు జ్యోతి విద్యాలయ హై స్కూల్ కరస్పాండెంట్, ఫాదర్ అంబ్రోస్ బెక్, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి, టీచర్లు కోచ్ తెలిపారు. ఈ పోటీల్లో 10 జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొనడంతో మెదక్ జిల్లాకు 3వ స్థానం సాధించడం ప్రశంసనీయమైన విజయమని కొనియాడారు. అంకితభావం, క్రమశిక్షణ మరియు పోటీ స్ఫూర్తి అని ప్రాబబుల్స్ క్యాంప్‌కు అర్హత సాధించిన అవకాశాన్ని కల్పించాయనీ,.ఇది మా పాఠశాల , క్రీడా విభాగానికి గర్వకారణమన్నారు. జట్టు ఈ మైలురాయిని చేరుకోవడానికి సహాయపడిన అద్భుతమైన మార్గదర్శకత్వం, సాంకేతిక మద్దతు, ప్రేరణ కోసం మెదక్ జిల్లా కోచ్ వేణుగోపాల్ కు ప్రత్యేకప్రశంసలు అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## ఘనంగా రాజ్యాంగ అమోద దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి : గోపినగర్ జన చైతన్య ఎస్ సి , ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ అమోద దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. కార్యక్రమంలో పాల్గొన హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ప్రెసిడెంట్ బజారుఘాట్ రమేష్. రాజ్యాంగ అమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని గోపినగర్ జన చైతన్య ఎస్ సి, ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సభ్యులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది సభ్యులు పాల్గొని తమ సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు. రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ నిర్వహించిన ఈ వేడుకలో పాల్గొన్న సభ్యులు, రాజ్యాంగం ప్రతిపాదించే సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి ముఖ్య మూల సూత్రాల విలువలను వివరించారు. సమాజంలో రాజ్యాంగ భావాలను విస్తృతంగా వ్యాప్తి చేయడం అత్యవసరమని వారు అభిప్రాయపడ్డారు. నిర్వాహకులు మాట్లాడుతూ, రాజ్యాంగ విలువల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, అలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడంలో శ్రమించిన సంఘ సభ్యులను నిర్వాహకులు అభినందించారు. ఈ వేడుక నిర్వహణలో కీలక పాత్ర పోషించిన రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గోపినగర్ జన చైతన్య ఎస్ సి, ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ భవిష్యత్తులో మరిన్ని సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టే విధంగా కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

### జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి స్థానిక సంస్థల ఎన్నికల కోసం ముఖ్య కార్యకర్తల సమావేశం. తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్ లో మండల అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి నాయకులకు ఉత్సాహం నింపుతూ,గ్రామాలు, మండలాల్లో బీజేపీ విజయానికి అవసరమైన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.అంతేకాకుండా,ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తూ, పార్టీ బలోపేతానికి అందరూ కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగ పరుచుకోవాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిది .:చిలుక విజయ కుమార్:నవంబర్ 27(నేటి శుభోదయ): గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరుగుతున్న పోలింగ్లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు.జిల్లాలో 545 గ్రామ పంచాయతీలు,5022 వార్డు మెంబర్లకు మూడు విడతల్లో పోలింగ్ జరుగుతాయని,ఇట్టి పోలింగ్ కి అవసరమైన ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయని కలెక్టర్ ఆఫీస్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సాయంత్రం విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్ తో కలిసి కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన ఏర్పాట్ల గురించి తెలిపారు.ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.మొదటి విడతలో బోధన్ డివిజన్లోని184 సర్పంచ్,1642 వార్డు మెంబర్లకు పోలింగ్ జరుగుతాయని,రెండవ విడత నిజామాబాద్ డివిజన్లోని196 గ్రామ పంచాయతీలకు,1760 వార్డు మెంబర్లకు పోలింగ్లు జరుగుతాయని,మూడవ విడతలో ఆర్మూర్ డివిజన్లోని 165 గ్రామపంచాయతీలకు, 1620వార్డు మెంబర్లకు పోలింగ్లు జరుగుతాయని తెలిపారు.మూడు డివిజన్లో పోలింగ్ కోసం మొత్తం 5053 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని,ఇప్పటివరకు 5287 బ్యాలెట్ బాక్స్ లు పంపిణీ పూర్తయిందని ,మొదటి విడత ఎన్నికలు పూర్తయిన తర్వాత మిగతా బ్యాలెట్ బాక్సులు,పోలింగ్ సామాగ్రిలను పోలింగ్ కేంద్రాలకు పంపిస్తామని అన్నారు.జిల్లాలో మొత్తం851417 మంది ఓటర్లు ఉన్నారని,అందులో పురుష ఓటర్లు 3,96,778,మహిళా ఓటర్లు 4,54,621 మంది మిగతావారు ఇతర కేటగిరిలో ఉన్నారని తెలిపారు.జిల్లాలో 102 జోన్లను ఏర్పాటు చేస్తూ 11మంది జోనల్ అధికారులను నియమించామని తెలిపారు.

# రెచ్చిపోతున్న మట్టి మాఫియా 'డాన్'

**నువ్వు ఎవడివైతే నాకేంది ?**
**నా వెనుక ఎవరున్నారో తెలుసా ?**
**నేను చిటికేస్తే మొత్తం వ్యవస్థలన్నీ ఇక్కడే ఉంటాయి తెలుసా**
**ఒక్క పోన్ చెస్తే ఆరు నెలలు లోపలే మాలలో ఉన్నవని కూడా చూడను పడేసి తంతా**
**నాకు పర్మిషన్ లేదు ఏం.., తారు....?**
**ఏ డిపార్ట్మెంట్ లోనైనా నేను చెప్పిందే వేదం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర సమీపంలో మట్టి మాఫియా డాన్ రెచ్చిపోయిన సంఘటన చోటు చేసుకున్న కనీసం



చట్టం తనకు చుట్టం అనే రీతిలో కొనసాగుతున్న పట్టించుకోనే నాధుడే కరువైందనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. నువ్వు ఎవడివైతే నాకేంటి అనే సమాధానం వినిపిస్తోంది. నా వెనక ఎవరూ ఉన్నారో తెలుసా అంటూ బెదిరింపులకు పాల్పడటం షరా మామూలే. నేను చిటికేస్తే మొత్తం వ్యవస్థలన్నీ ఇక్కడే ఉంటాయి తెలుసా అంటూ రుబాబు చేయడం కొసమెరుపు. ఒక ఫోన్ చేస్తే ఆరు నెలలు లోపలే ఉంటావు అంటూ బెదిరింపులకు పాల్పడటం జరిగింది. మాలలో ఉన్నావని కూడా చూడను పడేసి తంతా అంటూ నోటికి వచ్చినట్లు బూతులు మాట్లాడుతుంటే ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. నాకు పర్మిషన్ లేదు ఏం ... తారు అంటూ రెచ్చి పోయి మాట్లాడటం తో అక్కడ ఉన్న వారికి నోటి మాట రాని పరిస్థితి నెలకొంది. ఏ డిపార్ట్మెంట్ లోనైనా నేను చెప్పిందే వేదం అంటూ బీరాలు పలికినా ఎవరు అనే పరిస్థితి ఏర్పడింది. ఖమ్మంలో మట్టి వ్యాపారుల మధ్య జరిగిన ఘర్షణలో కొంత మంది నాయకుల పేర్లు ఉటంకిస్తూ ఓ వ్యాపారి మరో వ్యాపారికి వార్నింగ్ ఇచ్చిన సంఘటన ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. వారు పడిన ఘర్షణ



వీడియో ఇప్పుడు ఇంటర్నెట్లో హల్చల్ చేస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో అధికారులు, రాజకీయ నాయకుల పాత్రపై వీడియో ఆధారిత కథనం పై తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. ఇది ఇలా ఉండగా ఇదే మట్టి ని నమ్ముకొని బతుకుతున్న ఓ వ్యక్తి తీవ్రంగా నష్టపోయి ఇప్పుడు తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించ లేని పరిస్థితి ఏర్పడింది. అతని పట్ల అధికార పార్టీ నేతలు ఎవరూ కూడా జాలి చూపకపోవడం శోచనీయం. అతనిని ఎన్నికల సమయంలో అన్ని విధాలా వాడుకొని ఇప్పుడు అతని పట్ల కనికరం చూపకపోవడం తో భవిష్యత్తులో ఏమి జరుగుతుందో అనే అనుమానం కలగమానదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్యక వాదులు కోరుతున్నారు.

# విపత్తుల 'వైపరీత్యం'..

**ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంపై కోలుకోలేని దెబ్బ**
**మూడు దశాబ్దాల్లో రూ. 2.88 కోట్ల కోట్లు నష్టం**
**వందల కోట్ల టన్నుల ఆహారోత్పత్తులు నేలపాలు**
**అత్యధికంగా ప్రభావితమైంది ఆసియాలోనే..**



కరువు, వరదలు, తుపాన్లు, తెగుళ్లు, వాతావరణ మార్పులు వంటి విపత్తులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఒక్క భారత్‌కే కాదు ప్రపంచవ్యాప్తంగా రైతన్నలపాలిట ఇవి శాపంగా మారాయి. గడిచిన 33 ఏళ్లలో అంతర్జాతీయంగా ఈ విపత్తులు రూ.2,88,99,900 కోట్ల మేర వ్యవసాయ నష్టాలను కలిగించాయని అంచనా. అంటే ఏటా రూ.8,75,754 కోట్లు. ఇది ప్రపంచ వ్యవసాయ జీడీపీలో దాదాపు 4 శాతం అన్నమాట. ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) వ్యవసాయం, ఆహార భద్రతపై విపత్తుల ప్రభావం-2025 పేరుతో రూపొందించిన కొత్త నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 1991-2023 మధ్య విపత్తుల కారణంగా జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. ఈ కాలంలో ఊహలకు అందనంతగా 460 కోట్ల టన్నుల తృణధాన్యాలు, 280 కోట్ల టన్నుల పండ్లు, కూరగాయలు, 90 కోట్ల టన్నుల మాంసం, పాల ఉత్పత్తులు తుడిచిపెట్టుకుపోయాయి. ఈ నష్టాలు రోజువారీ తలసరి 320 కిలో కేలరీల తగ్గింపునకు దారితీశాయి. అంటే సగటు శక్తి అవసరాల్లో 13-16 శాతం అన్నమాట. ప్రపంచ నష్టాల్లో ఆసియా అత్యధికంగా 47 శాతం వాటాతో ముందు వరుసలో ఉంది. మొత్తం రూ.1,35,82,953 కోట్ల నష్టం మూటగట్టుకుంది. ఉపాధి, ఆదాయంలో వ్యవసాయం గణనీయమైన వాటాను కలిగి ఉన్న ఆర్థిక వ్యవస్థల్లో ఈ నష్టాలు ఆహార భద్రత, గ్రామీణ స్థిరత్వానికి తీవ్ర పరిణామాలను కలిగిస్తాయి.

### మత్స్య సంపద సైతం..

యూఎస్ఏ 22 శాతం లేదా రూ.63.5 లక్షల కోట్ల నష్టాలతో రెండవ స్థానంలో ఉంది. తరచూ వచ్చే కరువులు, తుపాన్లు, అలాగే తీవ్ర ఉష్ణోగ్రతలు ఇందుకు కారణం. రూ.54 లక్షల కోట్ల నష్టంతో ఆఫ్రికా టాప్-3లో చోటు సంపాదించింది. విపత్తుల కారణంగా వ్యవసాయ జీడీపీలో 7.4 శాతం ఆఫ్రికా కోల్పోతోంది. ఇతర ప్రాంతాలతో పోలిస్తే అతిపెద్ద భారం ఆఫ్రికాకే. ఫిజీ, మాల్దీవులు, జమైకా, క్యూబా వంటి స్మాల్ ఐలాండ్ డెవలపింగ్ స్టేట్స్ (ఎస్ఐడీఎస్) తుపాన్లు, వరదలు, సముద్ర మట్టం పెరుగుదల వంటి విపత్తులకు ప్రపంచంలోనే అత్యంత ప్రభావితమయ్యే దేశాల్లో ఒకటిగా ఉన్నాయి. 1985-2022 మధ్య సముద్ర వేడి గాలులు రూ.58,509 కోట్ల నష్టాలను కలిగించాయి. ఇది ప్రపంచ మత్స్య సంపదలో 15 శాతం ప్రభావితం చేసింది. మత్స్య, ఆక్వాకల్చర్ రంగం 50 కోట్ల మంది ప్రజల జీవనోపాధికి మద్దతు ఇస్తోంది.

### విప్లవాత్మక మార్పులు..

కరువులు, వరదలు మొదలుకుని తెగుళ్లు, వేడి గాలుల వరకు.. ఈ ప్రకృతి విపత్తులు ఆహార ఉత్పత్తి, జీవనోపాధి, పోషకాహారాన్ని దెబ్బతీస్తున్నాయి. విపత్తుల వల్ల తలెత్తే సంక్షోభం నుంచి వ్యవసాయ ఆహార వ్యవస్థలను గట్టెక్కించడానికి మాత్రమే డిజిటల్ ఆవిష్కరణలు పరిమితం కాలేదు. ముందస్తు చర్యలతో డేటా ఆధారిత స్థితిస్థాపకత నిర్మాణానికి మారడంలో సాయపడుతున్నాయి. ప్రమాదాలను పర్యవేక్షించడం, ముందస్తు హెచ్చరికలను అందించడం, రైతులు వేగంగా నిర్ణయం తీసుకోవడంలో డిజిటల్ టెక్నాలజీలు ఇప్పటికే విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయని నివేదిక వివరించింది.

### గేమ్ చేంజర్‌గా..

వ్యవసాయ విపత్తు ప్రమాదాలను తగ్గించే విషయంలో డిజిటల్ వినియోగం గేమ్ చేంజర్‌గా నిలిచిందని ఎఫ్ఏఓ నివేదిక కితాబిచ్చింది. కృత్రిమ మేధస్సు (ఏఐ), రిమోట్ సెన్సింగ్, మొబైల్ కనెక్టివిటీ, డ్రోన్స్, సెన్సార్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాధనాలు ఇప్పుడు రైతులకు కావాల్సిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు వేగంగా అందిస్తున్నాయని తెలిపింది. ఇవి ముందస్తు హెచ్చరిక, సలహా సేవలు, బీమా, ముందస్తు చర్యలను మెరుగుపరుస్తున్నాయని వెల్లడించింది. గ్లోబల్ ఇన్ఫర్మేషన్ అండ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్ (జీఐఈడబ్ల్యూఎస్) వంటి ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు పెట్టుబడి పెట్టిన ప్రతి డాలర్‌కు ఏడు డాలర్ల వరకు రాబడిని ఇవ్వగలవని నివేదిక తెలిపింది.

## తెలంగాణలో పెరుగన్న ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: 2028 నవంబర్ లో తెలంగాణ అసెంబ్లీ, 2029 ఏప్రిల్ లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ ఏర్పాటు సమయంలో ఏర్పాటు చేసిన ఏపీ పునర్విభజన చట్టం-2014 ప్రకారం తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాల నుండి 34 అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. ఇవి 153 నుండి 175 వరకు కూడా పెరిగే వీలుంది. అదే విధంగా తెలంగాణలో ప్రస్తుతం పార్లమెంట్ స్థానాలు 17 ఉండగా మరో 6 స్థానాలు పెరగడంతో వాటి సంఖ్య 23 కు చేరుకుంటుంది. ఇవి 25 వరకు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రోడ్డు మ్యాప్ కూడా సిద్ధం అయింది. వచ్చే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు 33 శాతం మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించవలసి ఉంటుంది. 2026 జనాభాల ప్రకారం దేశవ్యాప్తంగా ఎంపీ సీట్లు తప్పకుండా పెంచవలసి ఉంది. దీనికీతోడు ఏపీ పునర్విభజన చట్టం-2014 ప్రకారం తెలంగాణ అసెంబ్లీ సీట్లు తప్పకుండా పెంచవలసి ఉంది. డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియ పూర్తయితే దేశవ్యాప్తంగా ఎంపీ (లోక్‌సభ), ఎమ్మెల్యే (అసెంబ్లీ) సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రక్రియ 2026 తర్వాత జరిగే మొదటి జనాభా లెక్కల ఆధారంగా చేపట్టాల్సి ఉంది.

## వికారాబాద్ జిల్లాలో కోతుల బెడద, పంటలన్నీ నాశనం



నేటి శుభోదయ వికారాబాద్ 27(నవంబర్): వికారాబాద్ జిల్లాలో కోతులు పట్టడానికి ప్రణాళిక సిద్ధం చేయండి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు లేఖ రాసిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కోతులను పట్టి దట్టమైన పెద్ద అటవీలో వదలడానికి అన్ని విధాలుగా సహకరిస్తా అని హామీ

## వికారాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పనితీరు ఇలా



నేటి శుభోదయ వికారాబాద్ 27(నవంబర్) నీకు ఏ రోగం ఉందో మాకు తెలియదు బయట పోయి పండుకోండి. రోగం ఏదైనా సరే కానీ ఆ మహిళా రోగి ను ఆసుపత్రి లోపలనే ఇలా పండుకోమని చెప్పేశారు పేరుకే పెద్ద ఆసుపత్రి ఇంత పెద్ద ఆసుపత్రిలో ఈ మహిళా రోగి కోసం ఒక బెడ్డు లేదా. వికారాబాద్ కొత్త ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తీరుపై విమర్శలు.

## శ్రీలంకను ముంచెత్తిన భారీ వర్షాలు.. 20మంది మృతి



కొలంబొ : గతవారంరోజుల నుండి కురుస్తున్న భారీవర్షాలతో శ్రీలంక అతాలకుతలమైంది. కొండచరియలు విరిగిపడటంతో పాటు వరదలు ముంచెత్తడంతో సుమారు 20మంది మరణించినట్లు అధికారులు గురువారం ప్రకటించారు. దీంతో మృతుల సంఖ్య 31కి చేరింది. కొలంబోకు తూర్పున 300 కి.మీ దూరంలో ఉన్న మధ్యప్రావిన్స్‌లోని పర్వతప్రాంతాలైన బదుల్లా, నువారా ఎలియాలో 18 మంది మరణించినట్లు ప్రభుత్వ విపత్తు నిర్వహణ కేంద్రం గురువారం తెలిపింది. ఇవే ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటంతో మరో 14మంది గల్లంతైనట్లు వెల్లడించింది. వారాంతంలో కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు, పొలాలు, రహదారులను వరదలు ముంచెత్తాయి. రాళ్లు, బురద మరియు చెట్లు పట్టాలపై పడటంతో రైల్వే వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమైంది. పలు ప్రాంతాల్లో ప్యాసింజర్ రైళ్లను నిలిపివేశామని అధికారులు తెలిపారు. మరికొన్ని ప్రాంతాల్లో రోడ్లను కూడా మూసివేశామని ప్రకటించారు. వర్షాలు, ప్రతికూల వాతావరణంతో సుమారు 4,000 కుటుంబాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు విపత్తు నిర్వహణ కేంద్రం ప్రకటించింది.

# స్కైరూట్ ఏరోస్పేస్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రారంభించి.. విక్రమ్-1 రాకెట్‌ని ఆవిష్కరించిన ప్రధాని మోదీ




హైదరాబాద్ రావిర్యాలలోని స్కైరూట్ ఏరోస్పేస్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలి ప్రైవేటు కమర్షియల్ రాకెట్ విక్రమ్-1ను ఆవిష్కరించారు.

స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ సంస్థ కావడం విశేషం. ఈ సందర్భంగా స్కైరూట్ బృందానికి ప్రధాని అభినందనలు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ అంతరిక్షంలో ఇది మైలురాయిగా పేర్కొన్నారు. భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక అని, భారత అంతరిక్ష రంగం భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయం భారత యువశక్తికి స్ఫూర్తినిస్తుందని.. సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లే స్థితి నుంచి మన ప్రస్థానం ప్రారంభమైందన్నారు. వ్యవసాయం, వాతావరణ అంచనాల్లో మరింత విజ్ఞానం సాధించాలని పిలుపునిచ్చారు. స్పేస్ సెక్టార్‌లో కో ఆపరేటివ్, ఎకో సిస్టమ్‌ను తీసుకువచ్చామని.. జన్‌జీ అనుకున్నది సాధించేలా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. అంతరిక్ష రంగంలో కేంద్రం ఇస్తున్న మద్దతు వల్లే స్టార్టప్‌లు వస్తున్నాయని, ప్రైవేటు రంగంలోనూ అంతరిక్ష సంస్థలు పుట్టుకొస్తున్నాయన్నారు. జన్‌జీ ఇంజినీర్లు, డిజైనర్లు, కోడర్స్, సైంటిస్టులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్లోబల్ శాటిలైట్ వ్యవస్థలో భారత్ లీడర్‌గా మారనుందన్నారు. స్కైరూట్ లాంచింగ్‌తో యువతలో నమ్మకం పెరుగుతుందన్న ఆయన.. భారతీయ స్పేస్ సెక్టార్‌లో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. ప్రపంచంలో చిన్న శాటిలైట్లకు డిమాండ్ పెరిగిందని.. రాబోయే కాలంలో శాటిలైట్ ఎకానమీ భారీగా పెరుగుతుందన్నారు. ప్రపంచంలోని పలు దేశాల్లో మాత్రమే అంతరిక్ష పరిజ్ఞానం ఉందని.. భారత శాటిలైట్లు తక్కువ ఖర్చుతో నమ్మదగినవని చెప్పారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహా పలువురు హాజరయ్యారు. విక్రమ్-1 అనేది ఓ సాంకేతిక అద్భుతం. ఇది ఎర్త్ లో ఆర్బిట్‌కి దాదాపు 300 కిలోల పేలోడ్స్‌ను మోసుకు వెళ్లేలా రూపొందించారు. కార్బన్ ఫైబర్ బాడీతో తీర్చిదిద్దారు. విక్రమ్ సిరీస్‌కు ఇండియన్ స్పేస్ ప్రోగ్రామ్ వ్యవస్థాపకుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ పేరును పెట్టారు. భారత్ అవసరాలకు మాత్రమే కాకుండా విదేశాలకు చెందిన శాటిలైట్లను సైతం నింగిలోకి మోసుకువెళ్లే లక్ష్యంతో ఈ రాకెట్‌ను అభివృద్ధి చేశారు. విక్రమ్-1 రాకెట్‌కు బహుళ శాటిలైట్లను ఒకేసారి కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యం ఉంది. ఏ ప్రయోగ ప్రదేశం నుంచి అయినా 24 గంటల్లో దీన్ని సమీకరించి ప్రయోగించవచ్చని కంపెనీ స్పష్టం చేసింది. విక్రమ్ ప్రపంచ ఉపగ్రహ ప్రయోగ పర్యావరణ వ్యవస్థలో దేశాన్ని భవిష్యత్ అగ్రస్థానంలో నిలుపుతుంది. ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు, ఐఐటీ పూర్వ విద్యార్థులు పవన్ కుమార్ చందన, నాగ భరత్ ఢాకా స్థాపించిన స్కైరూట్ 2022లో భారతదేశపు తొలి ప్రైవేట్ సబ్ ఆర్బిటల్ రాకెట్ ప్రయోగం విక్రమ్-ఎస్‌తో చరిత్ర సృష్టించారు.

# రోదసిలో ఏఐ డాటా సెంటర్లు.. టెక్ దిగ్గజ సంస్థల పోటీ

## భూమిపై ఖర్చులు భారీగా పెరిగిపోవడమే కారణం

న్యూఢిల్లీ : అత్యాధునిక కృత్రిమ మేధ మోడల్స్‌ను భూమిపై నిర్వహించడం మోయలేని భారంగా మారుతుండటంతో గూగుల్, ఎన్‌విడియా, అమెజాన్, స్పేస్‌ఎక్స్ వంటి బిగ్ టెక్ కంపెనీలు అంతరిక్షంవైపు చూస్తున్నాయి. విద్యుత్తు ఖర్చులు ఆకాశాన్ని తాకుతుండటం, అత్యధిక పనితీరును ప్రదర్శించే జీపీయూలు విడుదల చేసే ఉష్ణాన్ని కూలింగ్ సిస్టమ్స్ తట్టుకోలేకపోతుండటం వల్ల ఏఐ కంప్యూట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కక్ష్యలోకి తరలిస్తే బాగుంటుందని ఈ కంపెనీలు భావిస్తున్నాయి. ఏఐ డాటా సెంటర్లకు విపరీతమైన విద్యుత్తు అవసరమవుతుంది. ఉపగ్రహాలు సౌరశక్తిపై పని చేస్తాయి. ఫలితంగా నిర్వహణ వ్యయాలు పెద్ద ఎత్తున తగ్గుతాయి. ఏఐ సర్వర్లు అత్యధిక స్థాయిలో ఉష్ణాన్ని విడుదల చేస్తాయి. ప్రస్తుతం ఉపయోగిస్తున్న కూలింగ్ సిస్టమ్స్ చాలా ఖరీదైనవి, వనరులపై పెను భారం మోపేవి. అదే అంతరిక్షంలో అయితే, శూన్యం, నిరంతర రేడియోధార్మిక వాతావరణం వల్ల ఉష్ణం చల్లబడే ప్రక్రియ కోసం సంప్రదాయ మౌలిక సదుపాయాలు అక్కర్లేదు. ఇవన్నీ కలిసి కక్ష్యవైపు చూసేలా టెక్ కంపెనీలను ప్రోత్సహిస్తున్నాయి.

### ప్రాజెక్ట్ సన్‌కేచర్

సౌరశక్తి ఆధారిత ఉపగ్రహాల సమాహారాన్ని ఏర్పాటు చేయడంపై గూగుల్ దృష్టి పెట్టింది. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ, భూమిపైగల పవర్ గ్రిడ్స్ లేదా కూలింగ్ సిస్టమ్స్‌పై ఆధారపడకుండా కార్యకలాపాలను నిర్వహించడానికి



ప్రాజెక్ట్ సన్‌కేచర్ ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతానికి ఇది ఆలోచనల దశలో ఉందన్నారు.

### ఎన్‌విడియా, స్టార్‌క్లౌడ్

ఎన్‌విడియాలో భాగమైన స్టార్టప్ కంపెనీ స్టార్‌క్లౌడ్ పూర్తిగా సౌరశక్తితో పని చేసే ఉపగ్రహాన్ని నిర్మిస్తున్నది. భూమిపై వనరుల పరిమితులను అధిగమిస్తూ, విస్తృతంగా ప్రాసెసింగ్ చేయగలిగే ఆర్బిటాల్ ఏఐ సూపర్‌కంప్యూటర్‌ను సృష్టించాలన్నదే స్పష్టమైన లక్ష్యం. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మాటల్లో చెప్పాలంటే, రానున్న ఒకటి లేదా రెండు దశాబ్దాల్లో స్పేస్ బేస్డ్ ఏఐ కంప్యూట్ క్లస్టర్లు సాధారణ విషయంగా మారుతాయి. స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ, స్టార్‌లింక్ వీ3 శాటిలైట్స్‌ను ఆర్బిటాల్ ఏఐ కంప్యూట్ యూనిట్స్‌గా స్పేస్‌ఎక్స్ మార్చవచ్చునని చెప్పారు.

# ఏఐ వెలిగించిన కిరణం!




## దారి తప్పిన చిన్నారి.. 17 ఏళ్ల తర్వాత ఇంటికి..

అనగనగా ఓ చిన్నారి.. ఐస్‌క్రీమ్ కొనుక్కోవడానికి ఇంటి గడప దాటింది. అంతే.. తప్పిపోయింది. ఇంటి చిరునామా మరిచిపోయింది. దశాబ్దంన్నరకు పైగా సాగిన ఆ కన్నీటి కథకు, ఆధునిక సాంకేతికత అనూహ్యమైన ముగింపు పలికింది. దశాబ్దం క్రితం నమోదైన ఓ 'మిస్సింగ్ గర్ల్' ఫిర్యాదు, అత్యాధునిక ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికత... వెరసి ఓ పాకిస్తానీ యువతిని 17 ఏళ్ల తర్వాత తన కుటుంబంతో తిరిగి కలిపాయి. 2008లో ఇస్లామాబాద్‌లో తప్పిపోయిన కిరణ్ అనే బాలిక.. ఇప్పుడు 27 ఏళ్ల యువతిగా ఎదిగి కన్నవారి ఒడికి చేరుకుంది. 'నేను ఏడుస్తూ ఒంటరిగా ఉన్నాను. అప్పు డు ఎవరో ఒక దయామయి నన్ను ఇస్లామాబాద్‌లోని ఎధీ సెంటర్‌కు తీసుకెళ్లినట్టు గుర్తు. అప్పట్లో నాకు ఏమీ గుర్తు లేదు'.. అని కిరణ్ గుర్తు చేసుకుంది. కొద్ది రోజుల్లోనే, మానవతామూర్తి దివంగత అబ్దుల్ సత్తార్ ఎధీ భార్య బిల్కిస్ ఎధీ.. కిరణ్‌ను కరాచీకి తీసుకెళ్లారు. అప్పటి నుండి, ఎధీ ఆశ్రయంలో.. బిల్కిస్ సంరక్షణలో కిరణ్ పెరిగింది. కిరణ్ తల్లిదండ్రుల ఆచూకీ కోసం ఇస్లామాబాద్‌కు పలుమార్లు వెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని ఎధీ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

### పట్టు వదలని 'ఎధీ' ప్రయత్నం

ఎధీ ఫౌండేషన్ ప్రస్తుత చైర్‌పర్సన్ ఫైసల్ ఎధీ భార్య సభా ఫైసల్ ఎధీ మాట్లాడుతూ.. కిరణ్ తల్లిదండ్రులను గుర్తించడానికి ఇస్లామాబాద్‌కు ఎన్నిసార్లు వెళ్లినా ఫలితం దక్కలేదన్నారు. ఆశలు సన్నగిల్లిన సమయంలో, ఫౌండేషన్ ఈ ఏడాది మొదట్లో పంజాబ్‌లో 'సేఫ్ సిటీ ప్రాజెక్ట్'లో పనిచేస్తున్న సైబర్ సెక్యూరిటీ నిపుణుడు నబీల్ అహ్మద్‌ను సంప్రదించింది. 'మేము అతనికి కిరణ్ ప్రస్తుత ఫొటోలు, ఆమె బాల్యం గురించి తెలిసిన స్వల్ప సమాచారాన్ని అందజేశాం'.. అని సభా వివరించారు. కేసును సవాలుగా తీసుకున్న నబీల్, ఇస్లామాబాద్ పోలీస్ స్టేషన్‌లో దశాబ్దం క్రితం నమోదైన 'మిస్సింగ్ గర్ల్' రిపోర్ట్‌ను గుర్తించారు. ఆ రిపోర్ట్‌లోని పాత ఫొటోలు, కిరణ్ ప్రస్తుత ఫొటోలను, అత్యాధునిక ఏఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్, ట్రాకింగ్ సాఫ్ట్‌వేర్ల సహాయంతో విశ్లేషించారు. పాత రూపానికి, ప్రస్తుత రూపానికి పోలికలను ఏఐ అత్యంత కచ్చితత్వంతో అందించడంతో, కిరణ్ కుటుంబాన్ని గుర్తించడం సాధ్యమైంది.

### నా కూతుర్ని చూస్తాననుకోలేదు

టైలర్‌గా పనిచేసే అబ్దుల్ మజీద్, తానే కిరణ్ తండ్రినని ధ్రువీకరిస్తూ కరాచీకి చేరుకున్నారు. 'కిరణ్ ఫొటోలను పత్రికల్లో వేయించినా ప్రయోజనం లేకుండా పోయింది. నా కూతురిని చూస్తానని ఆశ వదులుకున్నాను'.. అని మజీద్ భావోద్వేగానికి లోనయ్యారు. సేఫ్ సిటీ ప్రాజెక్ట్ అధికారులు తనను సంప్రదించినప్పుడు ఆ ఆనందాన్ని వర్ణించలేనని తెలిపారు. 'ఇక్కడి నా కుటుంబ సభ్యులను (ఎధీ ఆశ్రయం) వదిలి వెళ్లడం బాధగా ఉన్నా, బిల్కిస్ ఆపాకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని'.. అని కిరణ్ సంతోషంగా వీడ్కోలు పలికింది. ఏఐ సాంకేతికత సాయంతో ఎధీ ఆశ్రయం నుండి.. తన కుటుంబానికి చేరిన అయిదో యువతి కిరణ్ కావడం విశేషం. కాలం చెరిపేసిన గతాన్ని, ఏఐ సాంకేతికత చెక్కు చెదరకుండా తిరిగి లిఖించింది... ఇది సైన్స్, సెంటిమెంట్ మేళవించిన అద్భుతం.

# గంభీర్‌పై వేటు తప్పదా?.. బీసీసీఐ నిర్ణయం ఇదే!

సొంతగడ్డపై టెస్టుల్లో టీమిండియాకు మరోసారి ఘోర పరాభవం ఎదురైంది. గతేడాది న్యూజిలాండ్ చేతిలో 3-0తో వైట్‌వాష్ అయిన భారత జట్టు.. తాజాగా సౌతాఫ్రికా చేతిలో 2-0తో క్లీన్‌స్వీప్ అయింది. ముఖ్యంగా గువాహటి వేదికగా రెండో టెస్టులో కనీవినీ ఎరుగని రీతిలో 408 పరుగుల భారీ తేడాతో పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో హెడ్‌కోచ్ గౌతం గంభీర్ పై విమర్శల వర్షం కురుస్తోంది. టెస్టు క్రికెట్ కోచ్‌గా అతడు పనికిరాడని.. వెంటనే పదవి నుంచి తొలగించాలంటూ సోషల్ మీడియా వేదికగా డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు.

### కోచ్‌గా ఎలాంటి అనుభవం లేకపోయినా..

టీ20 ప్రపంచకప్-2024 టోర్నమెంట్లో భారత్ చాంపియన్‌గా నిలిచిన తర్వాత రాహుల్ ద్రవిడ్ హెడ్‌కోచ్‌గా తప్పుకోగా.. గంభీర్ అతడి స్థానాన్ని భర్తీ చేశాడు. అంతకుముందు కోచ్‌గా గంభీర్‌కు ఎలాంటి అనుభవం లేకపోయినా భారత క్రికెట్ నియంత్రణ మండలి అతడిపై నమ్మకం ఉంచి గురుతర బాధ్యతను అప్పగించింది. అయితే, గౌతీ వచ్చిన తర్వాత టీమిండియా పరిమిత ఓవర్ల క్రికెట్లో మెరుగ్గానే రాణిస్తోంది. ఆదిలో శ్రీలంక పర్యటనలో దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత తొలిసారి వన్డే సిరీస్‌ను కోల్పోయింది భారత్. ఆ తర్వాతి ద్వైపాక్షిక సిరీస్‌లలో అదరగొట్టిన టీమిండియా.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025, ఆసియా టీ20 కప్-2025 టోర్నమెంట్లలో చాంపియన్‌గా నిలిచి సత్తా చాటింది.



### ద్రవిడ్‌కే ఆ క్రెడిట్

డాని ఛాంపియన్స్ ట్రోఫీలో దక్కిన విజయాన్ని గంభీర్ ఖాతాలో వేసేందుకు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అంగీకరించలేదు. ద్రవిడ్ భాయ్ తయారు చేసిన జట్టుతోనే ఇది సాధ్యమైందంటూ చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు టైటిల్‌కు అందించిన హిట్‌మ్యాన్ వ్యాఖ్యానించాడు.

### పొమ్మనలేక పొగబెట్టి.. ప్రయోగాలతో కొంపముంచి..

ఇదిలా ఉంటే.. టెస్టుల నుంచి దిగ్గజ బ్యాటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ.. అంతకుముందే స్పిన్ లెజెండ్ రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోవడానికి కారణం గంభీర్ అనే ఆరోపణలు ఉన్నాయి. పొమ్మనలేక పొగబెట్టినట్లుగా సీనియర్లను వెళ్లగొట్టాడని.. రోహిత్ నుంచి టెస్టు, వన్డే కెప్టెన్సీ శుబ్‌మన్ గిల్‌కు దక్కడంలో గంభీర్ కీలకమనే విమర్శలు వచ్చాయి. ఇవన్నీ పక్కనపెడితే.. గంభీర్ మార్గదర్శనంలోనే గతేడాది న్యూజిలాండ్ చేతిలో టీమిండియాకు టెస్టుల్లో పరాభవం ఎదురుకావడం.. తాజాగా సౌతాఫ్రికా చేతిలోనూ చిత్తుగా ఓడటం అతడి రాజీనామా డిమాండ్లకు ప్రధాన కారణం అయ్యాయి. ముఖ్యంగా టెస్టుల్లో కీలకమైన మూడు, నాలుగు స్థానాల్లో తరచూ మార్పులు, ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యం ఇస్తూ.. స్పెషలిస్టులను పక్కనపెట్టడం, బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రయోగాలు కొంపముంచాయని మాజీ క్రికెటర్లు సైతం అభిప్రాయపడ్డారు.

### సంధి కాలం

ఈ నేపథ్యంలో గంభీర్ తన భవితవ్యంపై స్పందిస్తూ.. "టెస్టు జట్టుకు కోచ్‌గా నేను సరైనవాడినా కాదా అనేది చెప్పడం తన చేతుల్లో లేదు. దీనిపై బీసీసీఐ నిర్ణయం తీసుకుంటుంది నేను గతంలోనే చెప్పినట్లు భారత జట్టు ముఖ్యం తప్ప వ్యక్తులు కాదు. చాలా మంది న్యూజిలాండ్ చేతిలో ఓటమి గురించి కూడా మాట్లాడుతున్నారు. కానీ ఇదే యువ జట్టుతోనే నేను ఇంగ్లండ్‌లో టెస్టు సిరీస్‌లో మంచి ఫలితాలు రాబట్టిన విషయం మరచిపోవద్దు. నా కోచింగ్‌లోనే జట్టు చాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ కూడా గెలిచింది. కివీస్‌తో సిరీస్‌తో దీనిని పోల్చవద్దు. ప్రస్తుతం జట్టులో అనుభవం తక్కువగా ఉంది. ఓటమికి సాకులు చెప్పే అలవాటు నాకు ఎప్పుడూ లేదు. నిజానికి 'సంధి కాలం' అనే మాటను నేను వాడను కానీ మా పరిస్థితి ఇప్పుడు సరిగ్గా అలాగే ఉంది. ఈ టెస్టులో ఒకదశలో మెరుగైన స్థితిలో ఉన్న జట్టు ఒక 30 నిమిషాల స్పెల్‌లో కుప్పకూలింది. మన ఆటగాళ్లు ఇంకా నేర్చుకుంటున్నారు. వారికి తగినంత సమయం ఇవ్వాలి" అని గంభీర్ విజ్ఞప్తి చేశాడు.

### బీసీసీఐ నిర్ణయం ఇదే!

ఈ నేపథ్యంలో బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా? అనే ఆసక్తి భారత క్రికెట్ వర్గాల్లో నెలకొంది. ఈ విషయం గురించి బీసీసీఐ వర్గాలు తాజాగా ఎన్‌డీటీవీతో మాట్లాడుతూ.. "ఇప్పట్లో గంభీర్ స్థానాన్ని వేరే వాళ్లతో భర్తీ చేయాలనే ఆలోచన మాకు లేదు. అతడు జట్టును పునర్నిర్మిస్తున్నాడు. 2027 వరల్డ్‌కప్ వరకు అతడి కాంటాక్టు ఉంది. సౌతాఫ్రికాతో సిరీస్‌లు ముగిసిన తర్వాత జట్టు యాజమాన్యం, సెలక్టర్లతో గంభీర్ సమావేశం అవుతాడు. సంధి దశలో టెస్టు జట్టు ప్రదర్శన గురించి అతడి అభిప్రాయం ఏమిటన్నది చెబుతాడు. లోపాలు ఎలా అధిగమించాలో తన ప్రణాళికలు వివరిస్తాడు" అని పేర్కొన్నాయి. దీనిని బట్టి ఇప్పట్లో గంభీర్‌ను హెడ్‌కోచ్‌గా తప్పించేందుకు బీసీసీఐ సుముఖంగా లేదని స్పష్టమవుతోంది.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620